10475 / 16-189

శ్రీరస్తు.

కృష్ణరాయవిజయము

కుమారధూర్జటి ప్రణీతము.

3rd
P.S.R. Appa Rao



P. S. R. APPA RAO. M.A.
No.....
HOME LIBRARY.

చెన్నపురి:

వావిళ్ల [illegible]మిశాస్త్రులు అండ్ సన్స్ వారిచేఁ

[illegible]కీతము.

1925

All Rights Reserved.
Rs 2-00

2

తెలుగు విశ్వవిద్యాలయ
గ్రంథాలయం
నామోదు సంఖ్య...
తేది....

DIGIT

Printed at
the 'Vavilla' Press,
Madras.—1929.

CHECKED-93

విజ్ఞాపనము.

89

విషయాభిరతిమై లోకవృత్తములం దగిలి కడ లేని
ఋడుములఁ గాసిలి చిత్తవినోదనార్థ మెన్నఁడే నెదియే నొక
సంగ్రథనముం గొని యందలిరసామృతముం గ్రోల నుంకించు
తఱి నెట్టినాగరకులకైనను "ఈలోకాకాధనచణుఁ డెవఁడు?
ప్రకృతిపేశలమైన యీప్రకృతితత్త్వజ్ఞుని నిబంధమునం గల
యంద మేమి?" అని సృష్టిని స్రష్టనుంగూర్చి కొంత విచికిత్స
వొడముడు సాజమ. కావునన్నే యవ్వారినిర్వృతికై "ఇటఁ
బుట్టతేనె. అటఁ బులిజున్ను. ఇందుఁ జూఱుపప్పు. అందు సంకు
మదము. ఇవి పచ్చిపోఁకలు. అవి పసపుటాకులు—" అనుజాడ
నందందుఁ గలవిశేషముల నందముగా నోపినకొలందిఁ జూపి
వెలిఁబుచ్చుట కావ్యవనేచరుఁ డగుప్రతిప్రకటనకర్తకును ముఖ్య
ధర్మమగుట నిప్పట్టున మనకును గాలవిలంబము కాకుండఁ
ప్రరోచనకై రెండొకమాటలఁ జెల్లించుట పాడియకదా! అగుఁ
గాక! ముందు మనము చవిచూడనున్న శ్రౌద్రపటలమున
ర్చిన దెవరు? 'కుమారదూర్జటి' వేంకటరాయామాత్యుఁ
యీతని రెండవనామము. ఇతఁడు పాకనాటి యార్వేల
యోగుల వంశమువాఁడు. కాళియామాత్యనికొడుకు.
ధ్రభోజునియాస్థాని నలంకరించిన 'ధూర్జటి' కవిరా (ఆంధ్ర
ట్టయప్రపంచపాలనలోఁ గృష్ణరాయనికిఁ దోడుసూపినదిగ్గజ
గోనొక్కఁడగుధూర్జటి నెఱుంగనివారుం గలరా!) జీతని

పెదతాతయఁట. వీరిది భరద్వాజగోత్రము.ఆపస్తంబసూత్రము. జ్ఞానప్రసూనాంబికాకరుణాపాత్రము. ఇతఁడీగ్రంథము నాకు వీటిరా జగుచినవేంకటాద్రియభ్యర్థనముమై నొనర్చెను. ఇందు గృష్ణరాయభూపతి దిగ్విజయము మొదలుగా యావచ్చరిత్రము వర్ణితమై యాతనికీర్తికిఁ బ్రఖ్యాపకమగుటఁ గృష్ణరాయవిజయ ము నాఁ బరఁగె. ఇక్కవికి ముందటివారును దరువాతివారును బండితకవులగుటంజేసి యాతనియొడలిధాతువులుసై తముసహా జకవితాపవిత్రితము లగుటచే నీతనికవితయం దెచ్చటను గొఱం త దోఁప దని సహృదయులు విశ్వసించుచున్నారు. ఇక్కా వ్యము శైలిలో నాతికఠినమై కావలసినరుచు లన్నియుఁ గలిగి సొబగుమీఱుచున్నది. సావిత్రిచరిత్రము,ఇందుమతీపరిణయము మున్నగునవి యాతనియితరకృతులు. కార్యాంతరవ్యగ్రుఁడ నైననేను తక్కుఁంగలచరిత్రాంశములు లోఁతులు పాఁతులుం ద్రవ్వి విమర్శించుభారము చదువరులకే వదలితిని. ఈగ్రంథ మునఁ గమ్మవారు కృష్ణరాయసార్వభౌమునిదండయాత్రలలోఁ దోడ్పడిన ట్లున్నందునఁ జూలకాలముక్రిందటనే మనకమ్మవార ప్రఖ్యాతబలపౌరుషులని తేలుచున్నది. ఇందలి

"మాకరుణకుఁ బాత్రుండవు
ప్రాకటగతిఁ బద్యకావ్యఫణితిం జెపుమా,
శ్రీకృష్ణరాయచరితము
నీకవితాప్రౌఢి సుకవినికరము మెచ్చన్."

అనుదానింబట్టి చూడఁగా వశ్యవాక్కులైన మనపండితప్ర కాండులకును బ్రౌఢకవులకును నచ్చకపోయినఁబోయెఁగాక ! టికే తెనుఁగునఁ గొంతకొంత గద్యకావ్యరచనానైపుణి

వెలసి వెల్లువ లగుచుండె నని గ్రహింపఁబడుచున్నది. ఇంకను నిట్టివి బెక్కువిశేషములు గలయీయు త్తమగ్రంథమును జక్కనిపరిశ్రమచేఁ దగినంతవ్రాఁతప్రతులతోడుపాటున దిద్ది చక్కఁ జేసితిని. ఇందలిప్రమాదపతితముల ననుగ్రహముమ్మిఁ దెలిసి మైముద్రణమునఁ దిద్దుకొనఁజేసి కరుణింత్రుగా కని విద్వాదవతం సులకుఁ గేల్మోడ్చి యింత విరమించెదను.

విబుధవిధేయుఁడు,

పంచాగ్నుల. దక్షిణామూర్తిశాస్త్రి.

BLANK PAGE

శ్రీరస్తు.

కృష్ణరాయ విజయము.

పీఠిక.

శా. శ్రీసీతాసతితోడఁ గూడి భువనశ్రేమంకరప్రక్రియో
ల్లాసం బొప్పఁగ లోకకంటకుల నెల్లం ద్రుంచి సత్కీర్తుల
భాసిల్లుఁ రఘువీరుఁ డెంతయును సంపత్ప్రౌఢిరక్షించు వీ
డాసద్వైఖరి నారివీటి చినరాజశ్రీమహారాయనిన్. 1

సీ. జగదధిష్ఠానభాస్వజ్జ్యోతి యగువాఁడు
బ్రహ్మాదు లదరుదురాయివాఁడు
చలిగట్టుపట్టినిఁ దళుకుమేనఁ గలాఁడు
చిఱునవ్వువెన్నెలల్ జిలుకువాఁడు
వాఁడు వీఁడనక యెవ్వానినైనఁ బ్రోచువాఁ
డఖిలదైవతగురుం డైనవాఁడు
లీలమై శూలంబుఁ గేలఁ బూనినవాఁడు
నలమేనిదొరతూఁపు గలుగువాఁడు

తే. కలితపంపాతటంబున నిలుచువాఁడు
శ్రీవిరూపాక్షశివుఁడు రక్షించు నెపుడు
నఖిలసద్గుణమణిపేటి నారివీటి
చిన్న వేంకటరాయనిఁ జెలువుమీఱ. 2

క. అంబొనందనుఁడు మహా
లంబోదరుఁ డఖిలదివిజలక్షితనిజపా
దాంబుజుఁడు విఘ్నహారి ద
యాంబుధి మత్కృతిసహాయుఁడై ననుఁ బ్రోచుఁ. 3

క. వీణాధర బింబోపమ
శోణాధర మధుపనికరసురుచిరవిలస
ద్వేణీభర పద్మోద్భవు
రాణి లసద్వాణి నన్ను రక్షించు దయఁ. 4

క. మద్వాంఛ్యల కెల్లప్పుడు
సద్విద్యామహిమ యొసఁగి సత్కృపతోడఁ
హృద్వనజములం దగుసం
పద్వైభవుఁ గాళహస్తిపతి నుతియింతుఁ. 5

తే. అమ్మ జ్ఞానమ్మ శ్రీకాళహస్తివిభుని
కొమ్మ వేలుపురారాలకులుకుబొమ్మ
సమ్మదమ్మున నిపుడు నానెమ్మనమున
నెలకొని నితాంతసాహిత్యనియతి యొసఁగు. 6

సీ. ఏస్వామికారుణ్య మెనసినంతనె పటా
పంచ లై మాయాప్రపంచ మణఁగు
నేస్వామి యుపదేశమిచ్చినంతనె జీవ
పరమాత్మలకు నైక్యభావ మందు
నేస్వామి శ్రుతివాక్య మెదిరినంతనె భేద
వాదిమతంబులు వట్టి వౌను
ఏస్వామిసామ్రాజ్య మిచ్చినంతనె పున
ర్జన్మంబు లేక మోక్షంబు గల్గు

తే. మోదవిస్ఫూర్తి దక్షిణామూర్తి శివుఁడు
తానె యై యవతరించి నఁ ధన్యుఁ జేసె
నట్టివేదాంతమహితవిద్యాధురంధ
రుండు కాశీపతిస్వామి బ్రోచు నన్ను. 7

తే. మూఁడుమాటల ధర్మంబు మొదలఁ దెలిపి
వెలుఁగునవ్వుల వెలిఁగెడువెలుగుఁ జేర్చి
యద్భుతానంద మొసరించునట్టిబ్రహ్మ
కాచి మన్నన ననుఁ బ్రోచుఁ గరుణతోడ. 8

తే. పుట్టఁ బుట్టినవాఁ డౌటఁ బుట్టతేనె
లుట్టిపడునట్టిజిగిమాట లొలుకుమోము
రాముచరితంబు వర్ణించి రహిఁ జెలంగు
మొదటికవిరాజు నెంతు సమ్మోద మలర. 9

ఆ. ధరణి వ్యాసుఁ గాళిదాసు మయూరుని
మాఘు బిల్హణుని సమంచితగతి
నుతులు సేతు నెపుడు నతులితసంస్కృత
పటుకవిత్వగరిమ పట్టువడఁగ. 10

సీ. వాక్కాసనుం డనువాని నిక్కంబుగా
నలబ్రహ్మదేవుఁడే యని నుతింతుఁ
గుండలీంద్రసమాఖ్యఁ గొమరొందుకవిచంద్రు
ననువొంద శేషాహి యని తలంతు
శ్రీనాథవిఖ్యాతిఁ జెన్నొందుబుధవర్యుఁ
బురుషోత్తముఁ డటంచు బుజ్జగింతు
భూగ్జటిప్రార్థిచే నూర్జితుం డగువాని
సాహ్వాచ్ఛివుం డని సంస్మరింతు

తే. నవని మతియును వెలసినయాంధ్రకవుల
నాధునికకావ్యకవుల యశోధనికుల
సారసాహిత్యసౌహిత్యసరణి వెలయ
వర్ణన లొనర్తు రమణీయవాక్యములను. 11

చ. అపరిమితప్రభావుఁ డగునట్టిమహాకవిరాజు నెంచకే
నృపసభ యన్నరోవరము నెంచి యొకానొకచో వసింపుచుం
గృపణతతో బకాధముఁ డొగిక ద్విజరాజు హసించురీతి నే
రపువగఁబల్కఁదుష్కవులఁ బ్రస్తుతి జేతు రెసత్కవీశ్వరుల్.

క. అని గురుదేవస్తోత్రం
బును కవినుతి కుకవినిందఁ బొలు పమరంగా
నొనరిచి ప్రబంధ మొక్కటి
యనువందఁగ రచనఁ జేతు ననితలఁచునెడన. 13

సీ. నీలంపునికరంపునెఱనింపు గలవాఁడు
డంబైనమణికిరీటంబువాఁడు
తోర మాకస్తూరిగీఱునామమువాఁడు
మకరకుండలకాంతి మలయువాఁడు
కఱిమబ్బుజిగి నొప్పు మేఱుఁగు మేన్గిగివాఁడు
మొలకనవ్వులఁ గుల్కుమోమువాఁడు
జంకైదుతలలరాక్షసునిఁ గూల్చినవాఁడు
వానితమ్మునిఁ బ్రోచువలనువాఁడు
తే. తళుకుబంగారుసరిగంచువలువవాఁడు
తరళపంకేజరుచిరనేత్రములవాఁడు
రామచంద్రుండు కారుణ్యరసము వెలయు
నపుడు నాకలలోనఁ బ్రత్యక్షమగుచు. 14

క. వత్సా నిను రక్షింపఁగ
వాత్సల్యం బొదవె నౌ భవస్మధురిమరం
గత్సారవచనకృతినం
దత్సరణిక మాకు నంకితము సేయఁదగున్. 15

తే. నేను శ్రీరామచంద్రుండ నిఖిలలోక
కర్త నగువాఁడ నీదుభాగ్యంబుకతన
నిపుడు ప్రత్యక్ష మైతి సందియమువలదు
వేగఁ గృతిసేయు మొకకథ వింత దనర. 16

తే. అనుచు నంతర్హితుం డయ్యె నమ్మహాత్ముఁ
డపుడు నే మేలుకొని మది హర్ష మలర
నెంత ధన్యుండ నని యెంచి యెద్దియేని
తగుప్రబంధము సేయంగఁ దలఁచి యుంటి. 17

తే. అంత నొకనాఁడు పొడఁగంటి నలరువిలుతు
వంటిచక్కఁదనంబున వలను మీఱి
సకలకవిరాజరక్షణోత్సుకత వెలయు
నట్టియార్యాటిచినవేంకటావనీంద్రు. 18

తే. అమ్మహారాజుదర్శనం బైనయంత
భోజుసముఖంబు గలిగినతేజ మలర
మఱియు మఱియును నుప్పొంగుమధురరచన
బొడమి సంస్తుతిఁ జేసితి భూరిమహిమ. 19

వ. వెండియు నఖండ ఖండపరశు కుండలిపరిబృ ఢాఖండల
మహోద్దండవేదండ డిండీరపుండరీకపటీర హీర హారతార
తారకాచల నార దాపార పారద శారదా శారదశరదశర
రాజహంస విరాజమానకీర్తిచంద్రికా ధవళిత బ్రహ్మాండభాం

డుండును, భాండాగార భరిత నిబిడ ద్రవిణ మణిగణ గణ
నీయ వైభ వాధరీకృత వైశ్రవణుండును, శ్రవణభూషాయ
మాణ సుధా ముధాకరణ నిపుణ నిఖిల పురాణేతిహాస
కథా ప్రసంగుండును,సంగరాంగణజయరమాంగనాసమాలిం
గిత నిజభుజాగ్ర జాగ్రత్ఖడ్గధారా విఖండిత విమతమండలీ
గళగళద్రక్తధారాప్రవా హాభినవ శోణభద్రా ప్రహర్షిత
రత్నాకరుండును, కాగవింద బందురాంబురుహా రేఖా
ద్యనేకశుభలక్షణ భ్రాజమానుండును, మానవతీమనోహా
రాకార రేఖావధీరితనవనలకూబర జయంత వసంత యామినీ
కాంతుండును, కాంతస్వకీయ బాహాప్రతాప ప్రభా విఘా
లిత రసాలసాల కిసలయ కింశుక ప్రసవ కాంచన కల్హార కుర
వింద కందళ దళ త్కనకకేతకీప్రసూనుండును, సూనృత
వచోవినిర్జితహరిశ్చంద్రుండును,చంద్రనగధీరుండును,ధీరజన
హృదయరంజక విహారుండును, హారకేయూరమకుటహా స్త
కటక ప్రముఖ నిఖిల భూషణాలంకారుండును, కారుణ్య
రస పూరితాంతరంగుండును, తరంగవత్యభీకగంభీరుండును
భీరుజన సంరక్షణాంచత్కటాక్ష వీక్షణుండును, క్షణక్షణ
విచక్షణ క్షణతాభిరక్షితక్షితిసుర వారాశీర్వాద వర్ధిత
సప్తార్ణవమధ్య సామ్రాజ్యసంపన్నుండును, పన్నగాధీశ మే
ధాధురంధరుండును, ధరాధినాథ సభాంతర నిరంతర స్తవనీ
య సరస సంగీత సాహితీభోజుండును, భోజోద్భవారమణ
సన్నిభధరాపాలన ప్రవీణుండును, వీణాధరార్వా మాధుర్య
ధుర్యవాగ్ధోరణీ సమన్విత కవితాలతా ఫునస్సముత్పాదనా
మోదవన్మహాకవీంద్రజాలాలవాలసంపూరితకనకవర్షుండును,

వర్షాశనప్రభృతి వివిధజీవనోపాయ ప్రదాన సమూహాయ
మాన శ్రీరంగ కాంచికా శేషాచలాదిపుణ్యస్థలస్థితా శేషవిప్ర
జనకృతస్తోత్రుండును, సదాత్రేయగోత్ర పవిత్రుండును, విచిత్ర
శుభచరిత్రుండును, విరోధివధూధినీ హృదయస్ఫుటభేదనకర
పరమశివకరసరసిరుహ ముహుర్ముహుస్తాడిత డమరుధ్వమధ్వ
మారవ చమత్కారధిక్కారి భేరీవిరావ నిర్ధళిత దశదిశాం
తరుండును, శాంతరంజిత గుణగణోత్తరుండును, కర్ణాట
కాశ్మీర కాంభోజ గాంధార సింధు సౌవీర మగధ ద్రవిడ
కేరల కళింగ వం గాంగ బంగాళ పాంచాలాది దేశాధినాథ
దత్త బహువిధోపదాసమూహబ్ధగంధసింధురసైంధవబంధురతదీ
యసౌవర్ణమణిమయకోటీరకోటీరమాసాతత్యసమలంకృత నిజ
గృహాంగణాభిరాముండును, సోమార్ణవశీంద్ర బలిదధీచిమరు
న్నైచికీవిరోచన కుమార మందార తిరస్కరణ నిపుణ
వితరణ గుణా భరణుండును, షడ్రసోపేతనిరతాన్నదాన
ధురీణుండును, వివిధకళారసాభిజ్ఞుండును, మూరురాయర
గండప్రచండబిరుదాంకుండును, ధరణీ వరాహాంకుండును,
చాళుక్యనారాయణుండును, ఖడ్గనారాయణుండును, లోభి
వేశ్యాభుజంగుండును, చంద్రవంశ పయఃపారావార సంపూర్ణ
చంద్రుండును, రామపృథ్వీరమణ సాధ్వీమణి నాంచారమాంబా
గర్భ శుక్తిముక్తాఫలంబును, నగుచిన్న వేంకటరాయ రాజదే
వేంద్రుండు నిండువేడుకలు మెండుకొనఁ బండువెన్నెలలవన్నెల
చిన్నెలఁజెన్నలరుక్రొన్నెలరాలతిన్నెల నిగనిగల వగలుమీఱు
మగరాలగోడలనీడలందురంగలించు క్రీడాపులినంపుఁగొణంగెల
జెలంగురంగుల మెలంగువెలుంగులు గలదట్టంపుచుట్టుబవంతి

వింతజిగిదంతపు రేకుసంతనలచే నలరు వంతుమీఱు గుజరాతి కెంపుసొంపు రాణించుబారిదూలంపుకంబంపుగుంపుల నింపల రుతళుకుటద్దంపు నిద్దంపుచెక్కడపు మిక్కుటపుదారబందపు చందపు కుందనపుతలుపు మెలపుఱం బొలుపు లగువాకిళులఁ గట్టిన కట్టాణిమెట్టికలతొట్టికట్టుల ముంగిళ్ళ నెసంగుమెచ్చు గలబంగాళి నిచ్చలపుహెచ్చువిలువ పచ్చలపసడాలుసొగసుల నెసంగు కపురంపుటనఁటికంబముల డంబముల వెలయుతోర ణంబుల నలరుఘుమఘుమలం జెందు చందురకావిజిలుఁగుచందు వాలపొందు వాటిల్లుసాంబ్రాణిధూపవాసనలు గుబురుకొను చిత్తర్వాహార్వ పదాబ్వెన్న జాళువామిన్నల నన్నుకొను నును కప్పురాలయొప్పున నొప్పుగొప్పరాలం గప్పు గొప్పయుప్పరిగ లోన నించిరారమణచరణారవిందధ్యాన నిష్ఠాగరిష్ఠ శుభచర్య ధుర్య లగునాచార్యవర్యులును, నవార్యధైర్యవాదాసుమోద కర్కశ తర్కవ్యాకరణవేదాంతాది శాస్త్రార్థపరిజ్ఞానఘను లగు విద్వజ్జనులును, కావ్యనాటకాలంకార సారజ్ఞ రచనాగరిష్ఠులగు సత్కవిశ్రేష్ఠులును, సరసమృదులసంగీత విశారదపరాజిత నార దమునినాయకులగుగాయకులును, సర్వసర్వంసహాధీశ్వర ప్రథా నవర్ణభృత్యప్రముఖులును, సుముఖు లై పరమానందకందళిత హృదయారవిందు లై కొలువఁ జెలువలరుచలువపై ఠాణిపావ డలు వడఁక నొకపడఁతుక వింజామర వీవ, వేఱొక్కబోఁటి కాళాంజికా ఘనసారవీటికా కరండ ముకురాది రాజద్రాజలాం ఛనంబులు కరంబుల వహింప, మఱొక్కకలకంఠిరత్నంబు రత్న కంకణ ఝణఝణత్కారంబు తోరంబుగాఁ గపురంపుబాగా లొసంగ, శృంగారవైభవంబు లెసంగ బంగారుహారంగు

సింగంపురతనంపుగద్దియపైఁ జేరోలగంబుండియొక్కనాఁడు.

తే. వితతకవితాప్రసంగసంగతుల నతుల 20
మతులఁ గృతు లయి కృతులు సంస్కృతపదాను
బంధబంధురరుచిరాంధ్రపదము లెసఁగ
రచనఘటియించుసత్కవుల్ ప్రణుతిసేయ. 21

క. కరుణాకటాక్షవీక్షణ
తరుణాంబుజముఖవిలాసదరహాసరుచుల్
మెఱయం గురువిద్వజ్జన
సరసానుమతి న్నితాంత చతురత వెలయ్క. 22

సీ. నను భరద్వాజగోత్రుని సదాపస్తంబ
సూత్రుని బాంధవస్తోత్రపాత్రు
పాకనాటారేవ్వలవంశప్రసిద్ధుని
ధూర్జటిపౌత్రు బంధురచరిత్రు
సద్గురుకారుణ్య సంప్రాప్తవిద్యావి
హారుని శ్రీకాళహస్తినిలయ
చిత్పసూనాంబికాశ్రీకరానుగ్రహా
సాదితకవితారసజ్ఞహృదయు

తే సారరచనాధురీణుఁ గుమారధూర్జ
టీప్రధానాగ్రగణ్యుఁ బటీరహీర
మహితసత్కీర్తి కాళియామాత్యపుత్త్రు
వేంకటార్యునిఁ బిలిపించి వేడ్క ననియె. 23

క. బాలుఁడ వయ్యును విద్యా
శీలుఁడవు గభీరమధురశృంగారకళా
లాలితచాతుర్యకవి

త్వాలోచననిపుణవేంకటామాత్యమణీ. 24

ఉ. చిత్రము గాఁగఁ జిన్నపుడె చేసితి వౌ రసముల్ చెలంగ సా
విత్రిచరిత్రముఁ మిగుల వేడుక నిందుమతీవివాహమున్
స్తోత్ర మొనర్ప నర్హ్యమగుసూక్తిగతిఁ రచియించి తౌఁగదా
ధాత్రిఁ బ్రసిద్ధిఁ గాంచితివి ధన్యుఁడ వౌర కుమారధూర్జటీ.

పంచచామరము.

కుమారుఁ గన్నతండ్రిభక్తి కూర్మిఁ గన్ననీ కహో
కుమారమణ్యధీశశంఖఘుంఘుమారవత్నన
తుఁమారతుల్యచిత్కళాభిగుప్తసూక్తి వింతయే
కుమారధూర్జటీ రసార్థగూఢదూఢవాగ్జటీ. 26

చ. తెలుఁగునఁ జెప్ప నేర్చితి సుధీజను లెల్ల నెబాసు ధూర్జటీ
భళియనఁదళుకులువగ బాటిలు తేట తెనుంగుమాటలఁ
మెలకువఁగాంచు బెళ్కు జిగిమించఁ బ్రబంధములఁ ఘనంబుగా
బలుకులముద్దరాలిజిగిబంగరుటం దెరవల్ చెలంగఁగఁ. 27

ఉ. ఒకొ్కకవింతహోర నిజయుక్తుల సూరిజనుల్ నుతించఁగాఁ
జకొ్కనిమాట లెంతయు రసస్థితి ముందర బాఁతుదీఱఁగాఁ
జకొ్కరలొల్కఁదేనియలుసా రెకుఁజిలుకగభవ్యకావ్యముల్
గ్రక్కునఁ జెప్ప నేర్తు వనఁగా వినఁగా గడు వేడుకయ్యెడిఁ.

చ. స్తుతమతి వైనయాంధ్రకవిధూర్జటిపల్కుల కెట్లు గల్గెనో
యతులితమాధురీమహిమ నామును మీపెదతాత చాలస
న్నుతిఁ గనెఁ గృష్ణరాయలమనోజ్ఞసభఁ బినుమీవునట్లు మ
త్కృతబహుమానవైఖరులఁగీర్తివహింపుముధాత్రిలోపలఁ

క. మాకరుణకుఁ బాత్రుండవు
ప్రాకటగతిఁ బద్యకావ్యఫణితిం జెపుమా

reference గ్రంథకర్త - కాలజ్ఞానం.

శ్రీకృష్ణరాయచరితము
నీకవితాప్రౌఢి సుకవినికరము మెచ్చున్. 30

తే. అనుచు బంగారుకడియముల్ హారములును
తాళి చౌకట్లు జాళువాతగట్టిపాగ
రంగలరుపట్టుపచ్చడా లుంగరములు
తళుకుజిగిమేల్మిసరిపెణుల్ దయ నొసంగి. 31

క. ఉరుధాటీఘనశూటీ
వరశాటీస్వగ్రహారవాటీచిత్ర
స్ఫురితమణిపేటు లాదిగ
స్మరకోటిసమానుఁ డతఁడు సమకొల్పి కృపన్. 32

తే. సారఖర్జూర కదళికా నారికేళ
ఫలసముత్కర చందనకలిత కుంకు
మములు గస్తూరియును సంకుమదము మొదలు
గాఁగఁ గర్పూరవీటికఁ గరుణ నొసఁగె. 33

ఉ. అందుల కెంతయుం బ్రమదమందుచు రాయలవారలౌరనా
డెందమునందుఁ గల్గినటు తీవి నొసంగె ధరిత్రిలోన నీ,యం
దమునక రసజ్ఞు లయినట్టిదొరల్ గలరే యటంచు నే,బొం
దుగఁగృష్ణరాయకథఁబొల్పగు కావ్యముఁ జేయఁబూనుచున్. 34

తే. అమ్మహారాజుతోడ నిట్లంటి మఱియు
జనవరేణ్య భవదాజ్ఞాకృతి యొనర్చెద నిదియు నంకితము జేయు
నెవ్వరి కటన్న నవ్విభుఁ డిట్టు లనియె. 35

క. శ్రీరామున కంకితముగ
గాగవమునఁ జేయు మనఘు కడు శీఘ్రముగా

శ్రీ రంజిలు నీ కనవుడు
నౌర మహిత భాగ్య మబ్బె నని కడువేడ్కన్. 36

షష్ట్యంతములు.

క. శ్రీజనకనందనా స్తన
రాజత్కుంకుమకళాభిరాజితవక్షో
భ్రాజితభూషణఘృణికి మ
హాజినటద్దితిజసామజావళిసృణికిక. 37

క. చండతరదివ్యసునిశిత
కాండునకు నజాండభాండఘటనాఘటనో
ద్దండునకు నండజాధిప
కాండునకుక సుగుణరత్నఘనకాండునకుక. 38

క. శారదనీరదనాదద
పారదహిమతారహీరబంధురకీ స్తి
శ్రీరమ్యునకుక సద్వి
ద్వారహితజనాళిమానసాగమ్యునకుక. 89

క. రామునకు సర్వజగదభి
రామునకుక విజితపరశురామునకు మునిస్తో
మస్తుతబహువైభవ
ధామునకు సురారివరసుధాధామునకుక. 40

క. ఆర్వీటివంశ చినరా
జోర్వీరమణాభిరక్షణోత్సుకునకు గం
ధర్వాదివివిజనుతునకు
సర్వజ్ఞునకుక సమస్తజగదీశునకుక. 41

వ. నావిన్నవింపం బూనిన కృష్ణరాయవిజయం బనుమహాప్రబం
ధంబునకుం గథాప్రారంభం బెట్టి దనిన. 42

ప్రథమాశ్వాసము.

కథాప్రారంభము.

ఆ. శ్రీరనూరమణవిహారహారిగృహంబు
బహుశోభనాన్వితప్రత్యహంబు
సతతపౌరజనాచరితవిస్తృతమహంబు
దుర్వారచతురంగధూర్వహంబు
శ్రమహరత్సుమగంధసహితగంధవహంబు
దీపితారాతిగర్వాపహంబు
నాయికానాయకోన్నతరహఃకలహంబు
సర్వవస్తువ్రాతసంగ్రహంబు

తే. మహిని రహి మీఱు నౌర పంపానదీత
రంగసంఘుమంఘుమారవవిధూత
జాహ్నవీనిమ్నగాసుధాసాగరంబు
విజయనగరంబు సుజనసంవిత్కరంబు. 93

ఉ. శ్రీ దళుకొత్తుఁ దత్పురినిఁ జెన్నగుమేడ లనంతరత్నసం
ఛాదనలీలఁ జెంది వరుసఁ బహు రాజమరాళసంతతా
హ్లోద మొనర్చుఁ ఘనసుధాంశుపరిస్ఫురణావృతిస్థితిఁ
మేదినిఁ జూడఁ జూడ నెలమి న్మరదంబుదరేఖలో యనఁ

త్ననికాయంబులు కాయలుఁ ఫలములాదారింబ్రకాశింపఁగా
ఘనతఁ జాలకజాలముల్ దళములుం గన్పింప నాప్రోలునఁ.

సీ. పార్శ్వస్థగిరిదరీపద్మరాగప్రభల్
పొలు పైనకుంకుమపూఁత లనఁగఁ
దుంగభద్రానదీతోయబిందువ్రాత
ములు సుపాణిమెఱుంగుమ్రుగ్గు లనఁగ
నికటాద్రిజపటీరనికషణజ్వలనధూ
మములు సాంబ్రాణిధూమము లనంగ
మందానిలోద్ధూతమాకందఫలపరం
పరలు నైవేద్యసంపద లనంగ

తే. నౌర యకృతప్రయత్నోపచారగరిమ
లమరె నని దివ్యమును లెల్ల నభినుతింప
సకలనితోత్సవంబున సంతతమును
హరిహరగృహంబు లలరుఁ దత్పురమునందు. 46

సీ. తతరజోగుణవృద్ధిఁ దాల్చుచు సతతంబు
రాజహంసాధగ్గకరణ మొనర్చి
దానభోగాసక్తిఁ దప్పక నిరతంబు
సురపానహితయుక్తిఁ జూడనేర్చి
భూకాంతహితసూక్తిఁ బొరయనియొకపద్య
ఘణితిని దుర్దైత్యగణము నెంచెఁ
దనశక్తిఁ దలఁచి యుండకయె ముక్త బోరి వి
శ్వామిత్రు మంచివాఁ డనుచుఁ బల్కె

తే. నరయఁ జదు వెంత యాచారపరత యెంత
కవి యనుట యెంత సామర్థ్యగరిమ యెంత
యనుచు నవ్వుదు రచటిధ రామరో త్త
ములు విధి గురు భృగుజ వసిష్ఠుల నయా రె. 47

సీ. గురుకర్ణహరణదుష్కరమహాధర్షుఁ డై
మును పేడి యనిపించుకొనక యున్న
నొకశిఖండికి చాల నొద్దిక యై బ్రహ్మ
చర్యవ్రతునిఁ జంపఁ జనక యున్న
నాయుధంబులు మాని ప్రాయోపవిష్టుఁ డౌ
పుణ్యాత్ముకర మేయఁ బూన కున్న
దురములో నొకగొల్లదొర సహాయుఁడు గాక
కలకాలము స్వశ క్తి గలిగి యున్న

తే. మెచ్చవచ్చును విచ్చు హెచ్చు గాఁగ
ననుచు బ్రహసింతు రధికబలైకరణజి
తారివీరులు నసహాయశూరు లైన
రాట్కుమారులు తత్పురీరత్నమునను. 48

ఉ. ఎప్పుడుఁ గోటికిం బడగ లెత్తినవారు మనీష శేషునిం
దప్పులువట్టువారు వరదానవిభూతినిఁ గర్ణముఖ్యులం
దెప్పెడివారు ధర్మములు దిక్తటులఁ వెలయించువారు నై
యప్పురిలోనివైశ్యులు సుఖాన్వితులై వసియింతు రెంతయున్.

ఉ. హృద్రమణీమవారిజదరీభ్రమరీభవధీశు లప్పురీ
శూద్రులు విప్రభక్తిజయశోభలభద్రులు జన్యరంగసౌ
భద్రులు ధైర్యనిర్జితసుపర్వమహాద్రులు దాతృతానిలిం
పద్రులు సర్వసస్యబలభద్రులు బొల్తురు సద్గుణోన్నతిఁ. 50

చ. రతిపతిమోహనాస్త్రములు రత్నశలాకలు కాంచనోజ్జ్వల
ప్రతిమలు మల్లికాలతలు పద్మజునంచలు నాట్యశాస్త్రదే
వతలు సుధాంశురేఖలు ప్రవాళపురెమ్మలు ముద్దుగుమ్మ ల
ద్భుతనవయౌవనాకృతులఁ బొల్చినతత్పురివారకామినుల్.

మ. వరుస బృంహితహేషగర్జలెసఁగ వర్షాంబుధారాగతిఁ
వరగండద్విత యూగళత్ప్రథుచురీవారంబు లుప్పొంగ న
ప్పురమందుఁ గజబృందముల్ దనరునంభోధిస్థలోత్క్రాంతసం
చరదద్రీంద్రములో యనంగ నవరాజన్నీలమేఘూోన్నతిన్.

సీ. ఒక్కనిబ్బరముగా హయమత్తుపరువెత్తు
సల్పించుకళ్ళెముల్ ఘల్లనంగ
మల్పించుచీరైనమలఁచినవలయాద్రి
దాఁటి క్రమ్మఱి వచ్చుదాఁటు వెలయ
గడువడిఁ జేసన్న కంఠ మాస్ఫాలింప
చౌకముల్ రవ లెచ్చు సంచరించు
చండవేగంబు లై రెండువీథుల జుట్టు
వేడెముల్ వచ్చు ప్రవీణగతుల

తే. నౌర సాదుల నెమ్మేను లలయ నీక
వన్నియకడాని రెండంకె వన్నె లలరఁ
దత్పురీరత్ననూత్న గాంధారసింధు
బాహ్లికారట్టకాంభోజపటుహయములు. 53

సీ. మధురసాధికసుధామధురసారోల్లస
న్మధురసావల్లరీమహిమతోడ
సురసాలతుల్యభాసురసాలవనమధ్య
సురసాలజంబీరతరులతోడఁ

బున్నాగహితసూనపున్నాగసంచర
త్పున్నాగకైతకస్ఫురణతోడ
బాలికారమణీయ పాళికాసవమధు
పాళికాసారసంపదలతోడ

తే. మల్లికావల్లికాగిరిమల్లికామ
తల్లికలతోడఁ దాళహింతాళకదళి
కావకుళసంఘములతోడ ఘనత మీఱు
నార విద్యానగరమహోద్యానతతులు. 54

సీ. చిగురాకుపైఁ గెంపుసొగసయ్యె బింబోష్ఠ
యది ప్రవాళప్రౌఢి నలరుఁ గాదె
అలులు నీచూపుల కలరునే చపలాక్షి
పైఁడి నల్గినవానిపస యదెంత
గోరంటవిరిగుత్తిసొ రంటునె లతాంగి
చెల్లఁబో నీ కేల గిల్ల నగునె
ఆననపరిమళం బమరునే చంద్రాస్య
పలచువారికి లేవె వలపువిరు ల

తే. టంచు భావార్థగూఢవాక్యములు మెఱయ
సరససాంభ్రాణిధూపవాసనలవిరులు
విటుల కందిత్తు రప్సరివీథులందుఁ
బూలసరు లమ్ముస్త్రీయంపుఁబూవుబోండ్లు. 55

వ. మఱియు నప్సరవరంబు కరంబు తిరం బైన శృంగారంబు
నం దనరుచుఁ దనరుచులం బ్రచురంబు లై యంబరమణీ
వితానంబుల నవలఁ ద్రోయం గలమెఱుంగుల రంగలరు బం
గరుహారంగుల నెసంగి చెంగలువరారాలఁడాలు గీలుకొను

ప్రహారులహారువులమురువుల ముఱువు మీఱి ధరాపురంధ్రీ
చరణనూపురం బనం దగి ధర్మపుంగవమహోన్నతం బగు
మూఁపురం బనం గల పురద్వార పృథుగోపురంబు సవిధ
వివిధ హేమకూటమతంగప్రముఖనిఖిలధరాధరంబులమించి
గోపురోపరిలోకంబులఁ గ్రమక్రమంబులనధిగమించినయా
న్నత్యంబున సత్యలోకపర్యంతంబు సాంతత్యంబు గనుటఁ
దదీయవైచిత్ర్యంబుఁ గనుంగొని తనకన్న మిన్న యగు
స్రష్టచాతుర్యంబు గన్నపురుషవర్యుం డెవఁ డిది నిర్మించె
నో యని యద్భుతంబున దద్వైదగ్ధ్యసాకల్యసమ్యగ్వీక్షా
మతిం జనుదెంచి యంతరిక్షంబున నిల్చినవిరించి వెంట నం
టివచ్చిన నిలింపశంపాలతాంగు లని యప్రతిమానఖచిత
ప్రతిమానికరంబుల నంతగిపురసౌధవీథికాజాలమార్గంబుల
నిరీక్షించుఁ జంక్షులాక్షులనిర్దంపు ముద్దుమోములఁ దద్ద
యుం బ్రోదు సుద్దదిద్దడపు పచ్చరాగచ్చుమేల్మచ్చుల నిచ్చ
లపు సోరణగండ్లదారిం గనుంగొను పురాంగనల ముచ్చట
లెచ్చు జిలిబిలిపలుకులకులుకులకు మెఱఁకువ లెసంగ ననంగ
సంగరసమయగళరవంబులం దలంపించు కలరవంబుల కల
రవంబు విని ముఖారవిందంబుల నెలనవ్వ లొలయ సొల
యునిజాననంబులం దప్పక చూచు ప్రియునిచెయువులకుఁ
గలకల నగుచు సరసంబులు మెఱయ వినయంబులు నెఱయు
వారలతోడ మందిరాళింద బహిర్ద్వారప్రజ్రనిర్మిత వితర్ధికలం
గూర్చుండి చతురర్లై చతురంగదూ్యతలీలాలాలసలగువార
బాలామణుల కటాక్షవీక్షణంబులను క్రొవ్వాడితూఁపులు
గాడిన డిందివలరేనివేఁడిమిం బొంది పోఁడిమి దక్కిచిక్కఁ

ప్రథమాశ్వాసము. మోపు సంఖ్య 21..29 .....

తేది.....

బడి యొక్కొక్కనెపమ్మున నవలఁ జను విటులచటులవాక్పే
టిమలం బిలుచుపడుచువగపూవిలువచెలువలచెలువలరు
పలుకుజలువల కలకల నలరులు గొనం దొరసి బోటులయట
మట లాకర్ణింప నింపొనరుసొంపుపెంపులం జూణతనంబున
నుత్తరంబు లొసంగుచమత్కారంబులు వినుపరాకున బేరం
బు లాడందడబడు వైశ్యకుమారుల యంగళ్లచెంగటిముం
గిళ్ల నిండియుండు కుంకుమసంకుమదకర్పూరచందనాగరు
కస్తూరికాది పరిమళవిచిత్రవర్ణి కావివిధపట్టాంబరంబుల
నలంకృతంబు లగువిపణికలతోరంబు లగుపచ్చతోరణంబుల
తోరణంబు లొనర్చు ప్రతిభవనాంగణప్రవర్ధితంబు లగు
పాళికా నారికేళ పాళికలనీడల జాడల నాడాడం జూడ
జూడ వేడుక నాడుచుండు బాలురయాటపాటలకు మోదం
బు గదుర గ్రక్కున నక్కునం జేర్చుకొనుతల్లు లగువనితా
మతల్లులతనూవల్లుల నల్లువితంబు లగుభూషణద్యుతుల
హాల్లీసకంబులగుసువర్ణాంశుకంబులం గదలించుకమ్మదెమ్మెరల
చలాచలంబులగు గగనభాగధగద్ధగాయమాన సౌధయూథ
నవీనకేతనప్రభావిభాసితంబులగు రాజమార్గంబులం గట్టిన
నవరత్ననూతనకిరణంబులు ధరంరమణీశునాభరణంబుల
రత్నంబులనంగనుపట్టి నమరావతిరీతి సుధర్మాభిరామవిబుధ
నికరరంభాచిత్రరేఖావిచిత్రంబై హస్తిపురంబుభాతి శాంత
నవరాజరాజ గురుకృపాలంకృతంబై యిందప్రస్థంబుచందం
బున యుధిష్ఠిర భీమార్జునకీర్తిధుర్యంబై ద్వారకానగరప్ర
కారంబున నచ్యుత ప్రద్యుమ్న బలభద్రభాసితంబై భోగ
వతియందంబున ననంతకుండలీంద్రప్రముఖపున్నాగవిరా

జితంబైసరోవరంబువిధంబునంగువలయద్విజాశ్రయంబునుం
గమలాభిరామంబు నగుచు నాలస్యంబు నితంబినీగమనంబు
లయందఁ, జాంచల్యంబు చంద్రాననాలోచనంబులయందఁ, వక్ర
త్వంబు చక్రస్తనీనీలాలకంబులయందఁ, గాఠిన్యంబు బాలా
మణీకుచద్వయంబులయందఁ, జోరత్వంబు మానినీమాన
ధనంబులయందునుం గాని మఱెందును లేక సర్వశుభల
ణంబులఁ జెన్నొందునప్పురంబున కధీశ్వరుండు.

ఉ. శ్రీరమణీమనోరమణసేవనతత్పరుఁ డబ్జసంభవ
శ్రీరమణీయకీర్తినిధి చిత్తజసన్నిభమూర్తి విద్విష
ద్వీరభయంకరప్రకటవిశ్రుతశౌర్యధురంధరుండు నౌ
వీరనృసింహరాయపృథివీపతి బొల్చు నఖండసంపదన్. 57

సీ. తనకీర్తిచంద్రికల్ దశదిశాభామినీ
కమనీయకాశేయకములు గాఁగఁ
దనప్రతాపద్యుతుల్ ఘనవైరిరాడ్గర్వ
తిమిరౌఘబాలాతపములు గాఁగఁ
దనసద్గుణావళుల్ వలధివేష్టితధరా
వితతార్థికల్పకలతలు గాఁగ
దనవచోనిచయముల్ వినుతవిద్వత్కవీం
ద్రమణికర్ణావతంసములు గాఁగఁ

తే. ధరణిఁ జెలువొందు నిజఖడ్గదళితవిమత
మండలోద్దండవేదండమండలుండు
మండలీకృతచండకోదండగళిత
కాండదుస్సహుఁ డాధరాఖండలుండు. 58

ఉ. అంచితకీర్తి యన్నరవరాగ్రణి ప్రొద్దున నొక్కనాఁడు మే
లాఁంచి ధరామరద్వయినిఁ గన్గొని శ్రీహరినామకీర్తనల్
మంచిపురాణముల్ బుధసమాజము డెల్వఁగ నాలకించిమో
దించి ప్రభాతకృత్యములు దీఱిచి సత్కృతిఁ బంచివారలన్.

తే. కళుకుబంగరువన్నె బంగరుమెఱుంగు
రహి జెలంగుజగాహజారంబులోని
చికిలితుమ్మెదవగ లానుచిత్రమణుల
డంబు మీఱినసింహాసనంబుమీఁద. 60

సీ. మొగి సలాము లొనర్చి ముదముతో దవ్వుగ
భయముతోడ వజీర్లు బొమ్ము దీఱి
సాష్టాంగముగ మ్రొక్కి-సామంతనృపకోటి
కోటీరమణిఘృణి గ్రుమ్మరింప
మన్నీలు బాంధవుల్ మన్నన ల్గలవార
లొకదండ సంతోషయుక్తి నుండఁ
గానుక ల్గొని వచ్చి గౌరవం బలరంగ
బాళెంపుచొరగుంపు ప్రస్తుతింప

తే. దండిభవభూతినిభు లైన దండికవులు
సరసవిద్వత్క-వుల్ దనసరస వెలయ
వనిత లిరుగడఁ బైఁడిపావడలు వీవఁ
బ్రమద మలరంగఁ బేరోలగమున నుండె. 61

వ. తదనంతరకథావృత్తాంతం బెట్టిదనిన. 62

చ. అనుపమితప్రభావయుతహరిచరిత్రధరాసుతామనో
వనరుహమిత్ర మిత్రకులవారిధినాథనిశాకళత్ర స

జ్జనవనచైత్ర వైద్యుతనిజద్యుతిమద్ఘననేత్ర లోకపా
వననిజనామకీర్తననివారితభక్తవరాఘు రాఘువా. 63

క. శరదిందువదనకుంద
స్ఫురదంచితరదన దివిజమునిహృత్సదనా
యరవిందదృశాళిమనో
హరనిజకేలనజితాఖిలాసురకదనా. 64

మాలిని. హరిదృగ్బంధురా హారయుక్కంధరా
నీరజాతేక్షణా నిత్యసత్యక్షణా
ధీరసన్నాధితా దివ్యరాడ్వందితా
భూరివిద్యానిధీ భూమిజానేవధీ. 65

గద్యము. ఇది శ్రీమదోరుగంటి కాశీపతిసద్గురురాజయోగీంద్ర చరణారవింద మనోవిహార నిరంతరానందకర రాజయోగ సామ్రాజ్య లక్ష్మీధురంధర స్వస్వరూపానుభవసంపన్నజ్ఞాన ప్రసూనాంబికా కాళహస్తీశ్వరకరుణాకటాక్షవీక్షణప్రసాదిత కవితాచమత్కార కాళయామాత్య లక్ష్మాంబికాదత్త పోల మంత్రిగురువమాంబికాకుమార ధూర్జటిప్రణీతంబైన శ్రీకృష్ణరాయవిజయం బనుమహాప్రబంధంబునందుం బ్రథమాశ్వాసము.

శ్రీ ర స్తు.

కృష్ణ రా య వి జ య ము

ద్వితీయా శ్వాసము.



విలసదా కువీటికు
లావిర్భవచినవేంకటాధిపరక్షా
ప్రావీణ్య భ క్తగణ్య ద
యావృత కోదండరామ యతులిత ధామా. 1

సీ. అందంబుగ నలికమం దొప్పుతిరుమణి
తిరుచూర్ణమును వింత మెఱుఁగు లీన
నిద్దంపుఁ బెక్కుల ముద్దుగులుకుఁ డాని
కుండలంబుల కాంతి మెండుకొనఁగ
శంఖచక్రాంకీర్ణ సౌవర్ణమకుటముల్
ధళధళద్యుతులు దిక్కటుల నించఁ
బదియారుమూరడంబపుటంచుకమ్మిడాల్
కంచిదోవతిచెల్వు మించు లెసఁగ

తే. కంఠవలమాననవమాలికల్ రహింపఁ
గేలఁ బద్మాక్షమాలికల్ గీలుకొల్పి
వియ్య మందంగ ధారాళశయ్య సత్పు
బంధరావంబు నెఱయంగఁ బ్రొద్దు వెలయ. 2

క. కడువేడుక నడుగడుగునఁ
బుడమిఁ సాష్టాంగముగను భుజముద్రలతో
నడుగులకు మ్రొక్క జనముల
నడియందాసోహమనెడియార్భటు లెసఁగఁ. 3

సీ. ఆచార్యకరుణ చక్రాంకనమ్ములు మీకు
నింతవఱకును లే దేమి రోరి
మీతండ్రి తాత మాచేత శిక్షితు లైరి
మీ రెఱుంగరె చిన్నవారు గాన
తిరుమాళిగెకును రా దీఱుదో యిన్నాళ్ళ
వలఁ గాదు మించె నైశ్వర్య మార
మంచిది యైన నే మాయెలే దయచేసి
నారము లేదు లే నేర మిదిగొ

తే. దీర్ఘమును ప్రసాదము మీకుఁ దెచ్చినార
మనుచుఁ గొంద ఱొసంగుచు నద్భుతముగ
వెంట నిజశిష్యగణములు వేలు గొలువ
వైష్ణవులు వచ్చి రపుడు భూవరునిసభకు. 4

ఉ. పొంకపుపట్టినామములు పొల్పగుమే ల్తిరుచూర్ణ రేఖలుఁ
చంకల శాళికాదళవిసారితపేటికలుఁ భుజంబులఁ
సంకును చక్రము ల్గలుగుసా త్తనివా రరుదెంచి రప్పు డా
పంకజనాభపాదయుగభక్తులవెంబడి సందడించుచుఁ. 5

సీ. చిత్రవస్త్రములతో సిగలపైఁ గట్టిన
శివలింగము ల్భాలఁ జిందులాడ
కర్ణాంతవిశ్రాంతఘనఫాలభసిత్రి
పుండ్రగంధాంకితస్ఫూర్తు లమర

స్ఫటికప్రవాళవిస్ఫుటభుజాంతరనట
ద్భద్రరుద్రాక్షనైపథ్య మలర
గటినిఁ గట్టినినీరుకావిదోవతిచాయ
లెట్టుగన్నెరుపూల నీసడింప
తే. హర మహాదేవ పార్వతీశ్వర యటంచు
వెంట శైవద్విజుల్ గొంద అంటి రాగ
నధ్వయనధుర్య లైనయారాధ్యవరులు
సరగ నరుదెంచిరి నృపాలుసముఖమునకు. 6

ఉ. వచ్చినయమ్మహాత్ములకు వందనము ల్ఘటియించుచు న్విభుం
డచ్చెరు వొప్పఁగా మణిమయాంచితకాంచనపీఠసీమలం
దచ్చినభక్తినుంచి వినయంబు జనింప శుభోక్తి మించ వా
రిచ్చుప్రసాదతీర్థముల నెంతయుఁ గైకొని వేడ్కనిట్లనెన్.

శా. శ్రీరంగస్థలశేషశైలముఖ లక్ష్మీనాథదివ్యస్థలిన్
శ్రీ రంజిల్లఁగ వైభవోన్నతులచే జెన్నొప్పనే నావు డా
ధీరశ్రేష్ఠులు తావకాంచితయశస్తేజోవిరాజన్మహా
జ్ఞారూఢిన్నకలోత్సవంబులును బొల్పొన్న హృష్టాత్ముఁడై.

తే. పాంచభౌతికలింగప్రభావలీల
నలరునేకామ్రజంబుకేశులకు ధారు
ణీశ్వరునకును గాళహస్తీశ్వరునకు
నలచిదంబరునకు వేడ్క లలరు ననుచు. 9

శా. గారా మొప్ప గభీరసూక్తితమయోగక్షేమముల్ ప్రార్థులా
నారాధ్యల్ దలైలుపన్బలీ యనుచు నత్యంతప్రమోదాస్పినెం
దే రాజన్మణిభూషణాంబరతతుల్ తేజిల్లుగ్రామాళి వే
ర్వేఱన్ వారికినిచ్చిపంపెహృదయావిర్భూతకారుణ్యుఁడై.

శా. ఆక్షోణీరమణాగ్రగణ్యుఁడు విరూపాక్షేశ్వరస్వామికిఁ
రక్షాశిక్షకుఁ డైనవిట్ఠలునకుఁ రంజిల్లునిత్యోత్సవం
బక్షయ్యంబుగ మించునంచు నిజభృత్యశ్రేణి దెల్పన్నితాం
తక్షేమంకరుఁ డై పురీజనులు నానందంబునం జెందఁగన్.11

పంచచామరము.

దణాయల్కు దలాయల్కు ముదంబునం గ్రమంబుగా
ఝణఝణంబునం బరాకు సారెసారె దెల్పఁగా
రణాంగణావధీరితారిరాజరాజి యై శుభే
క్షణక్షణాభివీక్ష్యరక్ష్యసత్కవీంద్రపాళి యై. 12

13

వ. తత్సభాసదులం గనుంగొని.

క. వెలయఁగ విద్యారణ్యులు
చెలువల*రం గని పురంబు సేయక మునుపే
కొలఁది దనరారు నీస్థల
మిలలో నిచ్చటి మహత్త్వ మెందునుగలదే. 14

శా. విద్యారణ్య లనంగ నెవ్వరతఁ డేవిద్యం బ్రకాశించె నీ
హృద్యం బైనపురం బొనర్చినిభవం బేలాగునం గాంచెనో
చోద్యంబయ్యెడిమీరవిన్నకథ యిచ్చోఁ జెల్లగాఁదెల్పుఁడీ
యాద్యంతంబునటన్నఁదత్సభికులాహ్లాదంబుతోనుండఁగన్.

మ. రమణీయాభ్రతరంగిణీఘుమఘుమారావార్థగంభీరవా
క్క్రమజంఝానిలధూతదుష్కవిమహాగర్వాభ్రసంఘుండు
ద్గ్రమణీమాత్తికహారబంధుగయశోరాజద్గుణాఢ్యుండుడిం
డిమపుంభావసరస్వతీంద్రుఁడనియెన్ధీవింబ్రకాశించుచున్.

---

* రఁగ నీపు.

క. స్వామి విద్యారణ్య
స్వాములచరితంబుఁ దెలుపవలె నంటిరిగా
యీమానవులకు నమ్ముని
సామర్థ్యం బెఱుఁగ వశమె జగతీరమణా. 17

మ. నరు లజ్ఞానవిమోహితాత్ములగుట్ట రక్షించఁగా నెంచి శం
కరుఁడే శంకరుఁ డై విభేదమతముల్ ఖండించి వేదాంతశా
స్త్ర రహస్యస్థితిఁ దెల్పఁగా నతఁడె విద్యారణ్యమూర్తిజగ
ద్గురుఁడై తోచెఁ దదీయవైభవము లెందున్నేచ్చఁగాశక్యమే.

తే. సకలవిద్యాప్రవీణుఁ డై జనవరేణ్య
యమ్మహామాని శ్రీలక్ష్మి ననుసరించ
మహితచింతామణీమంత్రమర్మ మెఱిఁగి
సాత్త్వికోన్నతిఁ బెక్కేండ్లు జపముఁ జేసె. 19

వ. అమ్మునీంద్రచంద్రుండు వెండియు నఖండవిద్యాసుధాసాగ
రంబునఁ బొడమిన రత్నంబుకైవడిం దనరు తనకు సమ్మహా
దేవితోడు గావలయు ననితదీయసాక్షాత్కారం బపేక్షించు
తీవ్రతకుం గరుణించి యొక్కనాఁడు. 20

సీ. కలువలు వెదజల్లుకలికిచూపులతోడ
ముద్దుగుల్కుమెఱుంగుమోముతోడఁ
గుందంబు నణఁగించుమందహాసముతోడ
విలసిల్లువాలారువేణితోడ
మించుల నలరించు మేల్మిసొమ్ములతోడఁ
దమ్మిపూ లమరుహస్తములతోడ
శ్రీహరికొనగోటిచెక్కునొక్కులతోడ
దళుకుమించుకడానివలువతోడఁ

తే. గామునఁ గన్నమ్మ నలమేనిసామికొమ్మ
కమ్మపూఁ రెమ్మ యపరంజికళుకుబొమ్మ
కలిమిముద్దులగుమ్మ సత్కరుణ గ్రమ్మ
నమ్మునీంద్రునిమ్రోలఁ బ్రత్యక్ష మగుచు. 21

తే. వరమువీశ్వర వేఁడుము వర మటన్న
కరము మోడ్చుచు సంతోషకరము గాఁగఁ
బరమసద్భక్తి వెలయఁ దత్పరమతీవ్ర
భాసమానస్థితుల్ మించఁ బ్రస్తుతించి. 22

తే. అమ్మహాదేవితోడ నిట్లనియె నతఁడు
వేడ్క మీఱంగ నాపేర వెలయునట్టి
పురము గావింపవలయుఁ దత్పురమునందుఁ
జెలఁగి సంతతమును నీవు నిలువఁగను. 23

చ. అన విని యిందిరారమణియమ్మునిచంద్రునితోడఁ బల్కెనో
వినుతగుణాఢ్యనీదువెనువెంటనెవచ్చెదఁబొమ్ము నుంగలఁ
ఘనతరలీలలం బురముగట్టుటకుం దగుచోటుగాక నఁ
గనుఁగొనఁబోకు మియ్యెడనె క్రమ్మఱి సన్మునిరాజశేఖరా.

వ. అనిన నమ్మహానుభావుం డట్లనె తనయున్నచక్కటికిం
జక్కనిదక్షిణంబుగాఁ గతిపయప్రయాణంబులు చనిచని
ముందట. 25

శా. రంగత్తుంగతరంగఘుంఘుమరవద్రాఘిష్ఠశైలాంతరా
భంగగ్రావపరస్పరోత్కషణబిభ్యద్గాహిపాతీనసా
రంగానీకకులీరహంసబకచక్రక్రౌంచవనోత్థమా
తంగధ్వన్యధరీకృతాఖిలసముద్రం దుంగభద్రానదిన్. 26

క. కనుఁగొని యమ్మునిచంద్రుం
డనువొందఁ గృతావగాహుఁ డై తత్తటినీ
ఘనతరతటస్థితుం డై
తనరవిరూపాక్షశివుని దర్శించె వెసన్. 27

వ. తదీయస్థలప్రభావంబుఁ దెలియుం గోరినం బురాణజ్ఞు లగు
పారు లిట్లనిరి. 28

తే. మునుపు సుగ్రీవుఁడును వాలియును గడంగి
భండనముఁ జేసి రిచ్చట ప్రబలుఁ డైన
వాలి కలికి మతంబపర్వతము నెక్కి
నల్లరవిసూనుఁ డట వాలి కరుగ రామి. 29

తే. అమ్మతంగమునీంద్రునియాజ్ఞవలన
శాపయుక్తుండు గాన నాశైలమునకు
జనఁగ భయ మంది సుగ్రీవుజాడఁ బోక
క్రమ్మటును వాలి యిది పూర్వకథ మహోత్త. 30

సీ. ఇది నిజోన్నతశృంగహేవాకజితమేరు
కుధర మై తగు హేమకూటశైల
మది పతంగతురంగహరితప్రభాసంగి
మరకతశిఖర మౌమాల్యవంత
మిది వశ్యమునిదృశ్యహితలతాంచితమహా
భూమిరాజయుతబుశ్యమూకశిఖరి
యది మతంగజబృంహితారవప్రతిరవ
ప్రదకంధరమతంగపర్వతంబు

తే. మునిజనోత్తమ కిష్కింధ యనఁగఁ దనరు
నిమ్మహాపుణ్యభూమి నీ విందు నిల్వ

నర్హా మనుటయు విని యమ్మహానుభావుఁ
డాత్మ నద్భుత మొంద నయ్యవసరమున. 31
తే. తత్పదేశంబునందు నెంతయును వింత
మీఱఁగా నొకకుండేలు సారమేయ
మును మహోద్ధతిఁ దఱుమునబ్బురముఁ జూచి
యూర యిది యద్భుతం బని యాత్మ నెఱిఁగి. 32

క. వీరక్షేత్రం బగు నిది
గారవమున నగర మిచటఁ గావింప శుభ
శ్రీరంజిల్లు నటంచుఁ
సారమతి న్నమ్మహార్తచతురత వెలయఁ. 33

సీ. కోట లాత్రెఱిగంటిపాటలాధర లెల్ల
నాటలాడఁ దలంచ హాసు మించ
మేడ లామిన్నేటిజాడ లానినయంచ
జోడు లాదటఁ గాంచుసొబ గెసంగ
శాల లానవరత్న జాలలాలిత కాంతి
లీల రాగినవింత మేలు జూప
బాల లామరునిబాబాలలాగునఁ బల్కఁ
హేల లోఁ గొనఁ జాలునితవు మీఱి
తే. నవుర నిర్మించెఁ దనపేర నఖిలలోక
పాలకపురాధికప్రభాబంధురముగ
గరిమ దనరంగ విద్యానగర మనంగ
మెఱయుపురరత్న మాధరామరవరుండు. 34

క. అది మొద లిర్వదిపట్టము
లిడివఱకు నృపాలతిలక యిది మీదట న

ర్వాదియేండ్లు వెలయునట్లుగ
మొదటక నిర్ణయ మొనర్చె మునివరుఁ డెలమిన. 35

మ. అని యాడిండిమసార్వభౌమకవి ప్రఖ్యాతంబుగాఁ దత్పురా
ఘనవృత్తాంతము నెల్లఁ దెల్పిన చమత్కారంబువీఁటిం చి యా
జననాథాగ్రణియుక్తసభాసదులు నుత్సాహంబునన్మెచ్చికాం
చనభూషాదులొసంగి రెంతయుదయాసంరంభ ధారేయులై

వ. ఇవ్విధంబున నవ్వసుంధరారమణచంద్రుండు మహేంద్ర
వైభవంబునం బ్రత్యహంబునుం బూర్వసర్వసర్వంసహా
ధీశ్వర పుణ్యకథాసుధాస్వాదనంబునం దృప్తి నందుచు
సామ్రాజ్యసంపన్నుఁడై యుండి యొక్కనాఁడు. 37

తే. తమరు పెద్దల నైతి రిత్తఱిని గృష్ణ
రాయ లనుపేరిమత్పుత్రరత్నమునకుఁ
దనరఁ బట్టంబు గట్టెద ఘనత మీఱి
నను చు నప్పాజితోన మంతనముఁ జేసి. 38

మ. సరసీజాక్షునిసత్కృపాగరిమచే సత్కీర్తి రాణించగా
ధరణీరక్షణదక్షతన్ వెలయు పుత్త్రా రమ్ము రమ్మంచు బం
గరుడాల్ఘద మెఱుంగుటుంగరము వేడ్కన్ గృష్ణరాయక్షితీ
శ్వరహస్తంబున నుంచె భూవరుఁడు రాజద్రాజధర్మస్థితిన్.

క. సత్త్రాజిద్ధరణీపతి
మిత్రుఁడు రత్నం బొసంగ మెఱిసినరీతిన్
జిత్రముగఁ గృష్ణరాయధ
రిత్రీపతియుంగరంబు శ్రీ'నొప్పారెన్. 40

కే. ప్రణుతింప నతఁడు తోరణగట్టు పరసీమ
లనురీతి నూత్నతోరణము లెసఁగ

రిపుల ఖండించి సత్కృపఁ దత్సుతుల నిల్పి
నట్లు ద్వారములందు ననఁటు లమర
విలిఖించు నతఁడు దిక్కుల జయస్తంభాళి
ననుమూడిక్కుఁ జిత్తరువ్వహార్వ్య లలర
వెలయు నిట్లితనికీర్తులు దిక్తటుల నన్న
సరణి ముత్తెఁపుమ్రుగ్గుజగ్గు లమర

తే. నభినవాలంకృతిస్ఫూర్తి నతిశయించె
నప్పు రీరత్న మపుడు మహాద్భుతముగఁ
బ్రకటమహిమల శ్రీకృష్ణరాయనృపతి
శ్రీకరం బైనపట్టాభిషేకవేళ. 41

మ. సరగం దెచ్చిరి భూసురోత్తములు కృష్ణాగాతమీజాహ్నవీ
వరణాసూర్యసుతాకవేరతనయావారాశిముఖ్యాంబువుల్
గరిమం గాంచనరత్నకుంభతతులం గారుణ్యవిశ్వాసత
త్పరులై యెంతయుఁ గృష్ణరాయవిలసద్రాజ్యాభిషేకార్థమై.

తే. శంఖకాహళభేరీప్రచండవాద్య
తతరవంబులు భూనభోంతరము నిండ
బ్రాహ్మణుల్ కృష్ణరాయధరావరసకుఁ
జెలఁగి పట్టాభిషేకంబు జేసి రెలమి. 43

సీ. చక్కెరవిలుకానిచక్కందనము గల్గి
చొక్కమౌనార్వీటిబుక్కరాజు
సాకల్యముగఁ గీర్తి సర్వదిక్తటులందుఁ
బ్రాకటస్థితి నిల్చునొకువారు
కంటకరాజన్యగర్వంబు లణఁగించి
లీలచే మించునండేలవారు

థాటీనిరాఘూటఘోటీహతవిరోధి
కోటు లై వెల్గువెల్గోటివారు
తే. చండతరశౌర్య లగుకురాసానివారు
బూదహలివారు మొద లైనభూమిపతులు
కొలువఁ బట్టాభిషిక్తుఁ డై చెలువుమీఱ
రమ్యగుణపాళి శ్రీకృష్ణరాయమఱి. 44

సీ. అన్నన్న యతఁడు సింహాసనం బెక్కిన
నిభరాజు తా కొండ లెక్కఁ దొడఁగె
నయ్యారె యతఁడు పట్టాభిషిక్తుం డైన
సింధురాజ్ఞేత్రముల్ చెమ్మగిల్లె
హైహసరే యతనిపే రనినమాత్రమునసే
కురుదేశ మేల్రాజుగుండె లదరె
నోహో యతఁడు ఖడ్గ మొక్కింత ముట్టిన
సకలారిసంఘము ల్సంచలించె
తే. మాయు రే నరసింహకుమార రామ
చంద్రశౌర్యనితాంతరాజత్సమాఖ్య
కృష్ణరాయాభిధాసవర్ధిష్ణుఁ డేలు
ధర్మముల్ ధాత్రిలో యథార్థంబు గాఁగ. 45

శా. ఈరీతిం జతురబ్ధివేష్టితధరిత్రీశు ల్భజింపఁ మహా
ధీరుం డానరనాథచంద్రుఁడు యశ స్తేజోవిలాసంబు లెం
తే రాణించ యుధిష్ఠిరుండు దగురీతిఁ ధన్యుఁ డై యొక్కనాఁ
డారూఢి న్సభవార లెల్ల వినఁగా నప్పాజితో నిట్లనెఁ. 46

తే. అప్ప యీావఅిదనుక సింహాసనంబు
భారము నృసింహరాయలవారు బూన

నిర్భరత మంటి నాయందు నిల్పెఁ గాన
నఖిలకార్యస్థితుల్ దెల్పుమయ్య యిపుడు. 47

సీ. సింహాసనప్రభుశీల మేక్రియ నుండు
పాలించు రీతి ప్రజల నెల్ల
బాంధవపరిజనప్రతితిఁ బ్రోచుట యెట్లు
ధనము లార్జించుసాధనము లేవి
యెటువలె వ్యయ మొనర్చుటకును మర్యాద
యేదారి శత్రుల నేపణంప
నాత్మరక్షణ కర్హ్యా లగుదు రెవ్వార లా
ప్తుల ననాప్తుల లెస్సఁ దెలియు టెటుల

తే. రాజలక్షణ మెయ్యది రాజ్యలక్ష్మి
శాశ్వతంబుగ నుండు టెసరణి రాజ
నీతు లెన్నివిధంబులు నిఖిల మెలమిఁ
దెలుపు మెంతయు నామది తేటపడఁగ. 48

మ. అనుడామంత్రివరేణ్యుడిట్లనియెనయ్యావింతగామీఁతెలుం
గనినీతిస్థితిధర్మరీతి గలదే కానిమ్ము నే విన్నయం
త నృపాలోత్తమ విన్నవింతు వినుమాదత్తావధానుండవై
ఘనసామ్రాజ్యసమాగమప్రకటసౌకర్యస్థితుల్ మించఁగన్.

తే. ప్రభుసమర్థత సకలకార్యముల కెపుడు
బలిమి నది వృద్ధిఁ బొందు నాప్తజనమంత్రి
వర్గబాంధవనిఖిలవిద్వత్కవీంద్ర
కృతసదాలోచనంబునఁ గృష్ణరాయ. 50

తే. స్వామ్యమాత్యసుహృత్కోశసకలరాష్ట్ర
దుర్గబలము లనంగ నెందును నృపాలు

నకును సప్తాంగబలములు నరవరేణ్య
వీనిఁ దెలియంగవలయును వేఱువేఱ. 51

తే. అధిప నిను మయ్య మఱియు సప్తాంగము లగు
రాజ్యవాహనవస్త్రాభరణములు ఘన
సారతాంబూలములు మొదల్ జనపతులకుఁ
దెలియవలె ననియును మదిఁ దేటపడఁగ. 52

ఆ. ధరణిసామభేదదానదండంబులు
మాయయును నుపేక్ష మఱి మహేంద్ర
జాలమును ననంగ సప్తమహోపాయ
ములను దెలియఁ దగును ముద మెలర్ప. 53

తే. బోఁటి జూదంబు పానంబు వేఁట జనుట
తిట్టుటయ హేతువుగను దండించఁ దలఁచు
టౌచితి దొఱంగి యనుచితం బైనవ్యయము
సేయుటయు నివి వ్యసనము ల్నాయవలయు. 54

ఆ. ధనముఁ బాఁతిపెట్టి దైవాలయము గట్టి
వనము వేసి పెండ్లి వడుగుఁ జేసి
ధరఁ దటాకతతులు ద్రవ్వించి పుత్త్రిలఁ
గాంచవలయు ధరణికాంతుఁ డధిప. 55

శ. సకలకవిరాజవిద్వ
త్ప్రకరము నితిహాసపరులు పౌరాణికులుం
బ్రకటపరిహాసకావళి
సుకరస్థితిఁ గొల్చి నృపతి సొం పొందవలెన్. 56

తే. సప్తసాగరపరివృతసకలధరణి
విలసితాష్టాదశద్వీపములను తనదు

ఘనతరయశంబును బ్రతాపగరిమ మెఱయ
నృపతి చెలువొందవలయు మనీషివినుత. 57

తే. సప్తకులపర్వతంబుల సప్తఋషుల
మహిమ లన్నియు వినుచు సంపదలు మీఱఁ
జక్రవర్తులచరితంబు సకలరాజ
పుణ్యకథలను వినఁదగు భూవిభుండు. 58

వ. మఱియు నాస్తిక్యంబు నప్రసాదంబు నాలస్యంబు మొద
లయినగుణంబుల నుపేక్షించుచు మంత్రంబుల రక్షించుచు
శుభకార్యంబు లొనరించుచు దుష్టనిగ్రహశిష్టపరిపాలనం
బుఁ జేయుచు సత్యంబు దప్పక యున్నమహీవరులకు
రాజ్యంబు సమృద్ధం బగు సమయోచితవర్షంబులు గురియు
సర్వసస్యంబులు మెఱయుభాండాగారంబులధనంబునెరయుఁ
గావున నీవు ధర్మస్థితిం బ్రజాపాలనంబు సేయు మనిన విని
యమ్మహీరమణుం డమ్మంత్రిపుంగవున కిట్లనియె. 59

క. గురుఁ డింద్రునకుం దెచ్చిన
సరణిఁ బహునీతి ధర్మశాస్త్రస్ఫురణం
బెఱిఁగించితి వెంతయు సు
స్థిరమతి నింతయుగ్రహించితిఁ మంత్రిమణీ. 60

తే. వీరనరసింహరాయలవారు మున్ను
పాలన మొనర్చు దేశముల్ ప్రబలదుర్గ
ములును సత్పుణ్యజనపదంబులును మేను
చూడవలయును మిక్కిలి వేడు కలర. 61

మ. అనుఁడమ్మంత్రివరేణ్యుఁడిట్టులనెనయ్యామంచికార్యంబుయే
లినవా రియ్యెడ నానతిచ్చినది మేలే మున్ను మీపెద్ద లే

లినరాజ్యవని వింత లెల్లఁ గనుట ల్నే విన్నవించం దలం
చినకార్యంబు తనంతనేపొడమె మీఁచిత్తంబున న్భావరా.

ఉ. నావుడుఁగృష్ణరాయలు మనంబు ఘనంబగు వేడ్కఁజెంద నా
నావిధకార్యనిర్వహణనైపుణి గల్గినధీరులం బుర
శ్రీవెలయంగ దిట్ట మొనరించి రయం బెసఁగ దిగంతర
ఖ్యాపరవర్తనం బెఱుఁగఁ జారులఁ బంచె సమంచితోన్నతిఁ.

ఉ. ధీరత నర్ధరాత్రమునఁ ద్రిమ్మరు నప్పురవీథులందు నె
వ్వారలు వింతరీతి గలవాక్కులు బల్కుదురో యటంచు వి
స్తారతమోదళద్రుచిసుజాగ్రదగ్రభుజాగ్రఖడ్గుఁ డై
తోరపువేడ్కతో నతనితో సరి రాఁ గలరే ధరాధిపుల్. 65

వ. వెండియు నమ్మహీరమణవర్యుం డొక్కనాఁడు.

క. కొలిచినవారలమం గల
కొలఁదికి నెక్కువగ బలము గూర్చిన సేనా
బల మధికం బగు ననుచుం
గొలువునకు న్వచ్చి మిగులఁ గుతుకం బలరన్. 66

తే. సంప్రతులఁ బిల్చి యెన్నిలక్షలకుఁ గలదు
రాజ్య మెన్నెన్ని గలవు దుర్గస్థలములు
బొక్కసంబునఁ గలధనభూషణాది
వస్తువులు నశ్వవేదండవర్గ మెంత. 67

క. నవముగ లెక్కలు దెం డని
వివిధగతుల నొరసి యొరసి విద్వాకరణా
ద్యవిభుఁ డాత్మర్షితరీతులు
వివరంబుగ వేఱువేఱ వివరింపుఁ డనన్. 68

తే. పురము గావించునెప్పు డమ్మునివరుండు
గూఁతీచినరూక తొంబదియాఱుకోట్లు
గురుమణివిభూష లొకనాల్గుకోట్లు గలవు
రాజదేవేంద్ర శ్రీకృష్ణరాయచంద్ర. 69

క. వినుఁ డీవఱకుఁ సింహా
సన మేలిననృపులు బొక్కసము గూర్చినసొ
మ్మెనయఁగ దొమ్మిదికోట్లకు
ను వైయున్నది ధరాతలాధిపతిలకా. 70

చ. ఎనుబదినాల్గులక్షలకు నెన్నగఁ గన్నడరాజ్య మందులో
నవుగ దేవదాయవసుధామరదాయము లెన్న నేల ని
ల్చినవరహాలకుఁ గణనజెప్పెద వెయ్యిజిరాగురాల కిం
పొనరఁగ లక్షవంతున మహోన్నతి నిర్వదినాల్గు వేలకుఁ.

క. ఇరువదినాలుగులక్షలు
కరికి న్వెయ్యింటిలెక్క గలనూఱుఘటల్
మెఱయఁగ ద్వాదశలక్షలు
వరహాల్ నిగ్గయముసుమ్ము వసుధాధీశా. 72

తే. భటులు వెయ్యింటి కెన్న నిర్వదియు నాల్గు
వేలుగా లక్షయర్వదివేలప్రజకుఁ
జెల్లు నల్బదిలక్షలు జీతమనఘు
యమర నేలేడిదోరల కీక్రమమె సుమ్మి. 73

వ. ఇవ్విధంబునకుం దగినచందంబున భవదీయభుజాపరిపాలి
తం బైనకృష్ణాకావేరీమధ్యస్థిత దేశంబునం గల నిఖిలశై ల
స్థలదుర్గంబుల కధిపతు లై తత్తద్దేశంబు లనుభవించుచుం

గొందఱునృపాలవరులు సింహాసనంబునం గొలిచియున్న వా
రని సంప్రతిజనంబులు విన్నవించి మఱియు నిట్లనిరి. 74

క. ఈలేఖప్రకారమునకుఁ
జాలఁగఁ జతురంగబలము సరిచూడఁ దగుఁ
వాలాయము కొలిచినభూ
పాలురదుర్గములఁ గాంచి పాలింపఁ దగుఁ. 75

తే. అనుచుఁ బలుకంగ విని తనయాత్మలోన
నగరికై జీతముగను లేఖ గణుతింప
నేమియును దెల్పఁగా లే దిదేమి యనుచు
నప్పు డప్పాజితోడ నిట్లనుచుఁ బలికె. 76

తే. అరయ నిటమీఁదఁ దగినకార్యముల కెల్ల
నడవవలసినయాలోచనక్రమంబుఁ
జేయు టెట్లున్న నతఁడు మీచిత్తమునకు
వచ్చినట్లనె నడచు సర్వంబు ననియె. 77

మ. అను డాకన్నడరాయశేఖరుఁడు రాయల్ నన్నుసింహాసనం
బునకుం గర్తను జేసెఁ గాపరిజనంబుల్ చాలస్వాతంత్ర్యవృ
త్తిన బ్రాబల్యముగాఁ జెలంగఁ గలరింతే యిప్పుడే నేమనం
గొనసాగంగలదేయటంచుమదిలోగూఢాశయంబొప్పఁగన్..

వ. అన్నగరశోధనార్థంబుగాఁ జనిన ట్లంతఁగపురంబు వెడలి త
త్పురంబున కనతిదూరంబున నొక్కదేవస్థలంబుఁ గని యం
దొక్కరుండునుం బ్రవేశించి స్థానికు లొసంగు పరిమళజలం
బులనాని తీర్థం బొనరించి తద్దేవతార్థంబు లగుప్రసాదం
బులుపయోగించి కృతాచమనుం డై పట్టణంబు చాయం
గనుంగొనుచు సుఖాసీనుం డై యుండు నంత. 79

మ. దొరయెచ్చోవసియించినాఁడొయనియెంతోవేగనల్దిక్కులం
దరయ న్వేగులవారిఁ బంపుచు రహస్యప్రాప్తి నొక్కండు ద
త్పరణిం దెల్ప నెఱింగి వచ్చునతనిందా దవ్వులం గాంచియ
ద్ధరణీనాయకుఁ డల్కఁ జెన్నొలయ నిద్రారీతితోనుండఁగన్.

ఆ. సన్నిధానమునకుఁ జని కృతాంజలి యైన
మంత్రివరుని: జూచి మనుజనాథుఁ
డిటకు మీాక లిప్పు డేమి వచ్చితి రన
భయము వినయ మెనయఁ బల్కె నతఁడు. 81

శా. స్వామీ వీరనృసింహభూవరసుధావారాశిచంద్రోదయా
శ్రీమత్కీర్తివిశుద్ధకాంతిజయసాంద్రీభూతచంద్రోదయా
భీమామన్మథమన్మథారినిభసంపచ్ఛౌర్యభాస్వద్దయా
ప్రేమల్ మీాఱఁగనన్నుగన్గొనుము పేర్మిం గృష్ణరాయాధిపా.

క. మీా రిట వచ్చుటయుంగక
నారయుచు న్నగరిలో రహస్యం బెఱఁగం
జారుఁ డొకఁడు మీావచ్చిన
దారిం దెలుపంగ విని ముదం బలరారన్. 83

తే. పౌరు లగుజను లెవ్వరి వార్త వినక
యుండునట్లుగ మృగయార్థ ముర్వీరమణుఁ
డరుగుచున్నాఁడు మీారలు నరుగుదెం డ
టంచు దొరలకుఁ బత్రిక లంపి యిటకు. 84

క. వచ్చితి మీాచిత్తమునకు
వచ్చినగతి నడచు సకలవైభవములచే
హెచ్చుగఁ బురిలోనుం డిట
విచ్చలవిడి వత్తురే వివేకనిధానా. 85

ద్వితీయాశ్వాసము.

తే. అధిప యివ్వార్త పర లెవ్వరైన వినిన
వైపరీత్యంబు గాదె సర్వంబు నెఱుఁగు
నట్టిధన్యులు మీర లి ట్లన్యజనుల
సరణి రాఁ జెల్లునే సాధుజనశరణ్య. 86

వ అనిన నమ్మహీశ్వరుం డతనిం గనుంగొని. 87

క. ఋతినఘటనఘటనసమ
ర్థత గలమీవంటిసత్పథానులు గలుగన్
మతి మా కేమి విచారము
సతత మొనర్తుము యథేష్టసంచారంబున్. 88

తే. తృణము మేరు వొనర్తుర ఋణములోన
మేరు వైనను దృణ మౌను మీర గాద
టన్న సాహూజికులకు సామర్థ్య మధిక
మగుట వసుధాప్రభువులభాగ్యంబుసుమ్ము. 89

మ. అను డారాయలవారితోఁబలికెనయ్యప్పాజియోస్వామి మే
మనఁగా నెంతటివారమయ్య భవదీయాజ్ఞావిలాసంబులో
ననువొంద న్భయభక్తుల న్మెలఁగినట్లు నం గృపం జూడు కొ
ల్చినవా రెచ్చటనైన భూపతులకు న్నిశ్చింత లెంచ్ఛ ధరన్. 90

తే. లలిఁ దృణగ్రాహి యైననీలమున కరయ
విలువ యధికంబు తృణ మని విడిచినంత
జాతినీలంబు గా దన్నసరణి ధరణి
ప్రభువులు పరిగ్రహించినప్రజలు ఘనులు. 91

ఉ. కావున మీ ప్రతాపమునఁ గాక సమర్థత వేఱె కల్గునా
దేవరవార లి ట్లనినఁ దెల్పుకొనంగ సమర్థ లెవ్వరో

భూవర మీర లేక్రియను బుద్ధిగఁ జెప్పిన నాక్రమంబునన్
దేవ సమస్తకార్యములు దీర్చెద రమ్ము పురమ్ము జేరఁగన్.
క. అని భయము నయము వినయం
బెనయం దెల్పుకొనునతనిహితవాక్యంబుల్
విని కృష్ణరాయఁ డిట్లనె
ఘనతరకారుణ్యగరిమ కడలుకొనంగన్. 93
ఆ. దుష్టనిగ్రహంబు శిష్టపాలనమును
జేయు మనుచు మీరు జెప్పినట్టి
నీతిరీతి నడుచు నియతికిఁ దగినమా
ర్గంబు గన్న వత్తు ఘనత నిపుడు. 94
చ. అన విని సాళ్వతిమ్మసచివాగ్రణి రాయలవారితోడ ని
ట్లనియెఁ బరాకు మీరలిపు డానతియిచ్చినదెంతయున్నిజం
బెనయఁగఁ గార్యరీతి యిదమిత్థ మటన్న ఘటించెద న్నవ
ద్ఘనతరదృష్టికి న్నిలుచుకార్యము లెయ్యవి రాజశేఖరా.
తే. అనిన రాయలు బల్కె నయ్యనఘుతోడ
గట్టికై జీత మిప్పుడు గట్టి చుట్టు
ముట్టి బెట్టుగఁ దురకలపట్టణములు
గొట్టి సాధించవలయు గగ్గోలుపడఁగ. 96
క. ధీమంతు లయినప్రభువులు
సామంతులబలముకన్న స్వంతము బలముల్
తా మెంతయుఁ గూర్చినచో
శ్రీమంతు లటన్ననీతిఁ జెప్పఁగ వినవే. 67
క. నా పిని యీమం త్రిశ్వకుఁ
డీవింత యి దెంత కార్య మిందుకుఁగా మీ

రీవిధమున రవలెనా
కావింపెద మీరు దలఁపుకార్యము లెల్లన్. 98
వ. అని యాక్షణంబ యాక్షితినాథుండు వీక్షించుచు నుండ
నయ్యుద్దండదండనాథుండు నిండుచాతుర్యంబు మెఱయ
సుధీచమత్కారంబు నెరయ సకలజనంబులకు భయంబు
నెఱయ రయంబున నయం బెనయుచందంబున ధర్మంబు
దనరునందంబున డెందంబున నమందానందంబు క్రందు
కొన నెంచెందుఁ గలధరాపురందరులం బిలువం బంపి
చతురంగబలంబుల నెన్నిక జూపించి లెక్కకున్ మిక్కిలి
యెక్కువ యగునకొక్కలండికిం దగినరొక్కంబులు గ్రక్కు
నం గొని బొక్కసంబుల గ్రిక్కటీయ నుంచి మించి బహు
దినములనుంచి యనుభవించిన దేశంబు లెంచి మంచి
దొరల మంచిదొరలు పెక్కాచారంబుగ సారంబు గల నే
రంబు పరిహరించిన ధనంబులు తిరుగఁ దెమ్మనిన నమ్మను
జపతులు సొమ్మును రిమ్మగా ఘనమ్ముగ గంధసింధురస్తో
ధవ సముద్భట భటవ్రాతంబునడుకట్టునం గట్టికొను దట్టం
బులయిన వేడండంబు లేనూఱును, పదిరెండువేలు కాండ
ప్రకాండంబులు, ప్రచండశౌర్యదోర్దండు లగునఱువదివేల
భటుల, చటులగతి నేలుమేలుగలనృపాలుర నగరివశంబు
జేసినం జూచి మెచ్చు విచ్చలవిడి బహుమానంబుగ మెచ్చు
గలపచ్చరామెచ్చు రాణించు హెచ్చువిలువకడెంబులు
కపురంపు విడెంబులు జాంబూనదాంబగంబు లొసంగి
చతురంగబలంబులు గొలువ నై రావణోపమానం బయిన
దంతావళంబు సమారోహణంబు గావించి యమ్మంత్రిమా

ణిక్యంబుతోడం గూడి నిజరాజధానిం బ్రవేశించి యందఱి
నిజనివాసంబులకుం బంచి యప్పంచశరదూపరేఖావిరాజ
మానుం డగు వీరనృసింహరాయకుమార కుమారవిక్రమా
భిరామ కృష్ణరాయమహీమహేంద్రుండు కొలు వుండి
వెండియు నొక్కనాఁడు. 99

తే. తలఁచినట్లనె చతురంగబలముఁ గూర్చి
ధరణి నఘటనఘటనచాతురి చెలంగె
సాళ్వతిమ్మరసయ్యకు సాటి యైన
మంత్రివర్యుండు గలఁడె యిమ్మహిని రహిని. 100

క. ఘనుఁ డీయన సవరణచే
సినగజహయములక్రయంబు చింతింపంగా
వినుఁడీ నలుబదిలక్షుల
ధన మౌరా యింతమహిమ ధరణిం గలదే. 101

క. అమరేంద్రునకు బృహస్పతి
యమరిచినటులం బ్రభుత్వ మమరెఁగదా నేఁ
డమరపుప్రభువులు గొలువఁగ
నమరుదరికృపానిధి నలరఁగఁ గలిగెన్. 102

మ అన నప్పల్కులకు న్సభాసదులు మేలాహా సెబాసయ్యభూ
జనరత్నాపరుఁ డౌనరేంద్రునకు రాజత్వ్రాష్ఠిమ మీరుమం
త్రనిగూఢాశయమంత్రిరత్నము కరస్థం;బైనవక్రార్థతా
రిన్నృపాలాహిభయం బొనర్చుటరుదే శ్రీకృష్ణ రాయాధిపా.

చ. కరచరణాదు లందఱికిఁ గల్గినయంతటనే సమర్థత
మెఱివడిఁ గాంచ నేర్తురె మనీషివరుల్ ధరలోన నెవ్వ రి

కఱణి ఘటించుచుం గృతయుగంబునఁ ద్రేతనుద్వాపరంబు
నందరయఁగ సాళ్వతిమ్మసచివాగ్రణికి న్నమమంత్రి కల్గునే.

క. ధరలోన మంత్రిరత్నము
నరనాథుఁడు సంతరించినఁ మణితురగ
ద్విరదవధూజనముల వి
స్ఫురితగతిఁ గలుగఁ జేయు బుద్ధిప్రౌఢిన్. 105

క. వినుపంచలోహములలో
ననుబంగారంబు హేచ్చనందగునటులన్
మనుజులలో సామర్థ్యం
బెనసినసద్బుద్ధిమంతు నెన్నఁగ వలయున్. 106

ఆ. శతసహస్రసంఖ్యజనులలో నొక్కఁడా
గుండుఁ బండితేం ద్రుఁ డుండు టరిది
వక్తయైనవాఁడు వర్ణింప వేవేలఁ
గలుగు టరిది దాత గలఁడో లేఁడో. 107

క. అనునట్టిరీతినీతిన్
ఘనవాగ్జాలతయు సకలకార్యధురీణ
త్వనిరూఢియుఁ గలమంత్రులు
జననాథునికరుణ గలుగ జగతిం గలరా. 108

క. అని యయ్యమరసు మొదలుగ
జననాథునితోడ నాప్తసరసోక్తితుల్
దనరఁగ బలుకుచు నుండఁగ
ననుపమగతి గూఢచారుఁ డాసమయమునన్. 109

ఉ. వచ్చి విజాపురిం గలుగువార్తలు దెల్పఁ దొణంగెభూవిభుం
డచ్చటిమందియున్ మిగుల నద్భుతమంది వినంగ నెంతయున్

హెచ్చరి కయ్య స్వామి ధరణీశ పరాకు పరా కటంచు భా
స్వచ్చతురో క్తివై భవవిశాలసుధీయుతుఁ డై చెలంగుచున్.

పంచచామరము.

నిజాముశాహవారలుఁ మనీషశేషతుల్యు లౌ
వజీర్లు గల్గుగోలకొండ వారిభూరిమంత్రులున్
గజాధినాథుపేర చాలఁ గాగిదమ్ము లంపుచున్
విజాపురమ్ములోనఁ గూడి వేడుకల్ దలిర్పఁగన్. 111

క. ఒద్ద న్వేంకోజి యనాఁ
దద్దయుఁ బెద్ద యనఁ దగినదాదోజి యనా
నిద్దఱుమంత్రులు నొండొరు
లొద్దికమై రాత్రి పగలు నూహల్ మిగులన్. 112

ఉ. వీరనృసింహరాయమణి వేడుకతోడుతఁ గృష్ణరాయలం
గోరికమీఱ రాజ్యమునకుం దొరఁ జేసినఁనాటనుండియున్
వీరుఁ డతండు శాత్రవులవెంటఁబడంగఁదలంచు టెంతయున్
గౌరవమొప్పనచ్చటిముఖాములువ్రాయదొణంగి రెంతయున్

క. సింహాసనముల నరపతి
సింహావళి కధిక మహిమఁ జెన్నొందె సుమీ
సంహృతదుశ్శీలుం డగు
నంహోహారుఁ డైనవేంకటాద్రీశుకృపన్. 114

తే. అనుచు నొకకొంద టెక్కువ యనఁగ నేమి
యనియును సమంబె యనుచు ననోన్యకలహా
మంది క్రమ్మఱఁ దెలివంది యధికుఁ డెందు
నరపతి యటంచుఁ బలికిన నయ మెసంగ. 115

ఉ. ఎక్కడ జూచిన న్సురమునీశ్వరమందిరశై లపంక్తు లే
దిక్కునఁ గన్గొనఁ ధరణిదేవనివాసమహాగ్రహారముల్
మిక్కుటమౌనదు ల్గలుగు మేదినిఁ బ్రోచునరాధినాయకుం
డెక్కడ యీతురుష్కవిభు లెక్కడ రాయలతోడసాటియే.

తే. నరులలోన నరాధిపస్మరణ మెనయు
నతఁడు నే నని భగవంతుఁ డనినవాక్య
మెఱుఁగరె తదంశజుండు శ్రీకృష్ణరాయ
లెంచి చూచిన సామాన్యనృపుఁడె మహిని. 117

ఉ. కాదన నేల కాఁగలుగు కార్యములౌనె గదా యిదెంతయున్
మోదమెలర్పఁగా నిపుడు ముందుగఁదెల్పుట మేలటంచున
య్యేదులవాహినితో దెలుపనెంతయు నద్భుతమంది వారితో
వాదములాడుచుంగినిసివాడనియెఁదురహంక్రియార్భటిన్

శా. ఆసింహాసన మేలునట్టినృపు లాహా తొల్లి శౌర్యంబుతో
నీసీమ ల్దిలకింప నేర్చిరె మఱేమీ కృష్ణరాయండు నేఁ
డాసఁ బచ్చినవచ్చుగాని భయమే యస్మన్ని రాఘాటఘో
టీసంఘంబులనుంగల న్నిబువఁగా ఢిల్లీశుఁడున్ శక్తుఁడే.

తే. అనుచుఁ బ్రజ మెచ్చుఁగాఁగ బాహ్యమునఁ బలికి
యంతరంగంబులోఁ జాల నళుకుఁ జెంది
బెగ్గడిల్లుచు జాబు లంపించె గోల
కొండకు నిజాముశాహనకు న్మహీశ. 120

శా. ఆమూఁడింట్లదునీలు నేక మగుసాహార్దంబుతోఁ దావకీ
నామేయస్థిరకార్యనిర్వహణశౌర్యారూఢి విన్నంత నే
సీమఁ దుర్గములందుఁ గోటలను విస్తీర్ణస్థితిఁ ధాన్యపు
సామగ్రు ల్సమకూర్ప నెంచిరి నితాంతస్వాంతచాంచల్యులై.

ఉ. సాలవిశాలసాలఘనజాలనులం దగు కొత్తళంబులం
జాలగఁ జాలుగా జబురుజంగి పిరంగులు నాదిగా దిగా
భీలగతి స్ఫుటింపుచును భీకరు లైనవజీర్ల నిల్పుచుఁ
హాళి మెయిం జరించెద రయారె భవజ్జయధాటి కళ్ళుచుఁ.

తే. ఎఱుక గలవారితరబడి నేఁగునపుడు
కరముల సిఖాలు జేసి ముష్కరతురుష్క-
లవలఁ బొ మ్మని కొత్వాల కప్పగింతు
రచ్చటికిఁ జేరఁ బరులకు నలవి గాదు. 123

తే. మద్యపానులు నున్మత్తమానసులును
విప్రజనదేవతాస్థలవిముఖు లగుటఁ
దావకీననితాంతయుద్ధమున కెదిరి
పోరఁగా లేరు తురకలు భూవరేణ్య. 124

క. అని విన్నవించుసమయం
బున గజపతిసీమఁ జూడఁ బోయినచారుల్
జనుదెంచి ప్రణతు లై యి
ట్లని తెల్పం దొడఁగి రచటివృత్తాంతంబుల్. 125

చ. జయజయ కృష్ణరాయనృపచంద్ర పురందరభోగసాంద్ర మా
దయను గళింగదేశవసుధాపతివర్తన మెంతయుఁ మహా
రయమునఁ గాంచి వచ్చితిమి రాజవరేణ్యుఁడతండు సంతత
ప్రియకరుఁడా శ్రితావనగరిష్ఠగుణాభరణుండు చూడఁగన్.

సీ. కుందబృందనవారవిందముల్ జెన్నొందు
యంద మాపొందళ్ళుచందువాలు
పచ్చడాల్ పెచ్చు రాగచ్చు రాణించుడాల్
ముచ్చట ల్గించ మేల్మచ్చగములు

కల్వరా చెల్వరా విల్వ రాణించు క్రొం
జల్వ గాజిలుగొప్పచప్పరములు
నిందిరామందిరానందరాజన్మహా
మందిరాదికగృహాళిందములును
తే. నెందుఁ గనుఁగొన్నఁ గన్నులవిం దొనర్చు
నౌర గోదావరీవారిపూరవర్ధి
తామితారామసర్వసస్యాభిరామ
నవ్యగుణధామ యాజగన్నాథసీమ. 127

తే. అలజగన్నాథునిప్రసాద మఖిలజనులు
సృష్టిదోషంబు లేక భుజింపవలయు
నమ్మహావైభవంబు బ్రహ్మాదులకును
సన్నుతింపఁగ శక్యమే జనవరేణ్య. 128

ఉ. ధీయుతుఁ డాసుకుందగజదేవు నిరంతర మెంతయుఁ జగ
న్నాయకులన్భజింపుచుజనంబులఁబ్రోచుచునుండియొక్కనాఁ
డాయతసౌధమంటపమునందు నిజాశ్రితు లెల్లఁ గొల్వఁగా
శ్రీ యలరంగ సింహమణి చిహ్నితపీఠమున న్వసింపఁగన్.

ఉ. అల్లనిజాముశాహసచివాగ్రణి యిట్లనె నాన్నృపాలుతోఁ
జెల్లుగఁ గృష్ణరాయన్నృపశేఖరుఁ డన్యన్నృపాలచిత్తముల్
ఝల్లన గోలకొండయు విజాపురముఁ బెదరఁ జనావళుల్
భూల్లన డాడివచ్చుపలుకుల్ బలుకంగ దొణంగిరయ్యెడన్.

క. అలవిజయనగరిలోనం
గలవీరులమంత్రివరులు కాగిదములలో
పల వ్రాసి యంప దొణఁగిరి
తిలకింపఁగ నబ్రమాగతిం బ్రభుచంద్రా. 131

క. ఆకర్ణాటకభూవరుఁ
డాకృష్ణకు నవల వచ్చినంతనె తురకల్
ప్రాకటహాయథాటీగతి
భీకరముగ నెదిరెదరు గభీరస్ఫురణన్. 132

తే. ఆముదాపురపర్యంత మైన నిప్పుడు
మించి రాఁగల్గునతఁడు సమంచితగతి
మీరు మీదుర్గసీమల మేర మీఱి
రస్తు సామగ్రి లుంచిన శిస్తు గాదె. 133

తే. అనిన గజపతి యొక్కింత నాత్మ నెంచి
యలజగన్నాయకులె మాకుఁ గలఁ డటంచు
శత్రుభీకరమూర్తు లౌక్షత్రపాత్ర
వరులతో మంతన మొనర్చి వరుసతోడ.

క. సరగునఁ దమదుర్గస్థల
వరభూములయందు సకలవస్తుప్రతతుల్
పరిపూర్ణస్థితి దనగం
గరితురగభటాళు లుంచె గాఢస్ఫురణ. 135

శా. భూనాథోత్తమ యొక్కవింత గల దాభూభర్త గోదావరీ
స్నానార్థం బరుదెంచువేగుఁ గని కొండం గల్గుపాశ్చాత్యనీ
రానీకంబులు జుట్టుముట్టుటయు శౌర్యస్ఫూర్తి శోభిల్ల వే
గాన నల్గురుక్షత్రియుల్ గణఁగి వీకంగూల్చిరమ్మూఁకలన్.

మ. అదియుంగాక మహావిచిత్రములు దేవాయొక్క పాత్రుండుబు
ట్టిరమాఖడ్గహతిఁ మహీరుహముఖండించెఁ మహాధ్వర్యసం
పదభూతిందుమికించెనొక్కడుఘునాంభస్సేతుమధ్యోర్వియా
సదయుండెంతయు మెచ్చివారికొసగెన్సద్భూషణవ్రాతముల్.

తే. అలపదార్థురాజులే యిలను వేడ్క
నిట్టిక్షత్త్రియపాత్రులై పుట్టిరొకొక్క
కా దనిన నింతదోస్సారగరిమ గలదె
కృష్ణరాయక్షితీంద్ర సత్కీర్తిసాంద్ర. 138

ఆ. విన్నకన్న కొన్ని వింత లెంతయు మీకుఁ
దెలుప వలయుఁ గానఁ దేటపడఁగ
విన్నవించినార మిన్ని యాకర్ణించి
కొంచె మనక చిత్తగించవలయు. 139

వ. అని యివ్విధంబునఁ దెలుపుచారుల వాక్యంబు విని యద్భుతంబున నమ్మహీరమణుండు బహుమానం బొనరించి వారలం బఁచి యప్పాజి మొదలగు మంత్రులఁ గాంచి సమంచిత ప్రకారంబున నిట్లనియె. 140

ఉ. దిక్కులఁ గల్గువార్తలట తేటపడ న్వినినట్ల యయ్యెఁగా
నిక్కడ సేయఁగల్గుపను లెయ్యవి తెల్పుఁడటన్న నెంతయున్
మక్కువతోడ నిట్లనిరి మంత్రిశిఖామణు లాన్మపాలుతో
వాక్కులకంఠకంఠికరవల్లకిసల్లలితోక్తివైఖరిన్. 141

తే. వీరనరసింహరాయకుమార నీదు
పేరు విన్నంత గజరాజు బెగ్గడిలఁడె
యిల జగన్నాథభక్తుఁడై వెలయునతని
నెలమి దయసేయఁ దగు నీకుఁ గృష్ణరాయ. 142

క. దేవబ్రాహ్మణభక్తి
ప్రావీణ్యము గనినయతనిబంధుత్వమునన్
భావింపుము సత్కీర్తుల
తివిగ నెదిరింపుమయ్య ఢిల్లీశ్వరుతోన్. 143

ఉ. నావుఁడుగృష్ణరాయనరనాథుఁడుమంత్రులమాటకెంతయున్
భావమునం జెలంగి నిజబంధుతతిం బిలిపించి మేటిసం
భావనఁ జేయుచున్ ఘనతఁ బంతిని విందొనరించి సర్వసే
నావళితోడఁ గొల్చినధరాధిపవర్యుల గారవింపుచున్. 144

చ. మెఱుగుకడెంబులుందళుకుమించినకంఠసరుల్ దురాయుల్
సరిపెణలుం గరంబులును నాల్గునగల్ చరణాంగదంబులుం
దురగములాదిగాఁగ దయతో బిరుదుల్ వెలయంగనిచ్చెనం
దఱికి నృపాలశేఖరుఁ డుదారముదారచితో క్తివై ఖరిన్.

మ. పురసంరక్షణదక్షు లౌజనులకున్ బుద్ధిస్థితుల్ దెల్పి భూ
సురసందర్శితదివ్యలగ్నమహిమల్ బొల్పొంద నందంబుతో
స్థిరశౌర్యోన్నతిజృంభమాణగరిమన్ దిగ్జైత్రయాత్రామతిన్
వెరవొప్పం బురిచెంతలన్వెలిగుడారేయంగఁబంచెన్వెసన్.

ఉ. పంచి సమంచితస్థితి సభాసదుల న్వినిలసత్కృప న్వినిలో
కించి ధరామరేంద్రులకుఁ గీర్తిచెలంగ సమస్తవస్తువుల్
మించినవేడ్క దానము లమేయగతిన్ ఘటియించి విస్ఫుర
త్కాంచనభూషణావళితదివ్యతిరంజితదివ్యమూర్తియై. 147

చ. వరమతి సద్గుణప్రకటవైభవనిర్జితశారదాంబ యా
తిరుమలదేవి కప్పురపుదీవెనవీడె మొసంగి పంపఁగా
నరవరమౌళి దివ్యశకునమ్ములు గన్పడ భద్రదంతిపై
సరగుననెక్కి-ఛత్రమును చామరము ల్తనియంగనెంతయున్.

సీ. అనవద్యచిత్రవాద్యస్వనంబులతోడ
భేరీవిరావము ల్భూరుకలఁగ

గంధేభఘీంకారఘనతరధ్వనితోడఁ
దురగహేషారవస్ఫురణ మెనయ
వరభూసురాశీరవప్రభావముతోడ
వందిమాగధశబ్దబృంద మొనర
సకలాభరణపంక్తి చకచకద్యుతితోడఁ
సురుచిరాయుధదీప్తి సొబగు మీఱి
తే. సరసమన్నీలు దుముదార్లు చతురవితత
సకలసేనాసమేతు లై సందడింప
రమణఁ జెలువొందు రాజమార్గమున వచ్చె
రమ్యగుణపాళి శ్రీకృష్ణరాయమౌళి. 149

తే. అతనిమహిమకుఁ జాల నబ్భుతము నొంది
విరులవానలు గురియించు వేల్పు లనఁగ
విమలసౌధాగ్రములనుండి వేడు కలర
నేసజల్లిరి పురిలోనిచెలువ లపుడు. 150

151

వ. తదనంతరకథావృత్తాంతం బెట్టిదనిన.

క. దివిజేంద్రతనయహరణా
రవిసుతసంరక్షణాతిరాజత్కరణా
ప్రవిమలవాల్మీకివచః
కవనస్తుతిభరణకీర్తికలితస్ఫురణా. 152

ఉ. రావణకుంభకర్ణరణరంగమహాంగణలీఢగాఢబా
ణావళిదీప్తిరాజితదిశాంతరశాంతిరనైకవిస్ఫుర
ద్భావసమాధిగమ్య నిజభావనిరంతరసంశ్రితావళి
శ్రీవిభవప్రదానచణసిద్ధభుజోత్థ మహీధురంధరా.

భుజంగప్రయాతము.

విరాజత్సదార్ద్వటివేంగటేమాధీ
శ్వరస్తుత్య సన్నీతవైరిప్రభావా
ఖరారీ కుభృత్కన్యకావర్ణనామా
శరశ్చంద్రికావాససన్మందహాసా. 154

గద్యము. ఇది శ్రీమదోరుగంటి కాశీపతిసద్గురురాజయోగీంద్ర చరణారవింద మనోవిహార నిరంతరానందకర రాజయోగ సామ్రాజ్యలక్ష్మీదురంధర స్వస్వరూపానుభవసంపన్నజ్ఞానప్రసూనాంబికా కాళహస్తీశ్వరకరుణాకటాక్షవీక్షణప్రసాదాసాదితకవితాచమత్కార ధూర్జటిపౌత్ర కాళయామాత్య లక్ష్మ్యంబికాదత్త పోలనమంత్రిగుర్వమాంబికా కుమార ధూర్జటిప్రణీతం బైన శ్రీకృష్ణరాయవిజయం బనుమహా ప్రబంధంబునందు ద్వితీయాశ్వాసము.

శ్రీ రస్తు.

కృష్ణరాయవిజయము.

తృతీయాశ్వాసము.



చినవేంకటరాయ ధ
రాచక్రేశ్వర మనోబ్జరాజదభ్రంగా
యాచతురాసనవినుత
ప్రాచుర్యగుణాలవాల రామ కృపాఢ్యా. 1

వ. అవధరింపుము. 2

క. ఇటువలెఁ బురంబు వెలువడి
పటగృహామున నిలిచి ఘనశుభ ప్రదవేళం
జటులచతురంగసేనా
ర్భటు లెసఁగ న్నడిచె దిశలఁ బ్రతిరవ మడరఁగ. 3

మ. చని ప్రాగ్దక్షిణపశ్చిమోత్తరవిదిగ్జాలంబునఁ వైరివీ
రన్నపాలావనిఁ జుట్టుముట్టికొని యారాజ్యంబునం గల్గుగో
ధనము ల్గొందఁతీమూఁక లాఁగినను మాద్యల్లీలతో సర్వసై
న్యనిరూఢిం దదధీశు లెంతయును జన్యప్రౌఢిమం గ్రమ్మినఁ.

సీ. రట్టితది క్కటనట ల్పెటపెటార్భటులతో
ఘోరమైనతుపాకిగుండ్లచేత
దవ్వుదవ్వున హెచ్చి రివ్వురివ్వున వచ్చి
ప్రసరించు రాచూరిబాణములను

పెల్లుగా వెస జిత్తజల్లుగా వెదజల్లు
పెంపరుల్ బెంపారునంపగనుల
ధాటీగతి నటింప మాటికి సూటిగా
నాటుకొ్కబల్లెంపుటీటిగముల
తే. నటిమి తటిమిన భయమున వితిగి జరగి
నిజబలంబులధాకకు నిల్వలేక
శరణు జొచ్చినవారలఁ గరుణఁ జూచి
యచటిదుర్గస్థలంబుల నాక్రమించి. 5

వ. అనంతరం బొక్కహురుమత్తున నుమ్మత్తూరు శివసముద్ర
స్థలంబుల నెసంగు గంగరాజునొడయల నోడించి తదీయ
స్థలంబున నాణెంబులు, బలియించి శ్రీరంగపట్టణంబు నిరీ
క్షించి యక్కడినుండి గ్రక్కున నెక్కటిమూఁకల వెక్కసపు
బదాక్రమక్రీడల దిక్కులు గ్రక్కదల సంకులసంరంభసైన్య
నాయకుం డగు సంకులనాయకునిం గటాక్షించి చంచత్పా
తాపంబు మెఱయ రయంబున విజాపురంబు గడిదుర్గంబుల
చాయం జనుదెంచుసమయంబున. 6

ఉ. శ్రీల వెలుంగునానృపతిశేఖరుదాడికి నిల్వ కెంతయుఁ
జాలినిఁ బొంది యచ్చటిరసాతలనాయకు లాత్మలఁ మహో
దోళనమంది కోటలును దుర్గములుం గయికొ్మ్మటంచు ను
ద్వేలభయంబున న్మరణు వేడుచు కానుకలిచ్చి మ్రొక్కినఁ. 7

క. శరణాగతరక్షణఘున
బిరుదాంకుఁ డతండు వారిఁ బ్రేమం గనుచుం
గరుణించి తత్పురంబుల
నెఱయం దనబలము లుంచి నిండినవేడ్కన్. 8

వ. ఇవ్విధంబునఁ బ్రతిదినప్రవర్ధమాన శౌర్యధైర్యధురీణుండగు నమ్మహీమండలాఖండలుండు తొంటి రఘుమహారాజుచందంబున నిఖిలరాజులు తనకు హస్తగతంబులు సేయు నాదవని ముదుగల్లు రాచూరు మొదలైన మహాస్థలంబుల నిజబలంబు లుంచి మించి గోలకొండపురంబుపైనుద్దండవేదండకాండభటప్రకాండంబులతో నురువడించు నవసరంబున. 9

ఉ. ఆగజవాజిబృందముల కాభటకోటుల కాన్యపాలుబా
హాగురుశౌర్యధైర్యముల కాత్మ గలంగుచు విన్నమాత్రనా
హా గణుతింపశక్యమె యహార్నిశముఁ భయమందియుండిర
య్యాగరనాముదానగరియందు విజాపురి గోలకొండలోఁ.

తే. లక్షగుఱ్ఱంబుతోడను లక్షణంబు
మెఱయ బీరాన మూఁడిండ్లతురకదొరలు
కృష్ణవేణికి నీవలఁ గృష్ణరాయ
నృపున కెదుగుగ జనుదెంచి నిలిచి రపుడు. 11

చ. నిలిచినవార్త వేగరులు నిక్కముగాఁ దనమ్రోలఁ దెల్పినఁ
జెలఁగి భళీ తురుష్కతతిచెంతకుఁ జేరినయంత వచ్చెనే
కలఁగి తొలంగి పోయెదరుగాక మదీయబలంబు ముంగలఁ
నిలువఁగనేర్తురేయనుచునిశ్చలధైర్యమునన్ వెలుంగుచుఁ.

తే. అపుడు కొలువయి కొలిచినయమరనాయ
కులను మన్నింప నందఱిఁ బిలువ నంపి
సకలబహుమానము లొనర్చి జనవరేణ్యుఁ
డల్లఁ తురకలవృత్తాంత మెల్లఁ దెలుప. 13

మ. విని యాభూవరకోటిలోన ఘనదోర్వీర్యప్రభావుండు బం
ధునృపాలప్రబలుండుయుద్ధములయందుఁ స్వామికార్యంబునం

దున యజ్ఞుండగు పెమ్మసానికులచంద్రుండైన యారాయలిం
గన్నృపాలాగ్రణి బల్కి సంగరకలాకౌతూహలాయత్తుఁడై.

చ. తురక లనంగ నెంత పటుదోర్బలలీల వధింతు వారలఁ
గుఱుతుపడం గుడార్లు దెగఁగోసెదబొఁజులలోఁ మెలంగెదఁ
నరపతిచంద్ర యెంతయుఘనంబుగ దేవరవారిసొమ్ము ది
న్నఋణము దీర్చుకోఁగలిగెనఁ గృపఁజూడు మటంచుఁ
బల్కినఁ. 15

తే. అప్పుడు సభలోనఁ గలిగిన యఖిలరాజ
సుతులు మన్నీలు మిగుల నద్భుతముఁగాఁగ
ఘనతరస్థైర్యశౌర్యము ల్గనపడంగఁ
బల్కి రెంతయు సంతోషభరితు లగుచు. 16

క. ఆనృపమణిపర్యంతము
రానిత్తుమె శౌర్యమహిమ రంజిల నిదిగో
పూని విరోధుల గెల్తు మ
మానపరాక్రమధురీణ యుర్వీరమణా. 17

సీ. గుదులుగుదుల్ గాఁగ గ్రుచ్చియెత్తుదుముగా
పెల్లుగా వాలారుబల్లెములను
చేబల్మిచేఁ గ్రమ్మి చిమ్మివైతును గదా
నోట దంటుకొనంగ నీటిమొనల
తెంపుతో గుంపులై తెగ నేయుదుము గదా
తఱుచైన శరపరంపరలచేత
జముడాడి యని తోచ జముడాడి పోటులు
గూలఁద్రోతుము గదా ఘోరలీల

తే. కరుల హరుల ధరాస్థలి దొరల దొరల
ముష్కర తురుష్కహరుల ధానుష్కవరుల
చెలికుతుంటలరీతిని నలిక గల్గె
కరముల కరమ్ము గల్గుఖడ్గముల గముల. 18

క. అని కొలిచిన వారందఱు
ననుపమశౌర్యములు మెఱయ నాడినమాటల్
విని యాభూమీరమణుఁడు
ఘనతరకౌతూహలంబు గడలుకొనంగన్. 19

తే. మీర లందఱు నటువంటిశూరవర్య
లౌర కావున మాకు విచార మేమి
కార్య మొనరించి జయలక్ష్మిఁ గాంచుఁ డనుచు
వీడెము లొసంగె వేఱ్వేఱ వేడ్కమీఱి. 20

తే. అటుల సమ్మానములు గాంచి యఖిలనృపులు
రణసముత్సాహములు మది రంజిలంగ
విభవ మలరంగ నవ్వేళ విశదలీల
శిబిరములు జేరి సుఖనిద్రఁ జెంది రంత. 21

క. ఆవృత్తాంతము చారుల
చే విశదముగాఁగ విని వజీరులు ముగురున్
భావంబుల నాలోచన
గావింపుచు భయము జెంది కళకళపడుచున్. 22

చ. కొలఁది యెఱుంగ కిట్లు మనగుట్టుపుఁ బొఁజులతోన కృష్ణ కీ
వల నిటఁ జొచ్చి రాఁదగదు వచ్చితి మెక్కడ బోవవచ్చు నీ
వలనృపమాత్రుఁడే తలఁప వారిజనాభునియంశజుం డతం
డలిగిన నెంతవారలకునైన రణం బొనరింప శక్యమే. 23

తే. లక్షులకొలంది భటజను లక్షయప్ర
తాపథారేయు లాన్మపో త్తమునిఁ గొల్చి
యేకమనమున నున్నవా రెంచి చూడ
లక్షగుల్మంబు గాదె బలంబు మనకు. 24

తే. ఏనుఁగులు వేయి బొందిలీ లెంచి చూడ
లక్షపెండారు లొకలక్షలక్షతురక
లిచటిబల మాన్మపాలున కెంచ భటులు
నాఱులక్షలు హరు లర్వదాఱువేలు. 25

తే. వఱులుకరు లొక రెండువే లరసి చూడ
రాజులును వెలమలుం గమ్మప్రజలు ఘనులు
గలుగురాయలతోఁ బోరి గెలువ మనకు
వశమె యైన ఖుదా యున్నవాఁ డటంచు. 26

క. తమతమ హెచ్చరికలతోఁ
గమకంబున నుండి రంత ఘనతరశౌర్య
క్రమమున నుభయబలమ్ములు
సమరమునకు మొనసె నప్పుడు జనములు బొగడఁగ. 27

సీ. నడయాడుకొండలవడువున వేదండ
తండంబు లొండొండ మెండుకొనఁగఁ
గడలితరంగల బెడగాగుచందానఁ
గాండప్రకాండముల్ కడు నటించ
వెదురుగుంపులె వెల్లివిరిసిన ట్లేతెంచె
ననఁగ బల్లెము లీఁటె లతిశయించ
నంచ లంబరమున మించిన ట్లంచిత
చ్ఛత్రచామర సితచ్ఛాయ లలర

PAGE MISSING

PAGE MISSING

క. ఆదండధరుఁ డటంచున్
గోదండధరు ల్గలంగఁ గుటిలారిమహా
వేదండతతులఁ గూల్చెన్
వేదండ నిజాప్తసృపులు వేడుకఁ జెందన్. 35

క. ఘనశరతతులం దనసా
ధనగతుల న్విసరి రిపులు తల్లడిలఁగ హా
త్తినరయమునఁ దటుముచుఁ గ
త్తి నతఁడు దేరిజపుత్రాళ్ళ్ దెగఁగోసి వెసన్. 36

వ. అట్టహాసంబు జేయునతని బెట్టిదంపుదిట్టతనంబు నడుజిట్టా
డుచు గుట్టుచెడి యట్టట్టు మెదలం గూడకతట్టింబడినపులుఁ
గులగతి గొట్టుమిట్టాడి పట్టపుదొరలు దెరలుం జూచుసమ
యంబున రయంబున నవ్విధంబు గనుంగొని కృష్ణరాయ
ధరానాయక హరిసాయకుండు చండశౌర్యంబున సుద్దండ
వేదండసమారూఢుం డగుచునుభయ చామరచ్ఛత్రమరకత
కేతనప్రభలు వెలయ నటువ దేను వేలగుజ్జింబులు నాటులఁ
లపదాతివర్గంబు నిమ్నోన్నతంబు నేనుంగులుం గొలువ
నొక్కనిబ్బరంబున సింహనాదంబులు రోదోంతరంబులు
నిండం దటుముచు, జయభేరికాతాడనంబు గావించ ని
యోగించిన. 37

మ. జలధు ల్భూర్ణిలె దిక్కరు ల్దెదరెఁజాంచల్యంబునొందెఁధరా
స్థలి ధాత్రీధరసంఘము ల్గదలె పాతాళంబు స్వర్లోకమున్
గలఁగెఁ శత్రుభయంకరప్రకటదోర్దర్వస్కరత్కృష్ణరా
యలసద్భేరిధణంధణస్వనము లాశాంతంబులం బర్వఁగన్.

తే. ఆటుల జయభేరికారవం బతిశయించఁ
జెలఁగి చనుదెంచునతనికోల్తలకుఁ గాఁగఁ
జెదరి బెదరి కలంగి కక జెదరి తోలఁగి
గచ్చువిచ్యయ్యెఁ బారశీకవ్రజంబు. 39

వ. అయ్యవసరంబున. 40

ఉ. వాహినిఁ గూర్చి నీవు శరపాళి విరోధుల ముంచితౌ నృపా
వాహినులందు నెన్నఁదగువాహినిగానె భవత్సహాయ నై
యీహరుల శార్తినలయించెదఁజూడుమటంచు నెంచెనో
నాహరినీలనీలసలిలావృతిఁ గృష్ణయు నిండె నెంతయున్. 41

క. కొండలము మిగుల మదిలో
నాందోళన మంది తురక లకట ఖుదా నే
మందము సీమలకుం జను
టందము గా కిచట నిల్వనగునే మనకున్. 42

ఆ. ఎందుఁ జనఁగ రానియిక్కట్టు ప్రాపించెఁ
గృష్ణ రాఁ దొడంగెఁ గృష్ణరాయ
లివలఁ దఱుమఁ జొచ్చె నెంతయు వెఱపించఁ
బోయి వెఱచుకొన్నచాయ యయ్యె. 43

ఆ. పదరి కృష్ణ దాఁటి పదపద మని వచ్చి
యొక్క మన్నె వాని కోర్వలేక
తిరిగినట్టు లయ్యెఁ దెలియంగ రాయల
యెదుటఁ బడినరిపులు బ్రదుకఁ గలరె. 44

తే. వెనుక ముందైనయంతనే వెనుకముందు
దోఁచకున్నది నది దాఁటి తోలఁగు టరిది

యనుచు మంత్రులు దాము ననోన్యచింత
నాత్మలోఁ గుంది కడ లేనియార్తిఁ జెంది. 45

సీ. తురకవేషము మాని తోర మా కర్ణాట
కపు వేషములు వేసి కదలువారు
దండిదరికివచ్చేఁ జెండె నీతఁడు మించి
పొండి యనుచుఁ బాటిపోవువారు
వేగుజూచెద మంచు వెగవెగఁ జనుదెంచి
దూర మేఁగుచుఁ బొదల్ దూఱువారు
వెనువెంటఁ దగిలెను వీఁడె వీఁడె యటంచు
గొబ్బునఁ బఱచుచుఁ గూలువారు

తే. సారెసారెకుఁ గర్తాలు దూఱువారు
నై కలంగి యథాయథ లగుచుఁ జనిరి
మదహాయగజంబు లటు బెట్టి మొదటిదొరలు
ఒక్కవిధమున నది దాఁటి యుఱికి రపుడు. 46

తే. అటుల జయలక్ష్మిఁ గైకొని హారులకరులఁ
బరులధనపంక్తులను దనవశము జేసి
వెలయు శ్రీకృష్ణరాయల విభవగరిమఁ
గాంచి కన్నుల పండువుగాఁగ నపుడు. 47

తే. సరససాహిత్యరచనవిస్ఫురణ మెనయ
సారమధురోక్తి మాదయగారిమల్ల
నార్యఁ డలయల్ల సాని పెద్దార్యవరుఁడు
ముక్కుతిమ్మన మొదలైనముఖ్యకవులు. 48

క. వినుతించి రపుడు వారికిఁ
గనకాంబరభూషణములు ఘనత నొసఁగి యా

జనవరుఁ డప్పాజిఁ గనుం
గొని యి ట్లని పలికె నపుడు కుతుకం బలరఁగ. 49

చ. విరిగినవైరులం దఱిమి వేగమె వారలసీమ లెల్ల సు
స్థిరమతి నాక్రమింపవలదే యను డానెఱమంత్రి బల్కెభూ
వర యిది వేళగాదు పొరవం జననిచ్చి కెలంకులందు స
త్వ్వర లగుశాత్రవుల్ గదియవై పుదొరంగ దెయొంతవారిక్కఁ.

తే. భూమిపాలక గజపతి సీమలోన
గలుగువారల మించి మార్గములయందు
నెందు ముట్టడి గావించ నెంచ మనకు
రస్తుసామగ్రి జేరుట దుస్తరంబు. 51

క. తూరుపునం గలగజపతి
వారిదళమునెల్లఁ దెచ్చి వరుసఁ జయల
క్ష్మీరమణిఁ జెందు మనవుడు
భేరీభాంకార మడరఁ బృతనాయుతుఁ డై. 52

తే. తనప్రతాపప్రకాశంబు దనర బంధు
జనమనఃపద్మనికరరంజన మెలర్ప
సహితకువలయవరగర్వ మణఁగ నుదయ
గిరికి వేవేగ నయ్యానుం డరుగుదెంచె. 53

క. వచ్చి చతురంగబలములు
విచ్చలవిడి నాల్గుదిశల వెలయఁగ నిలిచెఁ
మెచ్చులరఁగ దనమహిమ వి
యచ్చెరు లచ్చెరువుతోడ నభినుతిసేయఁ. 54

సీ. ఏచాయఁ గనుఁగొన్న హేరాళ మై తోఁచు
గంధాంధసింహళగజచయంబు

నేవంక నీఱొంచ హేషారవోదీర్ణ
గాంధారకాంభోజకాండవితతి
యేదారిఁ జూచిన నాదారిన తుపాకి
బలువైన జబురుజంగులు ఫిరంగు
లేదండ గణుతించ వేదండకరచండ
కోదండధరభటకోటి పటలి
తే. యెచటఁ జూచిన బల్లెంబు లీఁటెగములు
గలుగు రాయలదళ మెల్లఁ గలయ నెంచి
యుదయగిరిచెంత నుదయించె నొక్కవింత
యనుచు దుర్గములో మంది యళుకుఁ జెంది. 55

క. అభిమానమునకుఁ గా న
య్యభరాజుజనంబు బోరె నెంతయు బాహా
విభవం బెలర్వ సేనా
రభసమ్మున కెదిరి కృష్ణరాయలతోడన్. 56

క. దుర్గమ మగునాదుర్గ మ
నర్గళగతి దీయుటకు నహర్నిశము మహా
దోర్గర్వమునన్ నానా
మార్గములం బోరి రపుడు మాదయ్యగ్గతులన్. 57

సీ. కోటలు దుర్గముఁ గొనుచు దోర్గపటుబల
థాటిచే మించునార్వీటివారు
కంటకాహితకంఠలుంఠనోద్ధతలీల
దంట లై తగుతోరగంటివారు

నిబ్బరంబుగ శత్రునికరంబు నణఁగించి
ధీరు లై మించుగొబ్బాబ్బరివారు
చాల దోర్బలలీల సమదారిసంఘంబుఁ
దూలించి వెలయునం డేలవార
తే. లాదిగాఁ గల్గురాజులు మేదురగతి
తుళువదొరలును బోయలు దురుసు గాఁగఁ
బ్రతిదినంబును ఘోర మారణ మొనర్ప
నిలిచి పోరాడె గజపతిబలము లపుడు. 58

ఉ. తీవిగ నౌకువారును కడింది రహిఁ వెలుగోటివార లా
రావెలవారు గూడుకొని రాత్రి బగల్ చతురంగసేనతో
నేవగఁ జూచినఁ దెలియ నెంతయశక్యము గానిదుర్గమా
భూవరమాళి గాంచి యొకపూఁటనె దీసెద నంచు నుగ్రుఁడై.

ఉ. దిగ్గున లేచి సాహసము తేటపడఁ మునుమున్ను గాఁగఁ దా
నగ్గలికఁ జెలంగువిధ మంతయుఁ గన్గొని రోషచిత్తుఁ డై
లగ్గల కెక్కి రందఱు బలంబు చలం బలరఁ రవంబులఁ
దిగ్గజముల్ వడంక బలు తెంపున గుంపులు గూడి యుద్ధతిఁ.

క. తనథాటి కళుకుచూఁ గ్రొ
క్కున దుర్గము డిగ్గి కావుకా వనువారిఁ
గనుఁగొని యాభూరమణుఁడు
ఘనతర కారుణ్యరసము గడలుకొనంగఁ. 61

తే. జడియకుఁ డటుంచు నభయహ స్తం బొసంగి
యమ్మహాదుర్గమహిమకు నద్భుతంబు
నొంది యచ్చట నాప్తుల నుంచి యవల
జనియె నుద్దండశౌర్యప్రచండుఁ డగుచు. 62

తెలుగు విశ్వవిద్యాలయ
గ్రంథాలయము
నమోదు సంఖ్య 21,705
తేది....

సీ. అట కందుకూరు బెట్టిదిరె కాహళశంఖ
భేరీవిరావముల్ భోరుకలఁగ
ఆవల కొండవీ డలరి దిక్తటనట
త్సేనారజో వ్రజశ్రీలు వెలయ
మఱికొండపలిఁ గలంగె రటన్మదేభేంద్రు
ఘంటికాఘణాఘణంఘణలు జెలఁగ
ఆమీఁద వినుకొండ యల్లాడె భటసము
ద్భటసింహరవమహోర్భటులు దనర
తే. వెండియును గల్గుకోటలు వివిధదుర్గ
తతులు తముఁ దామె విడిచి కొండలకుఁ జేరి
రచటిగజపతివారిసైన్యాధినాథు
లలనృపాలునిదాడికి నిలువలేక. 63

తే. ఎదురు గాంచనముద్రలు ముద మెలర్పఁ
దెచ్చి వేవేగఁ జేతి కందిచ్చువారు
శరణు వేఁడుచు సాష్టాంగ మెఱఁగువారు
నైరి యుత్తరమునఁ గల్గునట్టిదొరలు. 64

వ. ఇవ్విధంబున నిఖిలస్థలదుర్గశైలదుర్గంబులు హస్తగతంబులగుటయు నందందుఁ గ్రందుగ నిజసైన్యంబు లుండ నియమించిన దర్పంబున నముదానగరంబుపయి గరంబు దురంబు సేయం దలంచి యప్పురంబు నలుదెసలుం జుట్టుముట్టినం బెట్టదరియు బెదరియుఁ జెదరియుం దజ్జానపదవర్గంబు పలుదెసలం బాఱి మీఱినరాగంబున నచ్చటియవనబలంబు లెసంగ చలంబునఁ గోట వెడలి వడిం దలపడినం బోరు ఘోరం బై కౌరవపాండవరణంబునుంబోలి గాంగేయ కుంభజాతదుశ్శా

సన వీరలక్ష్మణ కర్ణ శల్య హరణకారణం బై రామరాక్షస
యుద్ధంబునుం బోలి ఖరదూషణబలకబంధసంబంధ హరివర
ప్రహరణధురీణం బై కృష్ణదానవసంగ్రామంబునుం బోలి
మాగధ బల దంతవక్త్ర కేశి శిరస్ఖండనప్రచండం బై
భంగంబు లగుమతంగజంబులు పాటితంబు లగుఖేటకంబు
లు పాతనంబు లగుకేతనంబులు తొఱంగుగాత్రంబులు విఱు
గుచ్ఛత్రంబులు స్రస్తంబు లగుచామరంబులు నస్తంబు లగు
భోమరంబులు పాటితంబు లగుకపాలంబులు నిరంతరంబుగ
మేఱయు నయ్యుద్ధవిడికి నోహాటించి చలించి పలాయమా ను
లగుపారసీకుల ననేకులం గాందిశీకు లని యెంచి బ్రతుకుదు
రుగాక యని యుపేక్షించి తదీయస్థలంబున జయధ్వజం
బెత్తించి పదిలంబుగ దళంబు హత్తించి జయోత్సాహంబున
మించి గజపతి యున్నదేశంబునకుం గమకంబునం దమ
కంబు మీఱం జననెంచు నమ్మూరురాయరగండప్రచండ
బిరుదాంకుం గనుంగొని యనంగునిమామగురునిం గ్రేణి
సేయం గల సుధీచమత్కారంబున వెలయు సాళ్వతిమ్మరసు
మంత్రిపుంగవుం డిట్లనియె. 65

చ. ఇతరులు శక్తులే తలఁప నేదులశాహనిజాముశాహులన్
గుతపనమల్కునఁ గెలిచి గొబ్బున సర్వగిరీంద్రదుర్గముల్
జతురతఁ గైకొనఁ ధర నసాధ్యము నీ కిఁక గల్గ డైన నం
చితయశ యొక్కవిన్నపముఁ జేసెద వేడురఁ జిత్తగింపుమా.

ఉ. తిన్నఁదనంబునఁ గజపతిం గెలువం జను టొప్పు గాక యా
పన్నశరణ్య శైలవనపంక్తులు దాఁటి తదీయసీమలో

ధీరుల్ రాజకుమారులంచుమదినెం తేయద్భుతంబొందుచున్
బోరఁ శక్యమె యీనృపాలమణితోభూరిస్థిరప్రౌఢిమన్.
తే. అనుచు నాప్తులతోన మంతన మొనర్ప
వార లిట్లని పలికిరి వసుమతీశ
యలపదార్థపు పాత్రులు నద్భుతప్ర
తాపశాలులు గలుగంగఁ దలఁక నేల. 77

క. అనుటయుఁ దెలివిం జెందుచు
జననాథుఁడు వారివారి సదనంబులకున్
ఘనులయినమంత్రిపుంగవు
లను బంపెఁ వారువారలం బిలుచుటయున్. 78

క. చనుదెంచువార లవ్విభుఁ
గనుఁగొనఁ గూర్చుండుఁ డనుచు గౌరవ మెసఁగన్
ఘనతరముగ బహుమానము
లొనరింపుచుఁ బల్కెఁ నప్పు డుచితప్రౌఢిన్. 79

ఉ. వింటిరె కృష్ణరాయపృథివీపతి యచ్చట శౌర్యలీలచేఁ
గంటకు లాతురుష్కులఁ గకాపికలై చనఁజేసె నెంతయున్
దంటతనంబు మీఱఁ భుజదర్పమునన్ మనసీమఁ జొచ్చెగా
కంటికినింకనేయఁ దగుకార్యము లెయ్యవి తెల్పుఁడియ్యెడన్.

క. మును పెదగజపతిభూవరుఁ
డనువందన్ సేతుదర్శనార్థం బరుగన్
వెనువెంటఁ జనినతురకలు
వినుఁ డాదేశమునఁ గొన్నివింత లొనర్పన్. 81

క. అది చాల న్మనసునఁ గల
దదియును గా కచటిసీమ లస్మత్సీమల్

గలిసినమాట ల్వినుఁ డ
కుఁలరత్నము సూడుద్రిప్పుకొన వచ్చె సుమీ. 82

ఆ. కృష్ణరాయఁ డనఁగఁ గేవలమనుజుఁడే
విష్ణుమూర్తి గాన విజయశీలుఁ
డతని గెల్వఁ దగినయతులితోపాయంబుఁ
జింత సేయుఁ డయ్య శీఘ్రముగను. 83

క. అనిన విని కృష్ణరాయం
డన నేమి సురాధినాథుఁ డైన భయమే
యనియెఁ బలభద్రనిభుం
డనఁ దగుబలభద్రపాత్రుఁ డతిమోదమునన్. 84

శా. భర్గుం డిట్లరు చెంచెనో యని రిపుల్ బొఱుంగ జన్యస్థలిఁ
దుర్గాంబాకరుణాకటాక్షవిలస ద్దుర్వారఖడ్గాహతిఁ
దోర్గర్వం బలరంగ నీక్షణమె గెల్తుం జూడు మంచు న్వీసన్
దుర్గాపాత్రుఁడుబల్కెఁ భూవరుఁడుసంతోషంబునఁ దేలఁగన్.

క. భీముఁ డన రిపులు దలఁపఁగ
భీమావహ కేళి నల్వ పేర్చెద వినుమీ
భీమకటాక్షముచేతఁ గృ
పామహిమభీనటించు భీమపాత్రుం డనియెఁ.

పంచచామరము.

ముకుందసత్కృపాకటాక్షము న్వీరాజిలఁ నృపా
ముకుందబల్లెముం గరంబు బూని శత్రుసైన్యమున్
చెకుందముం జెలంగ జొచ్చి చింతు వింతగా ననెన్
ముకుందపాత్రుఁ డెంతయుం బ్రమోదయుక్తచిత్తుఁ డై.

క. ఏకరణిం జననీయక
వే కరఖడ్గమున శత్రువీరులనెల్లన్
శ్రీకరముగ గెలిచెద నని
భీకరపాత్రుండు బల్కె భీకరలీలన్. 88

తే. శూగవర లన్న యాంయబారు జొచ్చి
ధీరుఁ డని మెచ్చు ఖడ్గసందీప్తు లెసఁగ
నాహవ మొనర్తు నని పల్కె నద్భుతముగఁ
జేరుపాత్రుండు సారగంభీరఫణితి. 89

క. ఋణమున జయించి వచ్చెదఁ
బ్రణుతింపఁగ శత్రువరుల బలిమి నటించున్
రణరంగపాత్రుఁ డనియెన్
రణరంగోత్సాహవిభవరంజితమతి యై. 90

క. సుత్రామాదులు మెచ్చున్
శాత్రవుల గెలిచి వత్తు సరగున ననుచున్
జిత్రముగఁ బలికె ఖడ్గా
పాత్రుఁడు సభవార లెల్లఁ బ్రణుతి యొనర్పన్. 91

క. తుండములతోడ మదవే
దండములం గాండతతుల ధరణిం బడగా
ఖండాజెండెద నని యా
ఖండలపాత్రుండు బలికెఁ గడు వేడుకతోన్. 92

చ. బలముచలంబు నేర్పడ శబా సని దేవరవారు మెచ్చుఁగా
విలసితబాణపాతముల వేగమె శత్రునృపాలసంఘముల్
కలఁగి తొలంగ నేతు నని గౌరవరీతి దగ్గ మురారిపా
త్రులు బలికెఁ గజాధిపతితోఁ దనశౌర్యవిలాస మేర్పడన్.

వ. వెండియుఁ బ్రచండశౌర్యం డగువజ్రముష్టి పాత్రుండును
తురగరేవంతపాత్రుండును గజాంకుశపాత్రుండును అస
హాయపాత్రుండును మృగేంద్రపాత్రుండును దక్కినవీరలో
కంబునట్లనె పలికినం గనుంగొని వారలతో నిట్లనియె. 94

ఆ. ఇట్టిపట్ల మీర లెవ్విధంబున నైన
నిర్వహింప వలయు నిఖిలరాజ్య
వైభవం బటంచు వక్కలాకులతోడ
వస్త్రభూషణములు వరుస నొసఁగ. 95

క. అన్నిటికి జగన్నాయకు
లున్నా రని పలికి రణసముత్సాహమనో
త్యున్నతిఁ జని రని వారల
సన్నాహము కృష్ణరాయజనపతి వినుచున్. 96

తే. ఇలఁ బదార్థురాజులచెలువు గలిగి
యలచతుర్దశభువనముల్ గెలువఁ బూను
నట్టిఘను లౌనెకా వారినణఁచ వశమె
పదరి వచ్చితి మప్పాజిపలుకు వినక. 97

క. అని యాలోచనఁ జేయుచు
మనమున నారాత్రి యుబ్బుమఱుగునఁ బాశెం
బునఁ గలజను లవ్వార్తలు
విని యుత్సాహంబు లేనివిధ మెఱిఁగి వెసన్. 98

ఆ. అయ్యుదంత మప్ప డప్పాజితోఁ దెల్ప
నాదుపల్కు వినక నరవరేణ్య
వచ్చినంత యింత వచ్చెఁగదా యిందు
కేమి సేయువార మిచటఁ జెపుమ. 99

తే. అనుడు రాయలుబలెక్క నీ వనినమాట
లెక్కసేయమి యిచ్చోటఁ జిక్కవలసెఁ
దలఁప నినువంటిమంత్రి యిద్ధాత్రిఁ గలఁడె
చూడు మిందుల కొకయు క్తి సూక్ష్మమతిని. 100

మ. అను డమ్మంత్రివరేణ్యుఁ డిట్లనియె నయ్యా భేదమార్గంబునన్
వినుమప్పాత్రులఁగెల్వఁగావలయు నుర్వీశౌర్యధైర్యంబు
లం, జెనయఁ శక్యముగాదు గా ధనమణిశ్రేణీదుకూలాదివ
స్తునికాయంబులొసంగనెవ్వరునసాధ్యుల్ లేరుచింతింపఁగన్.

క. నావుఁడు బొక్కసమంతయు
నీవశ మగు నీకుఁ దోచునియతిం గార్యం
బేవగను నిర్వహించెదొ
ధీవర్య యటంచు నరిగె తేజం బెసఁగఁగ. 102

వ. ఇట్లరిగి యభ్యంతరమందిరంబున సుఖంబున వసించె నంత
నమ్మంత్రిపుంగవుండు. 103

క. ఘనతర భేదోపాయం
బునకుం దగినట్టియు క్తిఁ బుట్టించి రయం
బొనరఁగ రాయలపేరిటి
దినసరు లాప్తత్రియులకుఁ దేటపడంగఁ. 104

క. వ్రాయించి మందసమ్ముల
రాయల్ ధరియించునాభరణవస్త్రతతుల్
ధీయు క్తి నుంచి పంపె శు
భాయత్తత భటులఁ గూర్చి యప్పాత్రులకున్. 105

క. పంచిన దుర్గములోపలి
వంచనఁ గని సామజేంద్ర వారలు వారిఁ

బొంచి దొరమ్రోల నిల్చిన
సంచలితస్వాంతుఁ డగుచు సరగున నతఁడుఁ. 106

తే. దట్టముగఁ బెట్టియలలోనఁ బెట్టి యున్న
తళుకుబంగారుజిగికాగిదములలోని
సారముగ వ్రాసి యున్న దస్తూరిఁ జూచి
చదువుకొనె నాత్మలోన విస్మయము గదుర. 107

సీ. శ్రీమతు కర్ణాటసింహాసనాధ్యక్షుఁ
డగుకృష్ణరాయధరాధినాథుఁ
డల పదారుగురు పాత్రులకు సంప్రీతిఁ బం
పినసు లేఖంబులు, మిమ్ము మునుప్ర
గజపతిరాష్ట్రీదుర్గవిశేషములనుండి
మెలఁపుగాఁ బలికినపలుకుబడుల
తీరు వ్రాసితిరి మీకోరినట్లనె ఘనా
భరణదుకూలముల్ బంపినార

తే. మట్లనే రేపు జగడాని కరుగుదెంచి
నట్లు జనుదెంచి మాచేతి కతని మీరు
పట్టియిచ్చిన యపుడె మీపట్ల మేము
కొదువ పడకుండ నడపించుకొనెద మెపుడు. 108

ఆ. అనుచు తేటపడినయా వ్రాతఁ గనుఁగొని
వ్రాత యిట్టులయ్యె వసుధలోన
నమ్మఁ గూడ దెంతనమ్మినవారల
మోస మయ్యె ననుచు వేసరిలుచు. 109

క. నరసేంద్రకృష్ణరాయల
వగథాటికి నిల్వలేక వారణపతి స

త్వరగతి తత్వరమతి న
ప్పుర మతిదూరముగ వెడలి పోయెఁ బెలుచఁ. 110

క. మరునాఁ డాకథ విని తా
మరిగిరి సంతోషరహితు లై యొండైనఁ
దొర లేనిపోటు గలదే
దురమున నని తలఁచి యచటఁ దొలఁగుచుఁబాత్రుల్. 111

తే. అపుడు త్రైలోక్యసామ్రాజ్య మబ్బినట్లు
సకలచతురంగసేనతో సంతసిలుచుఁ
గృష్ణరాయక్షితీంద్రుండు కీర్తి వెలయ
సరగ నచ్చట నొకజయస్తంభ మునిచె. 112

తే. తత్పురంబుఁ బ్రవేశించి తగినరీతి
నల్లగజరాజనగరిచాయలకుఁ దనదు
సేన జనకుండ దట్టంబు జేసి తాను
నొక్కచోట వసించెను యుక్తలీల. 113

వ. తదనంతరవృత్తాంతం బెట్టిదనిన. 114

చ. మునిసవనావనా భువనమోహనదానకళాజితాబ్ధిరా
డనిమిషధేనురత్నతరుహాటకశైలఘనాఘనా పురా
తనబహువాక్యవర్ణితపదద్వయసద్వయదుగ్ధభంజనా
యనుపమభక్తివై భవపదాంబుజసేవక చిత్తరంజనా. 115

క. వనసంచారిగణప్రభు
ఘనతరసామ్రాజ్యవిభవకారణకరుణా
వనరాశిగర్వహరణా
కనకాచలధైర్య జనకకన్యారమణా. 116

వనమయూరము.

సూనృతవచోవిభవ సూరకులచంద్రా
దీనజనరక్షక సుధీజితఫణీంద్రా
భూనుతవిలాస ఘనపుణ్యగుణవాసా
హీనజనదూర విబుధేంద్రజనిరాసా. 117

గద్యము. ఇది శ్రీమదోరుగంటి కాశీపతిసద్గురురాజయోగీంద్ర చరణారవింద మనోవిహార నిరంతరానందకర రాజయోగ సామ్రాజ్యలక్ష్మీధురంధర స్వస్వరూపానుభవసంపన్నజ్ఞానప్ర సూనాంబికా కాళహస్తీశ్వరకరుణాకటాక్షవీక్షణప్రసాదా సాదితకవితాచమత్కార ధూర్జటిపౌత్ర కాళయామాత్య లక్ష్మ్యంబికాదత్త పోలనమంత్రిగుర్వమాంబికా కుమార ధూర్జటిప్రణీతం బైన శ్రీకృష్ణరాయవిజయం బనుమహా ప్రబంధంబునందుఁ దృతీయాశ్వాసము.

తే. ఘంటికాకింకిణీఘణంఘణవిరావ
భూరిభేరీరవంబులు బోరుకలగ
రాయబలములు నడిచె గుజ్జంపుదొరల
పాజుపై దేవగణములు ప్రస్తుతింప. 28

వ. ఇట్లు దార్కొని యొండొరుల మార్కొని తమతమ దొరల నామాంకనంబు లగుబిరుదులు బేర్కొని తొలుదొల్త యలబలంబు లెసంగయలగోలుబలంబులు తుపాకుల పెళపెళలు పెట్లుగ్రోవుల పెటపెటలు జబురుజంగుల ఫిరంగుల ఢిమఢిమలు ఢమామిమాల ఢమఢమలు బాణాపుఁజివ్వల జిఱజిఱలు బాణంబుల బిఱబిఱలు మనంబులం బుట్టు చిఱచిఱలు శింజినీటంకారంబులు పరస్పరహుంకారంబులు ననోన్య పురస్కరణంబులు నితరేతరతిరస్కరణంబులు వివిధరోషణంబులు నెఱయ ఖడ్గాఖడ్గి దండాదండి బాహాబాహిం దాఁకుచుం బెనంగుచుం బాయుచుఁ గ్రమ్ముచు డాయుచు నడచుచుం గ్రమ్ముచుఁ జిమ్ముచు నెట్టుచుం దచ్చనలమెచ్చుచు హెచ్చుచుం జొచ్చుచు నీఁటులం గ్రుచ్చుచు బల్లెంబులఁ గ్రుమ్ముచు కేడంబులం బమ్ముచు శిలల ఱువ్వుచు గెరలి నవ్వుచు తేజీల నడపుచు నేజాలం గెడపుచు లకోరీలం దునుముచుఁ గొండొకసేపు రెండుబలంబులుం గన్నులపండువుగ చండశౌర్యంబులు వెలయ భండనం బొనర్చునెడం దడబడక కడువడిం గినుక వొడమి యొక్కమొగి రక్కసులనందగిన వెక్కసపు మొక్కలపుతురుష్కులు థానుష్కకౌశలం బడరం జనుదెంచురయంబు గన్గొని సంరంభంబునం

బెమ్మసానిరామలింగనృపాలుండు కృష్ణరాయక్షమాకాంతున కిట్లనియె.

పంచచామరము.

పరాకు రాకు రాకు మంచుఁ బారసీకభూపతుల్
చిరాకు మీఱ దట్టమైనసింగణీలకోరులన్
జిరాగుఱాల వేసి డాసి చిల్లుపొల్లు జేయుచున్
నిరాకరించి మించి వచ్చు నేర్పుఁ జూచితే నృపా. 30

ఉ.పంతముతోహుటాహుటినిఁబౌఁజులలోపలఁజొచ్చిసైన్యమిం
తింతలు గాఁగ ఖడ్గహతిఁ దెంచెద దేరిజత్రాళ్ళు మీఱ లీ
చెంతనె యుండి కన్గొనుఁడు శీఘ్రముగాఁ బరవీరరాజుల
దుంతవయాళికానిపురిఁ ద్రోచెదఁ జండపరాక్రమోన్నతిన్.

క. మీ రాసమయంబున జయ
భేరీరావములు చెలఁగఁ బృథుతరసైన్య
శ్రీ రాజిల దటమినచోఁ
జేరరె తమసీమలకును జెల్లాచెదరై. 32

మ. అనుచుంబల్లెము కేలఁబూనుకొనిశౌర్యారూఢులౌకమ్మవా
ర్వీనువెంటం బదివేలు బల్లెములతో విఖ్యాతశౌర్యోన్నతిం
జనుదేరఁ ఘనసింహరావమలరఁదత్సైన్యముంజొచ్చిసా
చ్చినధైర్యంబునఁ బారసీకతతులం జెండాడె నుద్దండుఁ డై.

మ. మొనకు న్వచ్చినవిచ్చుకత్తులసివేము స్తీదుమేల్ రౌతులన్
దునుమాడంగనుగల్గిపార్శ్వములయందుం గ్రమ్మునశ్వమ్ములన్
దనబల్లెమ్మునఁగ్రుమ్ముకమ్మఱుచు వెన్కఁదారసిల్ జోదులన్
గని దూరంబుదొలంగఁజేయుఁబటుదోర్దర్పంబఖర్వంబుగన్

న న్నిలఁ జూచి వారలు ఘనంబుగ మార్గము లడ్డగించినన్
సన్నుతశౌర్యరస్తు మనసైన్యము జేరుట దుస్తరంబుగఁ.67

చ. అనుటయుఁబిన్ననవ్వినగియప్పయి దెంతటికార్యమయ్యయా
వనగిరు లెంత వస్తుతతి వచ్చుట యెంత సమస్తదేశముల్
మనకువశంబులయ్యెఁ బదమూముదమానుచుసంశయంబునె
మ్మనమునమానుచున్దివిజమం త్రిసమానయటంచుఁబల్కుచున్.

క. ఆవీరన్నసింహాధరి
త్రీవరనందనుఁడు రణదతిస్ఫుటభేరీ
రావములు చెలఁగ నడచెన్
దేవతలు నుతింప గజపతిఁ గెలుచుటకై 69

క. చనుచోఁ జితాపుఖానుం
డనువాఁడు ధరాధరాంతరాంతరసీమన్
గనుమలలో నటువదివేల్
ఘనశార్ఙ్గధరుల్ చెలంగఁ గలహా మొనర్పన్. 70

ఉ. నాలుగుదిక్కులం గవిసి నట్టడవిం జరియించు నచ్చుమూ
పాళి గలంగ బల్లెముల బాణములఁ మెఱుఁగీఁ దెగుంపులఁ
రాలఁ దుపాకులం బలుఫిరంగుల భంగము నొందఁజేసి గ
గ్గోలుపడం గడంగి యెలగోలుబలంబు చలం బెలర్పఁగన్.

క. ముంగల నెసంగ రంగ
త్తుంగతురంగేంద్రఖురవిధూతరజంబుల్
నింగిఁ జెలంగఁ గళింగధ
రాంగణమున నిల్చె రాయ లద్భుతమతి యై. 72

పంచచామరము.

చితాపుళానుఁ డంగడిందిచిచ్చు నార్చ నేర్చి వ
చ్చితిఁగదా ముదంబు మీఱు శీఘ్ర మీగజాధిపుఁ
నితాంతకీర్తి ధాత్రిలోన నిండ గెల్చెదఁ ఘన
ప్రతాపదీధితిం దిగంతభాగము ల్వికాజిలఁ. 73

తే అనుచు పొట్నూరిసింహాద్రి కరుగుదెంచి
సకలచతురంగబలములు సరగ నప్పుడు
పరభయంకరవైభవప్రకటలీల
పాళె మిడియించె వేడ్క నప్పార్థివుండు. 74

సీ. కెందమ్మిచెంగల్వచందమ్ములం గెల్వఁ
జెల్వైనకెంబట్టుజిగిగుడార్లు
రంగారుబంగారుసింగారము లెసంగు
మేలైననెలిపట్టుమిహిగుడార్లు
చిగురాకుతెగసొరు నగ రాజిలు హొయ్యారు
వగ మీఱు రత్నాలవహిగుడార్లు
హొంచైనవిలువ మేల్పచ్చడాల్ పచ్చడాల్
పచ్చడాల్ గలజీనిపనిగుడార్లు
తే. గొప్పహొరుమంజిసుప్పాణికూర్పడంపు
డంబు పగడంబు జగడంబు సంబరంబు
లెసఁగినగుడార్లు గలుగునవ్వసుమతీశు
పాళె మీఱింపఁ గజరాజు భయము మించి. 75

శా. బౌరా చూచితెగాని రాయలబలం బౌరౌర యేనుంగుల
య్యారే చారుతురంగసంఘములహాహా మన్నెవారల్ భళీ

శ్రీ ర స్తు.

కృష్ణ రా య వి జ య ము.

చతుర్థాశ్వాసము.



మదనంతపరా క్రమ
ధ్రామా యార్వీటిరామ ధరణీశసుత
శ్రీమద్వేంకట రాయ
ప్రేమాస్పద రామచంద్ర పృథుగుణసాంద్రా. 1

వ. అవధరింపుము. 2

శా. ఆరీతిక్ జయలక్ష్మి గైకొని మహోల్లాదంబుతో నవ్విభుం
డారూఢిక్ దనపట్టు చెల్లె నిట రాజ్యం బాగజాధీశ్వరుం
డే రంజిల్లుచు నేలుఁగాక యని యెంతే వేడ్కఁ దన్మంత్రివే
నారాజుం బిలిపించె నంచితకృపావ్యాపారపారీణుఁ డై. 3

తే. అందులకుఁ గొంత సంశయ మంది యతఁడు
రాయ లెంతయు బాంధవప్రౌఢి వెలయఁ
దలఁచి యుండుట లెస్సగాఁ దెలిసి యప్పుడు
కానుకలు గొంచుఁ జనుదెంచె ఘనత దనర. 4

సీ. భువి రోహణాచలంబునకు రత్నావళు
లంచితంబుగ సమర్పించినట్లు
రహిని మేరుధరాధరంబున కెంతయు
రంగారుబంగా రొసంగినట్లు

తగ సుధాసాగరో త్తమున కెవ్వారైన
మెచ్చునాఁకీరము ద్దెచ్చినట్లు
సరగ మందారభూజమునకు వింతగా
హెచ్చైనయొకఫలం బిచ్చినట్లు
తే. నమ్మహాగుణమణికి నయ్యతులధైర్య
హారికాకరుణానిధి కావితీర్ణ
ఖనికి మణిధనదేనువుల్ ఘనపటములు
వసుతతియు మ్రొక్కల నిడె గజవల్లభుండు. 5
తే. కరము గనుఁగొని మిగుల శ్రీకరము గాఁగ
కరము వేడుక నెదు రేఁగి గౌరవముగఁ
గౌఁగలింపుచు నెనరున గారవించి
రాయ లెంతయు నాగజరాజు నపుడు. 6
క. కూర్చుండుఁ డనుచుఁ దానుం
గూర్చుండినయపుడె నెనరుగూర్చినమతితో
నేర్చినవరత్నంబులు
జేర్చినసింహాసనమున సింధురపతియుఁ. 7
క. వసియించి కృష్ణరాయల
రసికతకు స్మనసులోన రంజిలి విలస
ద్బిసరుహామరందధారా
విస్మయమధురో క్తిగరిమ వెలయఁగ ననియెఁ. 8
క. నిరసించిన నిరసించఁ
శర ణన రక్షించ నీకె చను నృపతులతోఁ .
గరుణించితి వీపట్లఁ
దిరముగ సింహాసనంబు నిల్పితివిగదా. 9

క. లోకంబు లెల్ల మెచ్చఁగ
మాకుం బ్రా పగుచు నిట్లు మన్నించితి వౌ
శ్రీకృష్ణుఁడు ధర్మసుతుం
జేకొని రక్షించినట్లు సిద్ధముగాఁగన్. 10

క. గోవిప్రుల రక్షింపుచు
దేవగృహతటాకములఁ బ్రతిష్ఠించి ధరన్
భూవర యపహృత రాజ్య
శ్రీ వెలయించినయతండె శ్రీవిభుఁ డెందున్. 11

ఉ. నీరుణ మెందుఁ దీర్చుకొన నేర మదీయకుమారిఁ జారుశృం
గారమణిక్ గుణోన్నతిని గైకొను మిచ్చితి నీకుఁ గీరతు
ఖ్యారసమానరూప హిమకైరవబంధుయశఃకలాప ల
క్ష్మీరమణాప్రతాపనరసింహకుమార కుమారవిక్రమా. 12

తే. నావు డప్పాజి యాగజనాథుతోడ
ననియె నీతోడ బాంధవం బరయఁ గృష్ణ
రాయశౌరికి క్షీరనీరధి మురారి
కబ్జగేహిని నొసఁగిన యట్లసుమ్మి.

చ. అనవుడుఁ గృష్ణరాయనృపుఁ డాగజనాథునితోడ నిట్లనెఁ
వినుము నరేంద్ర నీ వనఁగ నే నన భేదము లేదు నీమనం
బునకొకవింతగాఁదలఁపఁబోకుముశీఘ్రముగాఁగ నెంతయుఁ
ఘనతరవైభవం బలరఁగా నొనరింపు వివాహయత్నమున్.

క. అనుటయుఁ బరమానందం
బున గజపతి కృష్ణరాయభూపాలునితో
జననాథ మత్కుమారిం
గనుఁగొన నప్పాజిఁ బంపఁ గాఁదగు వేడ్కన్. 15

తే. మత్కు–మారివివేకసంపద తదీయ
రూపరేఖావిలాసనిరూఢి జూచి
వేగ నిటు వచ్చు పంపు నావెంట నిపుడు
నవ్యగుణసంగ శుభలక్షణం బెసంగ. 16

తే. నావుఁడును గృష్ణరాయధరావిభుండు
తనదునెమ్మోము గనుఁగొన్నమన సెఱింగి
యమ్మహామంత్రి స్వామి భాగ్యంబుఁ జేసి
నాడ చూచెద ననుచు సంతస మెలర్ప. 17

తే. అపుడు బహుమాన మొసరించి యధిపుఁ డంప
విభవ మలరంగ నగ్గజవిభునివెంట
నరిగి యమ్మంత్రిమౌళి తదాదరంబు
డనరఁ గర్ష్యాంతరంబులు దాఁటి యెలమి. 18

క. నవరత్ననిర్మితోన్నత
భవనంబున రత్నపీఠిపై వసియింపఁ
సవినయముగ నజ్జనపతి
వివిధాంబరభూషణములు వేడుక నొసఁగెన్. 19

క. నీయంతమంత్రిమణి సుర
నాయకునకు నైనఁ గలఁడె నరసుత మాకుఁ
రాయలబంధుత్వంబును
నీయుక్తిం గలిగెఁ గాదె నీతివిచారా.

క. అని సరసగోష్ఠిఁ బెంపొం
దినవేడ్కఁ గుమారిఁ దోడి తేఁ దగువారిఁ
బనిచిన ఘనశృంగారం
బొనరం దొడిలెచ్చి రప్పఁ డుచితప్రౌఢిఁ. 21

జుట్టిరి రంభాదిసురుచిర స్తంభాళి
రహి మీఱ చిత్రవస్త్రములసమితి
పెట్టిరి దట్ట మౌకట్టాణిము త్రైంపు
మ్రుగ్గులు ద్వారభూములఁ జెలంగ
తే. సరగ నెందెందు గజపతిపురమునందు
నభినవాలంకరణలీల హర్ష మలర
సంతతోత్సాహచిత్తులై సకలజనులు
నంత వై వాహికోత్సవం బతిశయించ. 73

ఉ. అంతట సామజేంద్రుఁడు దిగంతసమాగతబాంధవావళుల్
సంతసమందఁ గీర్తిజితచంద్రుఁడనందగుకృష్ణరాయభూ
కాంతునకుం గొమార్తె నొసఁగ సుముహూర్తము నెంచి
వేడ్కతో, సంతిపురం బలంక్రియల నంద మొనర్చె విచిత్ర
వైఖరిఁ. 74

ఉ. పెండ్లికొమార్తఁ జేయుఁడని పెద్దలు బల్క మిటారితళ్కుపూ
బోండ్లు నృపాలపుత్త్రికను పుత్తళిమేల్ జిగిపీఁట నుంచి హో
గిండ్లను తావినూనె తగు గిన్నెల బంగరుపళ్లెరంబులఁ, బం
డ్లను కుంకుమంబెసఁగఁ బాటలుపాడుచుఁదెచ్చిరయ్యెడఁ.

క. వనితామణి తలయంటుఁ
జనితామోదమునఁ బటుకుచద్వయి గులుకఁ
నునుగౌనళుకుం దాటం
కనటత్కంకణసువేణికలును జెలంగఁ. 76

తే. జలకమాడి మెఱుంగుదువ్వలువ దాల్చి
గంధమాల్యాభరణవస్త్రకలిత యగుచు

మించుటద్దంబు వీక్షించి మెఱుఁగుఁబోఁడి
యంగజుని రాజ్యరమవో లె నలరె నపుడు. 77

తే. తనకు జో డగునొకరాజు ఘనతరాన్వ
యమునఁ గలిగెను కృష్ణరాయ లయి సత్య
మరిభయంకర తేజోవిహారి యనుచు
వెఱచి వేవేగ సిగ్గున జరగె ననఁగ. 78

తే. సమయనరుఁ డబ్ధిరణసీమఁ జక్రసింధు
ధవువియోగాగ్ని పాశుపతమున నేయ
మించి రయమున దాఁకఁగ మిట్టిపడిన
తత్కిరీటంబురీతినిఁ దళు కెసంగి. 79

చ. ఇనుఁ డుపరాబ్ధిగ్రుంకె గగనేందిర దాల్చినకుంకుమం బనా
దనరెను సాంధ్యరాగరుచిదట్టము లై కనుపట్టుఁ దార ల
య్యనిమిషభూషణోజ్జ్వలము లౌమగరాల మెఱుంగుగుంపు
లో, యనఁగ మనోజుఁ డొక్క మొగి నంతటఁ జల్లినతూపు
లో యనన్. 80

మ. తనబాహ్యస్థిరకార్యసంగగరిమ్ణ దా నిల్చునజ్ఞానమో
యనఁగాఁజీకటిమించె వెన్కఁగననౌనచ్ఛత్వమోనాగఁబ్రా
గ్ఘనపాండుప్రభదోచె సత్త్వగతలింగంబోయనంజంద్రుఁడొ
ప్పె నిజానందకళల్ జెలంగె ననఁగల్పించెఁ గనచ్చంద్రికల్. 81

మ. కృపయొక్కింతయు లేకచిత్తజుఁడుసారెఁ వాఁడిక్రొందళ్కుతో
రపుచెంగల్వ మెఱుంగుతూపు లెదఁదూఱంబెట్టుగానేయఁగా
విపరీతస్థితిఁ గోయిల ల్మోరయఁగా విభ్రాంతితో మించఁగా
నపు డావెన్నెలకుం.గలంగె నలకన్యారత్న మత్యంతమున్.

ఆ. కలఁగి కలువఁజేనిఁ గనుఁగొని కటకటా
తగునె చంద్ర నీకుఁ దలిరబోండ్లఁ
నలఁచుదుర్గుణంబు కలకాల మీగతిఁ
బాప మెనయ నేమి ఫలము దీన. 83

కే. ఘనునితో జోడుగాఁ దనఁగెద ననుచునో
యధ్వగావళి నిట్టు లలచు టెల్ల
సోమనామము దాల్చి సొలసెద ననుచునో
యుగ్రరూపస్పూర్తి నొనరు టెల్ల
బడబాగ్నితోఁగూడ బొడమితి ననుచునో
వేడివెన్నెలలచే వేచు టెల్ల
హరిసమాఖ్య వహించి యలరితి ననుచునో
పటుభయంకరవృత్తిఁ బరఁగు టెల్ల
తే. పద్మినులఁ బ్రోచి చెలువుచేఁ బ్రణుతిఁ గాంచి
చల్ల నగుచోటనే నిల్చి జనులు మెచ్చ
జగతి కాదరు వైనదత్సద్గుణంబు
లెంచ వారలసమత నీకేల కలుగు. 84

మ. అరయంగాఁ దనతల్లియింటి కహితవ్యాపారముం జేసి యి
ద్ధర నాత్మీయవిరోధి శివునకుం దాభూషణం బయ్యెనే
తఱి నమ్మందగఁడంచునెంచక నిరుఁదామామగానెంచుతా
మెరతూపుందొర యింతమాత్రమునకై మిన్నందెదే
చంద్రమా. 85

తే. అరయఁ బాశ్చాత్యమహీభృత్సదాంతరమునఁ
దిరిగి సురపానహితరీతి సొబ గెసంగి

సరగ గురుభక్తి దొరగి గోసంగి వై తె
నీకుఁ జెల్లునె ద్విజరాజనియతి చంద్ర. 86

క. నక్షత్రేశత గలని
స్నిగ్ధితి రా జనఁగఁ దగునె యెప్పుడు నమరుల్
ప్రక్షీణునిఁ జేసిన నీ
వక్షీయగతి బ్రతికె దౌర యాశ్చర్యముగన్. 87

వ. అని యివ్విధంబున. 88

తే. చందమామను దూరి నీచందమాన
చంద మామందమారుత స్యందమాన
బిందుమాధుర్యధరశరబృంద యనుచు
నందమానందనునిఁ బల్కి నలరుఁబోఁడి. 89

తే. మార నిను శంకరుఁడు పలుమారు మార
వలయుఁ గ్రమ్మఱ బ్రతికించఁ దలఁచె నకట
యట్టియవివేకమునసుమీ గట్టుఁబట్టి
బెట్టుజటగట్టి భైక్షంబు బట్టఁ గడఁగె. 90

పంచచామరము.

రమాకుమార సారె పాంథరాజి నెంచ నిట్లు బీ
రమా యుమాధినాథుతోడ రాయడించి మించి నే
ర మాని తౌర నీకునుం దురంగ మొక్కకీరమా
రమారమి న్మెలంగ కౌర రవ్వ సేయ సారమా. 91

సీ. మెత్తందనము గల్గు నెత్తమ్మి రేకుల
కేలాగు గలిగెనో యిట్టివేఁడి
కోమలత్వముఁ జెంది కొమరొందుకలువల
కేరీతిఁ గలిగెనో యిట్టివాఁడి

క. ఘను లానెరికురు లనుచుఁ
ఘను లాడం గడఁగి రౌర కాంతానుణికిఁ
దొన లాజంఘిక లౌ నని
జను లాదట మెత్తు రౌర చంద్రాననకున్. 57

తే. నెమ్మిదోదుమ్మిబంగారునీటుకమ్మి
చమరవాలమ్ము వాలమ్ముసాటి యౌను
గతియు నూఁగారు నెమ్మేను కళుకుఁజూపు
బాలికామణి కెపుడు భూపాలతిలక. 58

తే. మీలు తామరపూలు క్రొమ్మెఱుఁగుచాలు
తరుణమృగి నేలు తరుణినేత్రములడాలు
తొమ్మిదవలెక్క వ్రాలు వీఁదోయిమేలు
పలుకులహారంగు కపురంపుఁబలు కెసంగు. 59

తే. శంఖశంఖంబు లైనను సరసిజాతి
గళముతో సాటి గా వనర్గళజయాంక
తరుణినునుఁగౌనుతో ననంతమ్ము లగు న
నంతములు నైన సరిగా వహార్యధైర్య. 60

క. బొమలా కమలాసుతువిలు
రమలా రమణీయనిటలరాజత్వములా
కమలారిద్వికళాభా
గములా విమలాంగి నెన్నఁగా వశమగునే. 61

క. పరిణతతాంబూలలతా
సరసదళావళుల గిల్లి సరగునఁ బెల్చ్
ధరణి రహి మీఱు నెంతయుఁ
దరుణీమణిముద్దుగుల్క తళుకు ల్బెళుకుల్. 62

క. కురువిందమ్ముల తమ్ముల
సరవింద మ్మేలు మనఁగ సొ రౌనవలా
గరగర నౌపల్వురుసల్
గరగర దానింబవిత్తుగమి నదలించుక. 63

సీ. జారాఁ శరదుజ్జ్వలాబ్జమో దూరీకృ
తాబ్జమో తరలాయతాక్షీమోమును
హైసరే హృదయాపహారమో మౌక్తిక
హారమో యెలనాగయలఁతినవ్వు
చాఁగురే శృంగారసారమో నిమ్ననా
సారమో తన్వంగిసరసనాభి
చాబాసు మేదినీచక్రమో మరుతేరి
చక్రమో పూబోణిజఘనసీమ
తే. రంభలో హస్తికరజయారంభ లేమొ
యురుతర స్తనిపలుచనియూరు లౌర
రాజడేవేఁద్ర యటువంటిరాజముఖినిఁ
గంటిమే వింటిమే తొంటికతలనైన. 64

తే. నాస హేమంబు గావున నాసఁజేసి
యనుసరించెనా నువ్వేఁబువ్వినఁ జెలంగు
రాచజవరాలిమోమున రహిఁ జెలంగు
ముద్దుబంగారుమున్గఅము త్తియంబు.

ఉ. ఆరమణీలలామ మలయానిలచంచలదూర్మి కానట
త్సారసరాజహంసఘునసారసపాళిమదాళిజాలసం
చారసమంచితారవవిశాలగభీరజలాశయంబునన్
దోరపువేడ్క నెచ్చెలులతో జలకేళి యొనర్చె వేడుకన్.

సీ. బంగారుపావడల్ చెంగావిపుప్పొడుల్
సింగారము లెసంగుజిగి మెలంగ
ఘనవళీకాండముల్ కల్లోలతండముల్
మెండుగా నొండొండఁ దాండవింప
విమలదృగ్భృందముల్ వికచారవిందముల్
క్రందుగానందంద పొందు సల్ప
కచభృంగజాలముల్ కలితశై వాలముల్
మాలిమి ననోన్యకేళిఁ దేల

తే. నతులితోత్సాహ మంతంత నతిశయించ
సరసి విహరించునప్పు డబ్జాతముఖులు
పాలసంద్రంబులోపల నోలలాడు
వేలుపులవెలఁదులో యన వెలసి రపుడు. 67

తే. గంధమాల్యాభరణవస్త్రకలిత లగుచు
శాస్త్రపద్ధతి సకలోపచారములను
తెలివిఁ జెలువొందుకపురంపుఁదిన్నెలందుఁ
బువ్వుబోఁడులు వలచేనిపూజ జేసి. 68

క. కన్నడసేయకు మదనా
కన్నడరాయఁ డగుసరసఘనుఁ గృష్ణేంద్రుం
జెన్నలరఁగ గజనాథుని
కన్నెకుఁ బతిసేయు మనుచుఁ గలకల నగుచుక. 69

మ. తనవెంటం గొలువంగఁబ్రాణసఖులందాత్పర్యమొప్పాంగఁ
గాఁ, గనుచుక వేడుకలుల్లసిల్లగనుసౌఖ్యస్ఫూర్తినంతఃపురం
బునకుం జేరిలతాంగిసత్కరుణ నక బోషింపుచున్నత్కథల్
వినుచు న్విద్యలఁబ్రొద్దుబుచ్చు నెపుడుక లీలావతీమన్మథా.

సీ. ఏవేళ భవదీయలీలావిశేషముల్
వేవేలవిధముల వినుచునుండు
నేవేళ యుష్మత్ప్రభావసంతోషముల్
వేడుక ల్వెలయంగ వినుచునుండు
నేవేళ తావకీనావిష్కృతయశఃప్ర
వీణతేజస్థితు ల్వినుచునుండు
నేవేళ మీజయశ్రీవితీర్ణకళావి
వేకవైభవములు వినుచునుండు

తే. కృష్ణమూర్తివె నీవు శ్రీకృష్ణరాయ
సత్యముగ నవ్వధూటియే సత్యసుమ్మి
కలుగుఁ గళ్యాణ మిదిగో శీఘ్రముగ మీకు
నతులితసుఖైకవార్ధినోలాడు మధిప. 71

వ. త్వదీయహితార్థంబుగా తదీయరూపరేఖావిలాసగుణంబులు ప్రకటింపం జనుదెంచితిఁ దొల్లిదమయంతీనలదూత్యం బొనరించినరాజహంసంబుచందంబున భవత్కారుణ్యంబు గాంచితిం బోయివచ్చెద నీకు నమస్కృతి యొనర్చితి ననుచుం గలకలధ్వను లెసంగ నయ్యనంగతుఖాకారంబు తుఖాకారమణీమణిగృహాంగణంబునకుం జని తన్మనఃప్రియం బొనర్చె నంతనయ్యనంతాధీశ్వరుండును సభాసదులు నద్భుతానందంబులం జెందుచు సుఖం బుండి రయ్యవసరమున. 72

సీ. కట్టిరి నవరత్నఘనతోరణంబులు
కడువేగ రాజమార్గములయందుఁ
బట్టిరి శోభనప్రకటితద్రవ్యముల్
రంజిల్ల మిగులహేరాళముగను

చల్ల నై వలపుచే నుల్లసిల్ మొల్లల
కేలాగు గలిగెనో యిట్టియుడుకు
మంచిమాటలచేత నంచితం బగుచిల్క-
కేవగఁ గలిగెనో యిట్టిదుడుకు
తే. కటకటా నీవు చేపట్టఁ గాని కాదె
ఇప్పు డిన్నియు న న్నిట్లు లేఁచఁ దొడఁగె
జగతి నెటువంటివస్తువు ల్నద్గుణంబు
విడువకుండునె దుర్గుణాన్వితునిఁ గూడి. 92

క. పలుభూజములం దిరుగుచు
బలుభూతం బైననిన్ను బొమలఁ జెట్టక్
వలయును సుడిఁబడఁ గా ని
మ్మలయుటఁ జాలించి నిలుమ మలయానిలమా. 93

94

వ. అని మఱియును.

క. చిలుకా నాపాలికి మరు
చిలుకా నీ విపుడు చెలిమిఁ జేసితె మున్నే
పలుకాదర మెనయవుగా
పలుకాఁకలపాలు సేయఁ బాడియె నీకున్. 95

తే. ఱొర నీయైకకంఠ్య మేమనఁగ వచ్చుఁ
బల్లవాస్త్రుఁ బ్రబలి తౌ ప్రజలు నవ్వ
నల్లపలుగాకులనుగూడి తనుచుఁ గాదె
కోకిలా నిన్ను రాముఁడు కోపగించె. 96

తే. తుమ్మెద నటించు వత్తు వెందును జెలంగి
నీదుమధుపానవృత్తి గణించ నేల

చుఱుకుముట్టంగ మొరయుచు సోఁకునట్టి
యలిశిలీముఖ మంచు ని న్ననఁగ వినవె. 97

క. అని విధుమదనులను సమీ
రణశుకకోకిలల మధుకరంబును నిందిం
చును వనితామణి ఘనతర
కనదనుపమవిరహతాపగతిఁ గలిగించ. 98

క. అచ్చెరువుఁ జెంది నెచ్చెలు
లచ్చానకు శైత్యకృత్య మలరించి మఱి
మెచ్చులరంగ వచించిరి
విచ్చలవిడి గారవంబు వెలయుఁగఁ గరుణ. 99

ఆ. ఇంత కలఁగ నేల యెలనాగ రేపు మా
పటికిఁ బెండ్లి యాను ప్రొద్దివెలయ
నీకుఁ గృష్ణరాయభూకాంతునకును నీ
చింతితార్థఫలము సిద్ధి యగును. 100

తే. అని యనేకవిధంబుల ననునయించి
గారవింపుచు మిక్కిలి యూఱడించి
తెలివితో నుండె నెంతయుఁ దీవెబోణి
యప్పు డంతంత వేగుజా మయ్యె నచట. 101

క. మిన్నక కుక్కుటములు తమ
చెన్నగుకాలజ్ఞరీతి శివు బాహ్యముగా
నెన్నెఁదరదేమి మాయం
దున్నాఁడో యనుచుఁ దెలుపునోజ న్గొరసెన్. 102

చ. అలగురుఁ డట్టివేకువ సురాపగఁ గ్రుంకి తదీయతీరమం
దలరిచినట్టిసైకతమయంబగులింగము పూజసేయఁగా

దలఁచి తదేకనిష్ఠ నవతామరసం బపు డెల్లి భ క్తి రం
జిల నన వేగుఁజుక్క వెలసెఁ తళుకుంజిగితోడఁ బ్రొద్దినన్.

తే. అపుడు ప్రాగ్భామ స్నానార్థ మర్ణవంబు
దరిని నుదయాచలాంతికస్థలమునందు
నారవై చినచెంగావిచీర యనఁగ
నరుణదీధితి గన నయ్యె నంచితముగ. 104

సీ. ఇంద్రుఁడు కొలువుకు నేతెంచి పటుప్రభ
గీలించుమహితాళికెం పనంగ
నమరులసభఁ జూడ నరుదెంచునొకభ క్తి
పరుఁడు దెచ్చిననిమ్నపం డనంగ
నందనవనమందుఁ గ్రందన నెరజాజి
పొలుపొందుదానిమ్మపూవనంగ
వినయంబుతోడ నింద్రునిభృత్యుఁడు ధరించు
కెంగేలిబంగారుగిం డనంగ

తే. నప్పు డుదయించి వచ్చె నీహారతిమిర
కువలయచకోరవిస్ఫూర్తి గుందుపడఁగ
విశ్వజనచక్షురంభోజవితతితోన
బద్మతతు లెల్ల వికసించఁ బద్మహితుఁడు. 105

తే. అప్పు డప్పాజి కృష్ణరాయలను బెండ్లి
కొడుకుఁ జేయంగ నెంచ పుత్తడిమెఱుంగు
డంబుల నెసంగుబలుడివాణంబులోన
భద్రపీఠంబుపై నుంచెఁ బ్రౌఢి మించ. 106

107

వ. తదనంతరంబ.

చ. కులుకుచు నిబ్బరంపుబిగిగుబ్బలు పయ్యెటలోన మించఁగా
నళుకుచుఁ గౌనుఁదీఁగె శ్రవణాభరణంబులు హారవల్లరుల్
బెళుకుచు నిగ్గు లీన వలభిన్మణివేణి నటించ తావినూ
నెల సిరసంఁటు నొక్క-తరుణీమణి కన్నడరాయమౌళికిన్.

క. హృద్యానవద్యవాద్యర
వాద్యసుగీతస్వనంబు లతివలపాటల్
చోద్యం బొసంగె నెంతయు
సద్యోవై వాహికప్రసన్నతఁ జెల్వొన్. 109

ఆ. ఒకలతాంగి తావి యొనరినయటకలి
యొసఁగ వేగ నొక్క- బిసరుహాక్షి
నెరులు బ్రామ నొక్క-నెలఁత కొప్పెరనీట
జలకమార్చి క్రొత్తవలువ లొసఁగ. 110

క. తడి యొత్తె నప్పు డొకపు
త్తడిబొమ్మ నృపాలమణికిఁ దాత్పర్యమునన్
వడి సాంబ్రాణిని ధూపం
బడరించె లతాంగి యొకతె యవనీపతికిన్. 111

సీ. సరిగంచువలిపమేల్ జంటిరుమాలుడాల్
నెరులపూసరులపై నీటుజూప
వెలలేనిముత్యాల తళుకుచౌకట్లతో
మగరాలబావిలీ లొన్నగసుఁజూప
మెఱుఁగారుజాతికస్తురిగీఱుబొట్టుతో
ముంగురు ల్పలుమాఱు ముచ్చటాడ
తలుకుగందంపునిద్దపునిండుపూఁతతోఁ
జలువదుప్పటినిగ్గు సరస మలర

సీ. తళుకుకన్నవ జిలుఁ-తళుఁజూపులసారు
తమ్మి రేకులతీరుఁ గ్రమ్మరింప
మెఱుఁగుటద్దపుముద్దు మెఱియునిద్దపు మోము
మొలకనవ్వుల తేట గులకరింపఁ
గప్పురాజిగి నొప్పుకఱకుపెన్నెరిగొప్పు
తేఁటిదాఁటులనీటు దీ ఱెసంగఁ
గమ్మపూనెరిమేనియెమ్మేమేలికడాని
క్రొమ్మెఱుంగుహారంగుఁ గ్రమ్మరింపఁ

తే. గులుకువగగుబ్బచనుదోయి గునిసి గునిసి
సరిగెచెంగావిపైఁటతో సరసమాడ
చరణమంజీరరావము ల్నందడింప
వచ్చెఁ జెలువంబు మీఱి భూవరకుమారి. 22

తే. వచ్చి గారవ మలర భూవరనియాజ్ఞ
దనర నప్పాజి కపుడు వందన మొనర్ప
నతఁడు దీవించి తగును రాయలకు నిమ్మ
హోత్సాహా లని మదిలోన హర్ష మలర. 23

తే. అమ్మ కర్ణాటసింహాసనాధ్యఁ డగుచుఁ
జెలఁగుశ్రీకృష్ణరాయలఁ జెట్టవట్టి
మాదృశాశ్రితజనులు నీమహిమ నుతులు
సేయ వర్థిల్లు మని పలెఁ జెలువుమిగుల. 24

క. అలతుఖాఁ-రమణీమణి
జలజాస్యలు వెంటఁ గొల్వ జనకునియాజ్ఞన్
వెలయుచు నంతఃపురికిన్
విలసితగతి నరిగె నపుడు వేడుక మీఱిన్. 25

మ. అలభూపాలకమౌళి తిమ్మరుసుతో నయ్యా మదీయాత్మజా
విలసత్సౌష్ఠిమఁ గాంచితే తెలుపుమీ వేవేగ శ్రీకృష్ణరా
యలతో నంచు వచించునట్టియెడ నత్యాశ్చర్య మొప్పారఁద
ల్లలనారత్నము వింత మీఱు నొకచిల్కఁంబం పెనచ్చోటికిన్

క. పంచిన విరించియువతివి
పంచిరవొదీర్ణ వాక్యబంధురఫణితిన్
మించి నిజపాణిసరసీ
జాంచలమున వేడ్కమీఱు నది వ్రాలుటయున్. 27

తే. కాంచి యమ్మంత్రి యెచ్చోటనుంచి వచ్చె
పంచదారలతీపు మేల్పచ్చవన్నె
మించుపంచాస్త్రివారువ మంచు నాత్మ
నెంచ గజపతి కన్గొని యిట్టు లనియె. 28

క. ఇది మత్కుమారి బెంచిన
చదివినకీరంబు తనదుసౌందర్యగుణా
భ్యుదయము రాయలు వినుటకు
ముదమున దెల్పు మని పంచె ముచ్చట గాఁగన్. 29

క. బంగారమునకుఁ బరిమళ
ముం గలిగినయట్లు నృపతిముంగల మీ రీ
యంగనగుణంబు లెన్నఁగ
సంగతి దగ నిదియు మతీయు సన్నుతిసేయున్. 30

శా. దీనిం గైకొని పొండటంచు నతఁడెం తేఁబ్రేమమీఱంగభూ
షానూత్నాంబరవాహనాదికము లిచ్చ న్మెచ్చుగా నిచ్చి స
న్మానశ్రీరహిమించుఁ బంచుటయునమ్మంత్రీంద్రుఁ డాకార్యసం
ధానాత్యుద్ధతి నేఁగుదెంచెఁ బురకాంతల్మేడలం జూడఁగన్.

ఉ. ఎప్పుడు వచ్చు మంత్రిమణి యెప్పుడు వీనులవిందుగాఁగ నా
యెప్పులకుప్ప సద్గుణసమున్నతి చక్కఁదనంబు వింతు నే
నెప్పుడు గాంతుఁ బెండ్లిహాయ లెప్పుడు పొం దొనరింతు
నంచు మే, ల్గొప్పడ భూవరుం డెదురుచూచుచు నుండఁగ
సత్వరంబుగన్. 32

తే. వచ్చి యప్పాజి యాధరావల్లభునకు
వేడ్క మీఱంగఁ దనచేత వెలయుచిలుక
ముంగల నిడంగఁ గనుఁగొని ముద మెసంగ
వింత యిది యేమి యనుచు నవ్విభుఁ డనంగ. 33

తే స్వామియానతిఁ జని గజస్వామితనయఁ
జూచి వచ్చితి నెంతయుఁ జోద్య మయ్యె
నమ్మగువచక్కఁదనము బ్రహ్మాదులకును
వర్ణనలు సేయ శక్యమే వసుమతీశ. 34

క. ఆకంజాక్షీవిలాసం
బీకీగం బెఱుఁగుఁగాని యితరు లెఱుఁగ రా
రాకేందువదన దీని గు
ణాకర యిట రాయబార మంపె న్వేగన్. 35

చ. అనుడు పరాకు సామి కరుణాకర రాయలదేవ మీకు వం
దన మొనరించెద న్వినుఁడు నామనవెంతయుఁ జిత్తగింపుఁడీ
జనవర నాదుపేరు సహజంబుగ మోహనవాణి యం ద్రు నిన్
గనుఁగొనఁగల్గెనెంతయునుకన్నులపండువుగాఁగనియ్యెడన్.

ఉ. క్షీరసముద్రమధ్యమున శేషశయానునిపువ్వుదోఁటలో
గారవ మొప్పఁగాఁ బ్రబలికల్మిలతాంగికిఁ బ్రొద్దుబుచ్చుచున్

సారవచోవిలాసముల సన్నుతిఁ గాంచిరి సర్వలోకసం
చారులుదొల్లిమాకొలమునాములుబూమెలుగాదుభూవరా.
తే. అలజగన్నాయకస్వామి యవతరించి
యిల వసించుట మజ్జనయిత్రి మఱియు
జనకుఁడును దర్శనార్థమై సరగ వచ్చి
యిచట శాశ్వతముగ నిల్చి రెలమితోడ. 38

తే. స్వామిసన్నిధి రత్నపంజరమునందుఁ
బ్రబలుచును బిన్ననాఁడె భూప్రజలవలన
వింటి గజపతిసుత సద్వివేకగరిమ
లెనయఁ జిలుకలఁ బోషించు నెప్పు డనుచు. 39

చ. విని యొకనాఁడు వేడ్కఁ బృథివీవరనందన గారవించఁగాఁ
దన రెదనంచునెంచి వనితామణితా నెప్రియంబు మీఱఁ గాం
చనకలశాంబుపూరములుజల్లుచుఁబ్రోచినతియ్యమామిడుల్
గొనబగుకేళికావనులకుం జని క్రమ్మరుచుంటి నెంతయున్.

ఉ. అంత వసంత మెంతయుఁ దనంత ననంతఘునాంతకాంతవ
న్యాంతికదంతురీభవదనంతలతాంతనితాంతకాంతితో
నంత శకుంతసంతతిహృదంతరసంతతచింతితార్థభా
స్వంతము పొల్చెనౌవిరహవంతుల కెంతయు వింతవింతగన్.

సీ. తొలుదొల్తఁ బండుటాకులు రాలె మహిమీఁద
విలసిల్లె మలయాద్రి మలయునీఁద
యొకొక్కకెందలి రుదయించెఁ దరురాజిఁ
దోర మై తనరెఁ గంతునివరాజి
చెలఁగె దిక్తటులఁ గోయిలరావములసారు
మెదలాడె గండుతుమ్మెదలబాఱు

చతుర్థాశ్వాసము.

రహిమిూఱె నపుడు మరందధారల చెన్ను
పొలుపొందె మెఱుఁగుఁబుప్పొడులవన్నె
తే. పొన్నగున్నలు సురపొన్న లన్నువ లగు
క్రొన్ననలచెన్ను లలరినవిన్న నెసఁగె
నెన్న నన్నన్న యాచైత్ర మెంతవింత
సంతస మొనర్చె రమ్య మై జనులకెల్ల. 42

ఉ. సారెకుసారెకుం గుసుమసాయకుఁ డధ్వగరాజిగుండియల్
దూఱఁగ వేగఁ జేవెడలి దూసి వెసఁ జళిపించుర క్తసి
క్తారుణనూతనాయుధము లై మలయానిలమందమందసం
చారచలచ్ఛలాగ్రతరుజాలముల న్మెఱసెం గిసాలముల్. 43

ఉ. మత్తిలి వీర లియ్యెడల మమ్ము గణింపక మానినీమనో
వి త్తముల ప్హరించెదరు వేగమె పాంథులు శిక్ష సేతు మా
ని త్తఱినంచుఁ జిత్తజునిభృత్యులు తత్తఱపాటు మిూఱఁగా
నెత్తిన బెత్తులట్ల తగ నెంతయుఁ జక్కనిపూవుఁదీవియల్. 44

సీ. వేళాసతీపదాన్వితలాక్ష గగనల
క్ష్మీకుచద్వయకుంకుమాకలనము
ధర కదంబకసముత్కరసూనరాజి ది
శాంగనాశోణపట్టాంబరాళి
మోహభిల్లీగళస్ఖలితగుంజాఫల
ప్రతతి యధ్వగమధువ్రతవినూత్న
చాంచేయతతి సుమాస్త్రస్యందనారుణ
దీప్తిమద్వైజయంతీవితాన
తే. మమితతరుమానిబృందజటాంశుపటలి
మాధవార్పితవల్లికామానినీవ

తంసమణిఘృణి తలిరాకు దనరె నప్పు
డంగజుప్రతాపవిస్ఫూర్తి నతిశయించి. 45

క. ఆమధుమాసదినంబున
నామధురవచోవిలాస మలరినవగ నా
రామ ముదం బొనరఁగ నా
రామమునకు రాఁ దలంచి రమణీయముగ. 46

సీ. సరిగంచుజిలుఁగుచందురుకావికుచ్చెల
యడుగుఁదమ్ములయెమ్మె ననుసరింపఁ
దళుకులేముద్దుఁజెక్కులబెళ్కుజిగితోడ
రతనాలకమ్మడాల్ బ్రతిఘటింప
గుత్తంపుకులుకుచగుబ్బకొండలతోడ
ముత్తెంపుపేరులు ముద్దుగురియ
కళలీనుకలువనెచ్చెలివంటిమోమువై
గమ్మకస్తురిబొట్టు గమ్మనంగ

తే. మేల్మిసొమ్ములు క్రొమ్మించుమించు నఱఁచ
వెంట రాయంచబోదల జంట లంట
మగువ లిరుగడఁ గొల్వంగ మందగతుల
వచ్చె గజరాజపుత్రి యవ్వనమునకును. 47

క. వచ్చి మణినూపురధ్వని
హెచ్చు న్నెచ్చెలులతోడ హేలాగతులఁ
మెచ్చులర నవ్వనంబున
విచ్చలవిడి తరులనీడ విహరించె రహిఁ. 48

సీ. ఒకదారి బకదారి చికిలిపారువముల
జిలిబిలిపలుకుల చెలువు వినుచు

నొకదండ శుకకాండ సుకుమారసారవా
గ్రమణీయకలకలారవము వినుచు
నొకమూల మజరాలయకనత్సరోవర
వికచారవిందము ల్వోడ్క గొనుచు
నొకవంక నకలంకమకరందరసబిందు
ధారాక్షురీతటుల్ దాటి చనుచు
తే. నలరునలరులు తలిరులు ఫలము లెలమి
చెలిమిచెలువలతోఁగూడఁ జిదిమికొనుచు
నగుచు మెల్లన నే నుండునవ్యఫలస
మన్వితం బైనయెలమావి కపుడు జేరె. 49
తే. చేరి యపు డేను రాల్చినచిన్ని ఫలము
లన్ని గైకొని నసుఁ జూచి యద్భుతమున
వెలఁది కనుఁగొంచె యిది యొక్కవింతచిలుక
యెచట నుండియొ చనుదెంచె నిచటి కిపుడు. 50
క. అని నెచ్చెలులుం దానును
నసుఁ బట్టుకొనం దలంచి నవ్వుచు రా న
వ్వనజాక్షితోడఁ బల్కితి
ఘనతరవాక్ప్రౌఢిమంబు గడలుకొనంగన్. 51
తే. తరుణి సామాన్యముగ నన్ను దలఁచ వలదు
ధరణిజనులకు నసుఁ బట్టఁ దరముగాదు
నీగుణాతిశయప్రౌఢి నేను మున్నె
చాల విని యుందు నెందెందు జగతియందు. 52
ఉ. కన్నులపండు వైతనరఁ గన్గొనఁ గల్గెఁ గదా లతాంగి న
న్నన్ననసేయ నీదుచరణంబులప్రాపులనుండ నెంచితిం

గన్నియనేనెఱుంగుదును కాఁగలకార్యముగృష్ణరాయఁడ
గన్నడరాజమౌళి నిను గౌరవలీలను బెండ్లియాడెడిన్. 53

తే. అనిన సిగ్గునఁ దలవంచి యలరుబోఁడి
యనుఁగు జెలువలు మెచ్చ సౌహార్ద మెనయ
నన్నుఁ జేకొని పంజరాంతరమునందు
గరిమతో నుంచి మిక్కిలి గారవించె. 54

శా. ఆగాంభీర్య మవార్య మాచెలిమి నిత్యానంద సంధాయకం
బాగానాన్వితసాహితీరమ యనన్య స్త్రైణసామాన్య యూ
రా గంధర్వవధూవతంసములయం దావింత నేఁ జూడలే
దా గాంధర్వవరాధిరోహణధురీణా కృష్ణరాయాగ్రణీ. 55

సీ. అచటితుమ్మెదబాఁలు లజ్జాస్యనెఱులతో
సరిరాక నో బెట్టు మొఱయదొణఁగె
నచటిపల్లవపం క్తి యబలపాదములతో
సమతఁ గాంచకనొ చంచలతఁ జెండె
నచటికోయిలగుంపు హరిణాక్షీపలుకుల
కుదురంద నేరకో కూఁత లిడియె
అచటిపెండీవియ లలివేణిమేనిడా
లొనరకో యుట్టూఁత లూఁగఁ దొణఁగె

తే. నచటివిరిగుత్తు లాచెలికుచయుగంబు
రహి వహింపఁగ లేకనో రాలఁ గణఁగె
నచటిపూఁదేనె కనకాంగి యధరమధురి
మకు సమానంబుగాక నో మహినిఁ జెందె. 56

తే. మూరరాయరగండపెండేరముఖ్య
లలితభూషణకలితుఁడై యలరె నప్పు
డలరువిలుకానిచెలువంబు నతిశయించి
వీరనరసింహరాయకుమారశౌరి. 112

క. వైవాహికార్హవస్తు
శ్రీ వెలయుఁగఁ దత్తదుచితశృంగారవిధుల్
వేవేగ నొనర్పుచు గజ
భూవిభుఁడలరె న్నితాంతమోదం బెసఁగన్. 113

క. కులదేవతార్చనాదిక
విలసితకళ్యాణలీల వెలయఁగ నెంతే
జెలఁగిరి యంతఃపురిలో
సులలితవిప్రాంగనాదిసుదతులు వేడ్కన్. 114

మ. ఘనుఁడస్తాద్రికిఁ జేరెఁ జక్రములకుం దేపారె నాకాశమ
ధ్యనిరూఢద్యుతితారకాప్రతతు లంత న్వింతలై సారెసా
రె నిరీక్షించఁగ వేడ్కలూరె శశి మిాతెంబ్రాగ్దిశాభామినీ
ఘనవక్షోరుహహారమౌక్తికమనంగా వారియుప్పొంగఁగన్.

సీ. హాటకోన్నతకాంతపాటలద్యుతి మించు
దివ్వటీల్వోనవేల్ తేజరిలఁగ
వజ్రమౌక్తికముఖ్యవరరత్ననిర్మిత
చ్ఛత్రచామరకాంతి చౌకళింప
బిరుదాంకకేతనస్ఫురదంబరచ్ఛటల్
మించి యంబరమున సంచరింప
మౌళిమండనరత్నపాళీలసద్ద్యుతుల్
దీపాంకురంబులఁ బెగడి మెఱయఁ

తే. బగలువత్తులు దినకర ప్రభల వెలుఁగ
నపుడు గజపతి దోడ్తేర హావుసుమీఁఱ
వచ్చేఁ బెండ్లికుమారుండు వాద్యరవము
లెసఁగఁ బెండ్లింటికడకు భద్రేభ మెక్కి. 116

ఉ. వచ్చి మదేభముం డిగిసువాసిను లిచ్చు మెఱుంగుటారతుల్
మచ్చికమీఱఁ గన్గొని చెలంగుచు ద్వారము లెల్లఁదాఁటిభా
స్వచ్ఛటు లేందుకాంతమణి సంఘటితం। బగు పెండ్లితిన్నె పై
వెచ్చిన హేమపీఠమునయ్యఁ బసియించె నృపాలుఁడయ్యెడన్.

మ. ఘనవిప్రుల్ నృపమౌళిచేనపుడు సంకల్పంబు నేయించి భూ
జనరక్షాంచిత మైనహస్తమున భాస్వత్కంకణం బుంచి చెం
దినవ్వేఁడఁ గజరాజనందనను దోడ్తెమ్మన్న బాలామణుల్
మనసుల్ రంజిలఁ బాటలుల్లసిల శుంభల్లీలఁ దోడ్తెచ్చిరఁ.

తే. మదనుఁ డనుబొమ్మలాటగాఁ డద నెఱింగి
రాజునెదుటికిఁ దెరలోన రహిఁ జెలంగు
మెచ్చుబంగారుప్రతిమను దెచ్చె ననఁగ
వచ్చేఁ బెండ్లికుమారి చెల్వంబు మీఱఁ. 119

తే. సరగఁ దెరబట్టి మంగళాష్టకము జదువఁ
బట్టిఁ దనయొద్దఁ గూర్చుండఁ బెట్టుకొనుచు
నపుడు గజపతి సంకల్ప మాచరించెఁ
దెలివిగను గోత్రనామముల్ కలయ నుడివి. 120

తే. సరగఁ బట్టపుదేవియంజలి నొసంగు
కలశజలముల చేత రాయలపదాబ్జ
ములకు వర్ష్మ మొసంగి యాభూవరుండు
గంధమాల్యాభరణవస్త్రకలితుఁ జేసి. 121

క. మధుపర్క మొసఁగి కలఖాం
బుధి హరికిఁ లక్ష్మి నొసఁగుపోలికె గజరా
డ్విధుఁడు సుత దారవోసెం
బ్రథితోన్నతి మీఱఁ గృష్ణరాయల కెలమిన్. 122

ఆ. అట మిటార్లు గొంద రపరంజిజిగిమెట్టుఁ
బ్రాలపుటికె లిడిరి ప్రౌఢి మిగుల
శంఖకాహళాదిసద్రావములు మ్రోయఁ
బాటలాధరాళిపాట లెసఁగ. 123

క. శృంగారవతిగళంబున
మంగళసూత్రంబు గట్టి మహనీయకళల్
రంగలరఁ గృష్ణరాయలు
సంగతి దనర న్నితాంతసంతోషమునన్. 124

తే. అపుడు తలఁబ్రాలు వోసి యన్యోన్యమస్త
కముల నెలమి వధూవరుల్ కమలశరుఁడు
రతియుఁ దమకీర్తితులు ధరాతలమునఁ
దేటపడఁ జేసి రనఁగ ముత్తెములగముల. 125

తే. అలయరుంధతిదర్శన మాచరించి
యెలమిమీఱి వధూవరు లిచ్చి రఖిల
జనుల కెంతయుఁ దాంబూలచయము జాల
వల్లికలకాంతు లంతట నుల్లసిలఁగ. 126

క. విలసితబహువైభవముల
నలరుచు నాగవలిఁ జేసి యఖిలార్థిజనం
బులకు వరహాలుమాళ్వ
చ్చులవిడి పచ్చడము లిచ్చె జనవరుఁ డంతన్. 127

తే. ఘనతరాపూపసూపాజ్యకలితభోజ
నముల సంతృప్తిఁ జెందె బాంధవజనంబు
లభినుతింపంగ వశమె బ్రహ్మాదులకును
వలను మీఱంగ నప్పెండ్లివైభవంబు. 128

క. అంత నవరత్నకాంచన
కాంతం బై వెలయు కేళికాగృహమున న
భ్యంతరశయ్యాతలమున
నెంతయు రాయలు వసింప నెలమి దలిర్పన్. 129

మ. చెలువ ల్దోడొ్కనిరామణీఖచితమంజీరధ్వనుల్ మించఁగాఁ
దళుకుంజెక్కుమెఱుంగుటద్దములపైతాటంకరత్నద్యుతుల్
వెలయం దా గజరాజపుత్రి యగుతీవిం దెల్పుచందాన వ
చ్చె లతాంగీమణి మందమందగతులక్‌శృంగారముప్పొంగఁ [గన్.

తే. వచ్చి పడుకింటిగడప కివ్వలనె నిలిచి
సిగ్గున శిరంబు వంచునచ్చిగురుబోఁడి
తచ్చనల్ మెచ్చ పదమంచుఁ దలిరుబోండ్లు
నృపతిముంగల నిల్పిరి నేర్పు వెలయ. 131

తే. రాయబారంబు బంపె నీరమణి కృష్ణ
రాయ భారంబు మీఁదె యీరాజవదన
చాల దయచేయుటకు ముద్దరాలుసుమ్మి
యే మెఱుంగదు గోల భూమీశతిలక. 132

క. అని యొకనెపంబుఁ బెట్టుక
యనుఁగుంజెలువలు జనంగ నవనతముఖి యై
కనకమణిస్తంభము మఱుఁ
గున నిల్చినతరుణిఁ జూచి కుతుకం బలరన్. 133

తే. అపుడు నరనాథుఁ డింతి కిట్లనియెఁ దరుణి
యింత సిగ్గేల నీకు ని న్నెప్పు డెప్పు
డెనయుదు నటంచు మదిలోన నెంచియున్న
నన్ను దయసేయఁ గదవె పొందళుకుబొమ్మ. 134

క. స్థిర మగుదుర్గవ్రజముల
స్థిరరణమున నాక్రమించితిఁ శీఘ్రముగా
మురణమున నీకుచయుగ
వరదుర్గము లాక్రమింపవలయుం జుమ్మీ. 135

క. అని సరసోక్తులు మెరయఁ
వినతాంగిం జేర దీసి విరిపానుపునఁ
మనసారఁ గౌఁగిలింపుచు
జనితామోదం బెలర్ప జనవరుఁ డంతన్. 136

సీ. వాలారుకొనగోట వాలపెన్నెరిగొప్పు
నీటుగా పలుమాఱు నిమిరి నిమిరి
మొలక లౌతరుణిచన్నులమీఁద నెంతయు
నొరపుగా నెలవంక లుంచి యుంచి
తళుకు లౌచును ముద్దుగులుకుచెక్కిళ్ళను
ననువుమీఱఁగ ముద్దు లాడి యాడి
తేనియల్ జిప్పిల్లు తెరవనిద్దపుమోవి
చాలంగఁ దనివారఁ గ్రోలి క్రోలి
తే. యలపుపై వ్రాలునెలదేఁటిచెలువు మించి
పంచశరశాస్త్రసరసప్రపంచసరణి
నమితరతిసుఖవార్ధి నోలాడి మిగులఁ
దనిసి తనియించె లలితాంగి ధరణివిభుఁడు. 137

మ. అలవేదండనృపాలుఁ డశ్వగజభూషానేకసద్వస్తువుల్
కొలఁదుల్ మీఱఁగ నిచ్చిపంపఁగ దిశల్ ఘూర్ణిల్లు భేరీరవం
బులతో సేనలు గొల్వఁ దేజమడర భూమీశుఁడు ల్లెచ్చఁగా
జలజాతాక్షుఁడనంగరాయలపు డుత్సాహంబునం గ్రమ్మఱెన్.

క. అరణముగా గజపతివా
రరుదారం గృష్ణ కవలియఖిలస్థలముల్
సరసత నొసంగఁ గైకొని
వరజయకీర్తిప్రతాపవైభవ మలరన్. 139

తే. కల్బరగికోటమీఁద లగ్గలకు నెక్కి
కార్య మొనరించి జయలక్ష్మిఁ గాంచి యచట
నుండి తనరాజ్యమునఁ గల్గునొరపుమీఱు
మంచిదేవస్థలంబు లీక్షించ నెంచి. 140

తే. శ్రీశైలకాళహస్తిచిదంబరాదిక
రమణీయశైవస్థలములు జూచి
శ్రీరంగ కాంచికాశేషాచలప్రము
ఖము లైనవిష్ణుస్థలములఁ జూచి
అర్ణవఘనతామ్రపర్ణికవేరసు
తాముఖ్యపుణ్యతీర్థములు జూచి
చోళకేరళపాండ్యసురుచిరనిజభుజా
శ్రయదేశజాగ్రహారములు జూచి

తే. విలసితోత్సవములు చాలవెలయఁ జేసి
విజయపురి గోలకొండవా ర్వొజగుపడఁగ
విజయనగరంబుఁ జేరె దిగ్విజయలీలఁ
బ్రజలు వర్ణింప శ్రీకృష్ణరాయనృపతి. 141

తే. బంధురకవీంద్రకృతులలోఁ బ్రౌఢిఁ గన్న
మనుచరిత్రాదికృతు లంది మహిమ చెలఁగి
సకలసామ్రాజ్యవైభవ సరణి వెలయ
ధరణి యేలుచు నుండె నద్ధరణివిభుఁడు. 142

శా. నిర్వాణప్రదదివ్యనామబలభిన్నీలోపలశ్యామగం
ధర్వస్తుత్యయశోవిహారజనహృత్తాపార్తిసంహారవాక్
ఛర్వాణీరమణాద్భుతప్రదమహాశౌర్యప్రభావోదయా
యార్వీట్యన్వయచిన్న వేంకటధరాధ్యక్షార్చితాంఘ్రిద్వయా.

క. శరణాగతరక్షణఘన, బిరుదాంకా భక్తిమద్విభీషణకరుణా
భరణాంతఃకరణాతి, స్ఫురణాసకలదివిజప్రపూజితచరణా.

ఉత్సాహము. నాటకాహరా ప్రసిద్ధతారకాసురప్రదా
హాటకాంగదావతంస హారభూషణోజ్జ్వలా
పాటితారివీర నిత్యపావనాకృతీ జగ
న్నాటకక్రియాధురీణ నవ్యసద్గుణోన్నతీ. 145

గద్యము. ఇది శ్రీమదోరుగంటి కాశీపతి సద్గురురాజయోగీంద్ర చరణారవిందసంధానిత మనోవిహార నిగంతరానందకరరాజయోగసామ్రాజ్యలక్ష్మీధురంధర స్వస్వరూపానుభవసంపన్న జ్ఞానప్రసూనాంబికా కాళహస్తీశ్వరకటాక్ష వీక్షణ ప్రసాదాసాదిత కవితాచమత్కార ధూర్జటిపౌత్ర కాళయామాత్య లక్ష్మ్యంబికాదత్త పోలసమంత్రి గుర్వమాంబికా కుమారధూర్జటిప్రణీతం బైన కృష్ణరాయవిజయంబునందు సర్వంబును జతుర్థాశ్వాసము.

కృష్ణరాయవిజయము సంపూర్ణము.

చెన్నపురి: 'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము.—1929.

120

పద్య కావ్యములు.

		ప్రతి 1-కి రూ.	అ
అచ్చతెనుఁగు రామాయణము, శుద్ధప్రతి	...	1	
డిటో కాలికోబైండు	...	1	
అడవిమల్లెలు, ఎనమండ్ర నారాయణమూర్తిగారిది		0	
అధ్యాత్మ రామాయణము, క్రొత్తకూర్పు	...	1	
అనంతునిచ్ఛందము, ఛందోదర్పణము	...	0	14
అనిరుద్ధచరిత్రము, కనుపర్తి అబ్బయామాత్యప్రణీతము		0	
డిటో కాలికోబైండు	...	0	1
అప్పకవీయము, శ్రీగిడుగు రామమూర్తిపంతులుగారి విమర్శతో నున్నది	...	2	8
అంబరీషోపాఖ్యానము, సటీక (భాగవతము)	...	0	4
ఆంజనేయదండకము, హనుమద్దండకము	...	0	2
ఆంధ్రభాగవతము, పోతనామాత్యప్రణీతము, ఇనివఅను ముద్రితమైనప్రతులకన్న అన్ని విధములబాగుగనున్నది		5	
డిటో అత్యుత్తమప్రతి, రెండుసంపుటములు		7	
డిటో 3 సంపుటములు	...	9	
శ్రీమదాంధ్రభారతము-పద్యకావ్యము:—			
7 సంపుటముల ప్రతి	...	14	
3 సంపుటముల ప్రతి	...	13	0
ఆది, సభాపర్వములు గలసంపుటము	...	2	
ఆరణ్యపర్వము ,,	...	2	
విరాటోద్యోగపర్వములు ,,	...	2	0
భీష్మద్రోణపర్వములు ,,	...	2	0

		ప్రతి	1-కి	రూ.	అ.
...లక్ష్మీసౌ...ప్తిక స్త్రీపర్వములు	...		2	0
...తిపర్వము	...		2	0
...శాసనిక, అశ్వమేధ, ఆశ్రమవాస, మౌసల, మహా ప్రస్థానిక, స్వర్గారోహణపర్వములుగల సంపుటము			2	0
...ంచకము, ఒకటేసంపుటము	...		5	8
యుద్ధపంచకము, స్త్రీపర్వము	...		3	12
శాంతిపస్తకము ,,	...		3	12
ఆదిపర్వముమాత్రము, పెద్దచ్చు, చిన్నసైజు	...		1	8
ఆంధ్రభారతవిమర్శనము, మల్లాదిసూర్యనారాయణశాస్త్రి			0	8
ఆనందరంగరాట్ఛందము, కాలికోబైండు	...		1	8
ఆంధ్రభాషాభూషణము	...		0	2
ఆంధ్రభాషార్ణవము, అట్టబైండు	...		0	12
ఆంధ్రనామసంగ్రహము, ఆంధ్రనామశేషము, సాంబనిఘంటువు, టీకానుక్రమణికాసహితము			0	12
డిటో కాలికోబైండు	...		1	0
ఆంధ్రచంద్రాలోకము, సటీక	...		1	8
ఉత్తరరామాయణము, కంకంటి పాపరాజప్రణీతము, చక్కనికూర్పు, గిల్టుబైండు	...		2	0
ఉత్తరహరివంశము, నాచనసోమనాథకృతము			1	8
కవిసంశయవిచ్ఛేదము, అడిదము సూరకవిది	...		0	6
కవికర్ణరసాయనము (మాంధాతచరిత్ర)	...		1	8
కళాపూర్ణోదయము, దళసరికాగితములు	...		2	4
కాశీఖండము, చక్కనిక్రొత్తకూర్పు	...		1	8
డిటో కాలికోబైండు	...		1	12

కుచేలోపాఖ్యానము, సటీక, (భాగవతము) ...
డిటో గట్టుప్రభుకృతము ... 0
కృష్ణరాయవిజయము, కుమారధూర్జటికృతము 0
గజేంద్రమోక్షము, సటీక, చక్కనికూర్పు ...
గరుడాచలము, యక్షగానము, పెద్దచ్చు ... 0
గోపీనాథరామాయణము, 2 సంపుటములు, శ్రీమద్రా
మాయణమునకు సరియైనపద్యము, కవనము
మిక్కిలి సొంపు; పీఠిక అతివిపులము ... 7 8
చంద్రరేఖావిలాపము, కూచిమంబి జగ్గకవిది ... 0 14
చాటుపద్యమణిమంజరి, క్రొత్తకూర్పు, ప్రథమభాగము 1 4
డిటో రెండవభాగము, సాధారణప్రతి ... 1 6
డిటో మేలుప్రతి, గ్లేజు కాకితములది ... 1 10
చెన్నబసవపురాణము, పాపకవికృతము ... 1 2
ఛందోదర్పణము (అనంతునిఛందము) ... 0 14
జైమినిభారతము, అశ్వమేధపర్వము ... 1 0
డిటో కాలికోబైండు ... 1 6
తెనుఁగుసమస్యలు ... 0 2
దశకుమారచరిత్రము, పద్యకావ్యము, కేతనకవికృతము 1 8
దశావతారచరిత్ర, నూతనముద్రితము ... 2 0
దసరాపద్యములు ... 0 2
నరసభూపాలీయము, అట్టుబైండు ... 0 10

ఇవిమొదలగు అనేకసంస్కృతాంధ్రగ్రంథములు మాయొద్ద దొరకును.

తెలుఁగు విద్యావిలాసయంత్రశాలాస్వామిశాస్త్రులు అండ్ సన్స్,
గ్రంథాలయము 292, ఎస్ప్లనేడ్, చెన్నపురి, ఈ

DIGIT

నెంబరు సంఖ్య 21,760

తేది.....